ANDHRA BHOOMI
SECUNDERABAD
ANDHRA PRADESH
Phone Editorial — 74003
Office — 72244

THE POPULAR TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

ఉదయం ★★

Regd. A-309.

FILE COPY
110558

ఆంధ్రభూమి చందా రేట్లు

	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు. 28–00	రు. 28–00
అర్ధ సంవత్సరానికి	రు. 15–00	రు. 12–00
మూడు నెలలకు	రు. 8–00	రు. 6–25

ప్రతిఒక్కరు కోరునది...
గవర్నర్ జాడీ బీడీలు
ముఖ్యమైన స్పెషల్ కోడ్రిలను వాడుము
GOVERNOR BEEDI FACTORY
Distributors S. K. పాషా
1854 నుబాష్‌రోడ్ సికిందరాబాద్ A.P

సంపుటి: 3 సంచిక 152 * సికిందరాబాద్ 6-3-1963 బుధవారం * 6 పేజీలు 7 నయా పైసలు

పాకిస్తాన్ తో చైనా ఒప్పందం కాశ్మీర్ వివాదంలో తలదూర్చడమే

సరిహద్దు ఒడంబడికపై లోకసభలో నెహ్రూ వ్యాఖ్య

ఇండియా తీవ్ర ఆక్షేపణ

న్యూఢిల్లీ మార్చి 5 (పి. టి. ఐ.)

కాశ్మీర్ ఎవరికి చెందినదనే విషయంలో పాకిస్తాన్ తో తాలూకా పడుతున్న తమ ప్రామాణ్య విస్తరణ కాంక్షను జాతీయ దురభిమాన పూరిత విధానాలను నెగ్గించుకోవడం పెకింగ్ ప్రభుత్వ ఆశయమనే దాని చైనా పాక్ సరిహద్దు ఒడంబడిక కాకాణ్యం.

పాకిస్తాన్ చైనాలు కుదుర్చుకొన్న న్యాయవిరుద్ధమైన "సరిహద్దు ఒప్పందం"పై నేడు జరపతేదిన పెకింగ్ ప్రభుత్వానికి ఇండియా అందజేసిన ఆక్షేపణ లేఖలో పై విషయాన్ని స్పష్టంగా పేర్కొనడం జరిగింది ఢిల్లీలోని చైనా రాయబారికి లేఖను అందజేశారు చైనా ప్రభుత్వం గత నెల 2 వ తేదీన పంపిన లేఖకు ఇది సమాధానం. కాశ్మీర్ సమస్యపై ఇండియా పాకిస్తాన్ దేశాల మధ్యగల విభేదాలను తమ సామ్రాజ్యవిస్తరణకాంక్షను సఫలం చేసుకోడానికి వినియోగించుకోవాలనే చైనా కాంక్షను ఈ ఒప్పంద వ్యక్తం చేస్తున్నదిఅని ఇండియా పేర్కొన్నది.

"ఇండియా, చైనాల మధ్య ఇండియా, పాకిస్తాన్‌లమధ్య సంబంధాలను విషమింపజేయడంలో కాశ్మీర్ ఇండియాది కాదని చైనా చేసిన నివేదికగా స్పష్టపడుతున్నది. కాశ్మీర్ తత్సంబంధమైన ఇతరసమస్యలపై పరస్పర చర్చలద్వారా ఇండియా పాకిస్తాన్ దేశాలమధ్య నిలకొంటున్న సామరస్యాన్ని ధ్వంసం చేయాలని ఉద్దేశపూర్వకంగా చైనా ప్రభుత్వం ఈ విధానాలను అవలంభిస్తున్నది" అని ఈ లేఖ పేర్కొన్నది

ఆగ్నేయఆసియా లో చైనా సామ్రాజ్య విస్తరణను ఆరికట్టేందుకై ఏర్పడిన సీటో మొదలుగా గలవైన నికటూటాలతో పాకిస్థాన్‌కి సభ్యత్వమున్నదనే విషయం దృష్ట్యా "కొన్ని పశ్చిమదేశాల ప్రోత్సాహంతో చైనా వ్యతిరేకంగా వెలకొల్పే ప్రతిఘటనోద్యమంలోకి పాకిస్తాన్‌ను చేర్చాలని ఇండియా యత్నిస్తున్నదన్న" చైనీస్ ప్రభుత్వ ఆరోపణ నిరాధారమని తెలుపుతున్నది" అని ఈ లేఖ సమాధానమిచ్చింది

పాక్ సర్వేపటా ప్రకారం 13000 చదరపు మైళ్ళమేర పెకింగ్‌కు దారాదత్తంచేసినట్టు వివరణ

న్యూఢిల్లీ, మార్చి 5 (పి టి. ఐ.)

స్సింకియాంగ్ లోని 11 వేల చదరపుమైళ్ళ ప్రాంతం కాశ్మీర్ లో అంతర్భాగంగా చూపుతున్న పాక్ సర్వేపటాల ప్రకారంచూచినట్టయితే ఇటీవల కుదుర్చుకొన్న సరిహద్దు ఒడంబడిక ద్వారా మొత్తంమీద 13 వేల చదరపు మైళ్ళకు పైగా భూభాగాన్ని పాకిస్తాన్ చైనాకు ధారాదత్తం చేసినట్టు తేలుతున్నదని ప్రధాని నెహ్రూ నేడు లోక్ సభలో ప్రకటించారు

శ్రీ హేమ్‌కారువా వివిధ పార్టీలకు చెందిన మరి 12 మంది సభ్యులు ప్రవేశపెట్టిన కాల్ అటెన్షన్ తీర్మానానికి సమాధానంచెబుతూ సహజంగా ప్రశ్నతీవ్రమైన గురులోపహాసాంప్రదాయికమైన వాదాన్ని ప్రతిపాదిక ఒప్పందం కుదుర్చుకోవడానికి ఉభయపక్షాలు అంగీకరించినట్టు ఆ ఒడంబడిక పేర్కొంటున్నప్పటికీ ఆతరణలో మాత్రం అలా జరగలేదని ప్రధాని వివరించారు.

ఈ ఒడంబడికను ధ్రువీకరించవలసిన అవసరం ఉండకపోవడం గమనించవలసిన విషయమని ప్రధాని అన్నారు. అంటే పాకిస్తాన్ జాతీయ అసెంబ్లీకి కాని, పత్రికలకుకాని ప్రజలకు కాని ఒడంబడిక పరతులను పరిశీలించడానికి అవకాశమే ఉండదన్నమాట.

ఈ ఒప్పందం శాశ్వతమైనదే నని చెప్పుకొంటున్నప్పటికీ, దానిపై వంతలాలు జరిపి ముగించడంలో మాత్రం వారు తొందరపాటుతనంతో వ్యవహరించారని అనిపిస్తున్నదని అన్నారు

ఈ ఒడంబడికపై వంతలాలు చేయడానికి ఎన్నుకొన్న సమయం అంతకు ముందు డిసెంబర్ 26 వ తేదీన జారీ చేసిన సంయుక్త ప్రకటన కాశ్మీర్ చర్చలకు భంగంకలిగించడానికి ఉద్దేశించినవి అయినప్పటికీ భారత ప్రభుత్వం కలకత్తా చర్చలను కొనసాగించడానికే నిర్ణయించినదని ప్రధాని అన్నారు

కాశ్మీర్ చర్చల పట వైఖరి

"పరిష్కారం అంటే పాకిస్తాన్ ఏమి ప్రతిపాదించినా మంచి రేడూ అనే విచక్షణంలేకుండామనం అంగీకరిస్తామని అర్థంకాదని నెమ ఇదివరకే చెప్పాము మనం ఎల్లప్పుడూ విలువైనవిగా చూచుకొంటూవచ్చిన మూలసూత్రాలను వదులుకోజాలము" అని ప్రధాని అన్నారు

కాశ్మీర్ వివాదంలో తామెప్పుడు జోక్యం కలుగ జేసుకోలేదని పంజాబీలు చెప్పినప్పటికీ, ఈ ఒడంబడికపై వంతలాలు జరగడంలో చైనా పాకిస్తాన్ ప్రజల మధ్య స్నేహసంబంధాలు దృఢతరమైనాయని ఆసియాలో ప్రపంచంలోశాంతి ప్రయోజనాలకుదోహదం చేకూరినదని అర్థరహితమైన వాదాన్ని ప్రవేశ పెట్టనప్పటికి చైనా భారత పాకిస్తాన్ సంబంధాలలో ప్రత్యక్షంగా జోక్యం చేసుకుంటున్నదని ప్రధాని అన్నారు ఇలా చేయడం ద్వారా కాశ్మీర్ సమస్యపై భారత పాకిస్తాన్ దేశాలమధ్య ఉన్నవిభేదాలను చైనా తన్నాన్నిస్తరించడానికి ఉపయోగించుకుంటున్నదని అన్నారు

లోగడ తెలిపిన విక్కు ఆక్షేపణలు కాక ఒప్పందంపై వంతలాలు చేయడం పట్ల కూడా పెకింగ్ ప్రభుత్వానికి ఆక్షేపణ తెలియజేశామని ప్రధాని అన్నారు పాకిస్తాన్‌కు కూడా మరోసారి ఆక్షేపణ తెలుపుతున్నామని ఆయన పేర్కొన్నారు

ప్రధాని నెహ్రూ "అతిశయం" ఇండియా, పాకిస్థాన్ విభేదాల పరిష్కారానికి అవరోధంగా పరిణమించినందుకు పాక్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ ఇటీవల చేసిన ఆరోపణను శ్రీ హేమ్ కారువా ప్రస్తావించారు "పాకిస్థాన్ ఇంతటి విశ్వాస ఘాతకానికి పాల్పడిన మీదటకూడా చర్చలపై విశ్వాసం ఉంచుకోవడం నిహేతుకమని ప్రభుత్వం భావించడం ఎందుకనో" అని శ్రీ హేమ్ కారువా ప్రశ్నించారు

ప్రధాని నెహ్రూ "అయూబ్ ఖాన్‌ను మెప్పించలేకపోయి ఉంటే శోచనీయమే కాని చానికల మనం మన విధానాలను మార్చుకోజాలము" అన్నారు.

ఈ నెల 7న చవాన్ నాగాలాండ్ సందర్శన

కోహిమా మార్చి 4

ఈ నెల 7వ తేదీన కేంద్ర రక్షణ శ్రీ చవాన్ నాగాలాండ్ సందర్శించనున్నారు

విదేశాంగశాఖ ప్రతినిధి వివరణ

న్యూఢిల్లీ మార్చి 5

పాకిస్తాన్ చైనా సరిహద్దు ఒప్పందం ప్రకారం కాశ్మీర్ లో 2600 చదరపు మైళ్ళ మేర చైనాకు ధారాదత్తం చేయబడిందని విదేశాంగశాఖ ప్రతినిధి నేడు ఇక్కడ అన్నారు ఇండియా చర్చలపట్టికలో చూపబడిన విధంగా ఈ అంచనా సమన్వయించుకోవాలని ఆయన అన్నారు

1962లో పాకిస్తాన్ ప్రదర్శించిన దేశపటాన్నిబట్టి 18000 చదరపు మైళ్ళను పాకిస్తాన్ చైనాకు ధారాదత్తంచేసిందని ఆయన అన్నారు.

ఈ దేశపటంలో చూపిన సింకియాంగ్ ప్రాంతంలోని 11000 చదరపు మైళ్ళు కాశ్మీర్ లో భాగమేనని ఆయనఅన్నారు

పి. సి. సి రిటర్నింగ్ ఆఫీసరు కార్యదర్శుల సమావేశం

ఈనెల 17, 18 తేదులలో ఢిల్లీలో ఏర్పాటు

చండీగఢ్ మార్చి 5 (పి టి ఐ) ప్రదేశ్ రిటర్నింగ్ ఆఫీసర్లు, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీల ప్రధాన కార్యదర్శుల సమావేశాన్ని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నందయ్య ఈ నెల 17 18 తేదులలో ఏర్పాటు చేశారు

ఈ సమావేశం న్యూఢిల్లీ లోని ఎ ఐ సి సి కార్యాలయంలో జరుగుతుంది

తమతమ ప్రదేశ్ కాంగ్రెసు సంస్థలతో సంప్రతించి ముసాయిదా ఎన్నికల కార్యక్రమాన్ని తయారుచేసుకొని రావలసిందిగా వారిని ఆదేశించడం జరిగింది

ఎ ఐ సి సి కార్యనిర్వాహక కాంగ్రెసు సంస్థ ఎన్నికలపై నిషేధాన్ని తొలగించింది లోగడ కాయిదా పద ఎన్నికలను ఇప్పుడు నిర్వహిస్తారు.

సరిహద్దు వివాదంపై ప్రపంచ కోర్టు పరిశీలనకు చైనా విముఖత

పెకింగ్ మార్చి 5 (రాయిటర్)

ఇండియాతోసరిహద్దు వివాదంపై అంతర్జాతీయ పరిష్కార వ్యవస్థానికి పెకింగ్ ఎన్నటికీ అంగీకరించబోదని చైనా అధికార పత్రిక "పీపుల్స్‌డెయిలీ" నేడు ప్రకటించినది

సరిహద్దుపొడుగునా చైనీస్ సేనల ఉపసంహరణ పూర్తిఅయినట్టే గత నాలాంతంలోరక్షణమంత్రిత్వశాఖచేసిన ప్రకటనను పురస్కరించుకొని సరిహద్దు వివాదంపై చైనా వైఖరిని సమీక్షిస్తూ ప్రాసిన మరో సంపాదకీయంలో పీపుల్స్‌డెయిలీ పై విధంగా ప్రకటించినది

అంటే ఈ వివాదాన్ని అంతర్జాతీయ న్యాయస్థానం పరిష్కారానికిసమర్పించవచ్చునని ప్రధాని నెహ్రూ చేసిన సూచనను చైనా తోసిపుచ్చినదనే అర్థమని పరిశీలకులు అభిప్రాయపడ్డారు.

కొలంబో ప్రతిపాదనల ఆమోదానికి నిరాకరణ

వివాద పరిష్కారానికి తొడ్పడే ఉద్దేశ్యంతో గత డిసెంబర్ నెలలో కొలంబోలో సమావేశమైన ఆరు ఆసియా ఫ్రికా రాజ్యాలు చేసిన ప్రతిపాదనలను, వాటికి సంబంధించిన "స్పష్టీకరణలను" కూడా చైనా పేషరతుగా అంగీకరించడానికి సిద్ధంగా లేదని ఆ సంపాదకీయం ప్రకటించినది

వాటిని చైనాఅంగీకరిస్తే తప్పుముఖాముఖ చర్చలకు అవకాశం లేదంటూ ఇండియా పట్టుదల వహించడం అసలు రాయబారాలు ప్రారంభం కావడం అసాధ్యంగా చేసే తొలిపరతులు విధించడమన్న మాట అని పత్రిక అభిప్రాయపడినది.

ప్రధాని నెహ్రూకు చౌఎన్-లై లేఖ

పెకింగ్, మార్చి 5 (రాయిటర్)

ఉభయదేశాల మధ్యగల సరిహద్దు వివాదంపై చైనా ప్రధాని చౌఎన్-లై భారత ప్రధాని నెహ్రూకు వేడోకొత్త లేఖను పంపినట్టు విశ్వసనీయమైన దౌత్యవర్గాల వారు తెలుపుతున్నారు

పెకింగ్‌లోని భారత దౌత్య ప్రతినిధి డాక్టర్ కెనర్జీకి చైనా ప్రభుత్వం ఈ లేఖను అందజేసినట్టుగా వారు తెలుపుతున్నారు

గత నాలాంతంలో చైనీస్ అధికార ప్రకటనలు ఫీపుల్స్ డైలీ పేట సంపాదకీయం రూపణిలోనే ఈ లేఖ కూడా ఉన్నట్టు వారు పేర్కొంటున్నారు.

చీనాబ్ నదిలో బస్సు పడిపోగా 9 మంది మృతి

శ్రీనగర్, మార్చి 5 (పి. టి. ఐ)

పాకిస్థానమవద్ద నేడు మధ్యాహ్నం ప్రయాణీకుల బస్సు రోడ్డుపై నుండి తప్పి చీనాబ్ నదిలో పడిపోగా 9మంది మరణించారు, మరి ఏడుగురు గాయపడారు.

ఫ్రెంచి మాజీప్రధాని బిడాల్ రహస్యంగా బ్రిటన్‌కు చేరిన సూచన

లండన్ మార్చి 5 (ఎ. పి)

తనకు ఇష్టతుల్యైన ప్రెసిడెంట్ డిగాల్ నుంచి తప్పించుకొనితిరుగుతున్న ఫ్రెంచి మాజీప్రధాని జార్జి బిడాల్ రహస్యంగా బ్రిటన్‌లో ప్రవేశించాడనీ కాని ఇప్పుడాయన ఈ దేశంనుండి వెళ్ళిపోయారని భావిస్తున్నామని బ్రిటిష్ ప్రభుత్వం నేడు ప్రకటించింది.

హైదరాబాద్ మార్చి 5 (ఎ.యస్ యస్)

కేంద్ర శాస్త్రీయ పరిశోధన, సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ హుమయూన్ కబీర్ ఈ నెల 7 వ తేదీన న్యూఢిల్లీనుండి హైదరాబాదుకు వస్తారు.

తాలూకా, జిల్లా స్థాయిలలో పరిపాలనా వ్యవస్థ

పటిష్ఠం చేయడం అవసరమని అసెంబ్లీలో పలువురు సభ్యుల సూచనలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 5

తాలూకా ఆఫీసులలో లంచగొండితనాన్నీ, అవమర్యాదనూ రూపుమాపడం జిల్లాస్థాయిలో పాలనావ్యవస్థను పటిష్ఠం చేయడం అవసరమని అసెంబ్లీలో పలువురు సభ్యులు నేడు అన్నారు.

రెవెన్యూమంత్రి ఆధీనంలోఉన్న రెవెన్యూ తదితరశాఖల పద్దులపై చర్చ జరుగుతున్న సందర్భంలో సభ్యులు పై విధంగా అన్నారు

భూమిలేని పేదవారికి బంజరుభూములు పంచడి చేయడంపై పూర్తిగా నిషేధం విధించడంవల్ల అధికారవర్గానికి చెందిన హరిజన సభ్యులు అసంతృప్తి వ్యక్తపరిచారు. ఈ నిర్బంధం విధించకముందు పెట్టుకొన్నవారి దరఖాస్తులన్నిటినీ పరిష్కరించాలని వారు అభ్యర్థించారు

ఆదివాసుల భూమిశిస్తు చట్టాన్ని సవరించిన అనంతరం కూడా వారిలో అసంతృప్తులు ఉన్నాయని శ్రీ కెన్నెట్ సభ్యవాదం అన్నారు.

జిల్లాసాయి పాలన

చిన్న మిశాల పాలుపుపథకానికి లేక కాలిఫ్‌కో లేక ఇతర విధులలో విశాలాలు సమాలు చేసే కార్యక్రమంలో సే పరిధి పాడుగునా రెవెన్యూ అధికారులనిమగ్నమవుతుండ

[మిగతా 8వ పేజీలో]

శ్రీ శాస్త్రి లక్నోకు తిరిగి రాక

లక్నో, మార్చి 5

కేంద్ర హోంమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేటిరాత్రి ఖాట్మండూనుండి విమానంలో ఇక్కడికి వచ్చారు. పరాజయ ఢిల్లీకి వెళ్ళవలసిన శ్రీ శాస్త్రి విమానం వాతావరణ ప్రతికూల్యంవల్ల ఇక్కడే ఆగిపోవలసి వచ్చింది.

అనంతరామన్ కమిటీ సిఫార్సులుఆధారంగా గ్రామాల రీ గ్రూపింగ్

ప్రభుత్వయోచనలో ఉన్నట్టు అసెంబ్లీలో మంత్రి వెల్లడి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు మార్చి 5

గ్రామాదికారుల సంఖ్యను తగ్గించి వారి వేతనపు స్కేళ్ళను హెచ్చించడానికిగాను అనంతరామన్ కమిటీ సిఫార్సుల ప్రాతిపదికపై గ్రామాలను రీగ్రూపు చేస్తారు.

శ్రీ సి రాజగోపాల నాయుడు ప్రశ్నను పురస్కరించుకొని రాష్ట్ర అసెంబ్లీలో రెవెన్యూమంత్రి శ్రీ మోతుకుపల్లి రామచంద్రారెడ్డి నేడు ఈ విషయాన్ని మాటాడారు.

రాష్ట్రంలో రెవెన్యూ వ్యవస్థను కూలంకషంగా పరిశీలించి వెంకటసిఫార్సులపై అనంతరామన్ కమిటీ మెట్ట ప్రాంతాల విషయంలో 8 చదరపు మైళ్ళు, మాగాణి ప్రాంతం విషయంలో 6 చ. మైళ్ళు గరిష్ఠ విస్తీర్ణంగా ఉండేటు గ్రామాలను రీగ్రూపు చేయడానికి అను కూల్యాన్ని పరిశీలించినదని మంత్రి చెప్పారు

ఆ సిఫార్సులు, వాటిపై ఉన్నతస్థాయి కమిటీ వ్యాఖ్యలతో పాటు ఇంకా ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయని ఆయన అన్నారు.

గ్రామాలను రీగ్రూపుచేసే విషయం విశాలంగా పరిశీలనలో ఉన్నదని, అది జరిగితే కాని గ్రామాధికారుల వేతనాలను పెంచడం సాధ్యపడజాలదన్న భావం కూడా ఉన్నదని శ్రీ స్వర్ణ చేమయ్య పేర్కొనగా మంత్రి ఉన్నతస్థాయి కమిటీ సిఫార్సులు అందగానే ప్రభుత్వం పరిస్థితిని పరిశీలించి గ్రామాధికారులకు శాస్త్రీయ పద్ధతిలో అంద జేసినదని, ప్రధాన సిఫార్సులు పరిశీల

(మిగతా 8వ పేజీలో)

ప్రస్తుత సంవత్సరంలో ఇరిగేషన్, పవర్ పథకాలకు హెచ్చు కేటాయింపు

అసెంబ్లీలో ప్లానింగ్ మంత్రి వివరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ మార్చి 5

ప్రస్తుత అత్యవసర పరిస్థితి అవసరాలను ఆదుకోవడానికి అనువుగా రాష్ట్ర ప్రణాళికను పునర్వ్యవస్థీకరించిన ఫలితంగా ఈ సంవత్సరపు ప్రణాళికలో ఇరిగేషన్ పథకాలకు 212 లక్షల రూపాయలు విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులకు 117 లక్షల రూపాయలు ఎక్కువగా ప్రభుత్వం కేటాయించినది.

నేడు రాష్ట్ర అసెంబ్లీలో ప్రణాళికా మంత్రి డాక్టర్ యం చెన్నారెడ్డి శ్రీ వేమయ్య అడిగిన ప్రశ్నకు సమాధానం చెపుతూ, పై విషయం వెల్లడించారు

ప్రణాళిక పునర్వ్యవస్థీకరణ ఫలితంగా వర్తమానసంవత్సరపు కేటాయింపు 50 కోట్ల 73 లక్షల రూపాయల వరకు పెరిగింది మొత్తంమీద 49 కోట్ల 87 లక్షలు రూపాయలు కేటాయించబడినవి

పై కారణంగా కొన్ని ముఖ్యమైన శాఖలకు కేటాయించిన మొత్తాలు ఈ క్రింది విధంగా మార్పు చేయబడియాని మంత్రి పేర్కొన్నారు.

వ్యవసాయశాఖకు మొదట్లో కేటాయించిన 641 లక్షల 77 వేల రూపాయల మొత్తాన్ని 585 లక్షల 91 వేల వరకు తగ్గించారు.

సహకార శాఖకు మొదట్లో కేటాయించిన 605 లక్షల రూపాయల మొత్తాన్ని 589 లక్షల రూపాయల వరకు తగ్గించారు

ఇరిగేషన్ శాఖకు మొదట్లో కేటాయించిన 2144 లక్షల రూపాయల మొత్తాన్ని 2866 లక్షల రూపాయల వరకు పెంచారు

పరిశ్రమల శాఖకు మొదట్లో కేటాయించిన 478 లక్షల రూపాయల మొత్తాన్ని 347 లక్షల రూపాయల వరకూ తగ్గించారు

రోడ్డురవాణాశాఖకు మొదట్లో

(మిగతా 2వ పేజీలో)

గోల్డ్ కంట్రోల్ ఉత్తర్వును సవరించడం అవసరం

లోకసభలో ప్రతిపక్ష సభ్యుల సూచనలు

న్యూఢిల్లీ, మార్చి 5

మేలిమి బంగారంతో ఆభరణాల తయారీని నిషేధించి తద్వారా దేశంలో బంగారం ధరను తగ్గించడానికి అక్రమ రవాణాను అరికట్టడానికి ఉద్దేశించిన గోల్డ్ కంట్రోల్ ఉత్తర్వును లోకసభలో నేడు పలువురు ప్రతిపక్షసభ్యులు తీవ్రంగా విమర్శించారు

గోల్డ్ కంట్రోల్ ఉత్తర్వువల్లనగల వర్తకులు బంగారం పనివారు అనేక ఇబ్బందులకులోనవుతున్నారనిఅందువల ఈఉత్తర్వులో కొన్నిమార్పులుచేయడం అవసరమని సభ్యులు సూచించారు.

గోల్డ్ కంట్రోల్ ఉత్తర్వు అమలును పర్యవేక్షించడానికి పార్లమెంటు సభ్యులుకూడా ఉన్నటక కమిటీని నియమించాలని శ్రీ హెచ్. వి కామత్ సూచించారు.

మనోవాక్కాయ కర్మలలో భారతదేశ సేవ చేయండి

ది పజీర్ సుల్తాన్ టొబాకో కంపెనీ లిమిటెడ్
హైదరాబాద్

1963 సంవత్సరానికి ప్రకటించిన కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ సర్వవసానంగా మా సిగరెట్లధరలు ఇప్పుడు ఈ క్రింద తెలిపిన విధంగా ఉంటాయని ప్రకటిస్తున్నాము.

హై కోర్టు	10 ఎస్. ఎస్.	10 సిగరెట్లు	: 20 న. పై
చార్‌మినార్ స్పెషల్	10 ఎస్. ఎస్.	"	: 18 న. పై
షాహి - దక్కన్	10 ఎస్. ఎస్.	"	: 16 న. పై
కిలా	10 ఎస్. ఎస్.	"	: 12 న. పై

అమలులో ఉన్న చోట్లల్లా స్థానిక పన్నులకు లోబడి ఈ ధరలు వుంటాయి

పంచాంగం

బుధవారం
6-3-1963

శ్రీ శుభకృత్ సంవత్సర పాల్గుణ శుద్ధ పంచమి ఉదయం 8-40 వరకు, పునః తదనంతరం ఉదయం 8-31 వరకు వర్జ్యం సాయంత్రం 4-54 మొదలు 6-35 వరకు దుర్ముహూర్తం తిథి

వ్యాపారస్తులకు:- పెండి బంగారాలు తగ్గుదల ప్రత్తి మాలు మంది మాసె దినుసులు నిలకడ పసుపు ధరలు పెరుగు మాదనపుల్సాని

రైతులకు:- మానవ ప్రారంభములకు పశువులు ధాన్యములు కొనుటకు శోభనము మంచిది.

మంచి చెడులు:- వృత్తి వ్యాపారాలకు స్థానిక పరిచయములకు, శాంతి కమ్మాలు, భరమత్తుకు, అనుకూలము, మాంగళ్య ప్రారంభములకు, దస్తావేజులు వ్రాయుటకు అగ్రిమెంట్లకు, శుభకార్య నిర్ణయాలకు, వైద్యుని సేవకు ప్రతికూలము.

అధ్యక్షుడు సంతోషణ:- 8-0-3.

ఆంధ్రభూమి

బుధవారం, మార్చి 6, 63

శ్రీ సంజీవరెడ్డి సలహా ముఖ్యమంత్రి పంజాబీ రెడ్డిగారికి

పంజాబు రాష్ట్రంలోని పారిశ్రామికాభివృద్ధి అంటే ప్రత్యేకమైన అభిమానం ఏదో ఉంది. ఆయన కాంగ్రెసు అధ్యక్షుడుగా కొంతకాలం ఉన్నప్పుడు పంజాబ్ పర్యటించి అక్కడ వేటివల్ల ఆకర్షింపబడ్డారో కాని, హైదరాబాదుకి తిరిగివచ్చి ముఖ్యమంత్రి అయాక అనేక బహిరంగ సన్నివేశాలలో పంజాబ్ ప్రశక్తి తీసుకువచ్చారు; పంజాబ్‌లో భారీ పరిశ్రమలు లేక పోయినా, మధ్యరకం చిన్నరకం పరిశ్రమలు అసంఖ్యాకంగా ఉన్నందువల్ల అక్కడి జనగటు ఆదాయం మనకంటే ఎక్కువ అంటూంటారు సంజీవరెడ్డి.

మొన్న అసెంబ్లీలో కూడా ఆ ప్రస్తక్తి తీసుకువచ్చి పంజాబీయులను శ్లాఘించారు. పంజాబీయుల పద్ధతిని మనమూ అనుసరించి, మధ్యరకం చిన్నరకం పరిశ్రమలను యితోధికంగా స్థాపించాలంటారు. భారీ పరిశ్రమలు స్థాపించగలిగే కోటీశ్వరులు మనరాష్ట్రంలో లేరుగాని, మధ్యరకం చిన్నరకం పరిశ్రమలను నెలకొల్పేపాటి స్తోమతుగలవారు పెక్కుమంది ఉన్నారని ముఖ్యమంత్రి భావన. అటువంటి వాళ్ళు ఉత్సాహంగా ముందుకువస్తే రాష్ట్ర సమస్యలు కొంత వరకూ తీరుతాయని ఆయన ఆశ.

అంతవరకూ బాగానే ఉంది కాని పదే పదే ఆ మాటలు వల్లించి అంతటితో ఊరుకోవడం కంటె, ముఖ్యమంత్రిగారు గట్టిగా పూనుకొని నిర్మాణాత్మకంగా చిన్న పారిశ్రామికులకు తోడ్పడితే బాగుంటుంది దేమో. రాష్ట్రంలో అక్కడకక్కడ "పారిశ్రామిక వాడలు" నెలకొల్పబడ్డాయి వాటికి ప్రభుత్వ సహాయం ఉంది అని ఎంతవరకూ పురోభివృద్ధి చెందాయో కలిగిన సత్ఫలితం ఏ పాటిదో - తెలిసిన వారు తక్కువ తెలియచెప్పేవారు అసలే లేరు అదివరకే వేరే చోట్ల పరిశ్రమలు ఉన్నవారు యిక్కడ కూడా వలుకుబడి వాడి చోటు చేసుకుని బాగుచేసుకుని తెరచారని సాంకేతిక నైపుణ్యం ఉండి కొత్త తరహా పరిశ్రమలు స్థాపించ దలచుకున్న కొత్త వారికి ఆర్థిక సహాయంగాని యితర ప్రోత్సాహంగాని లభించడం లేదనీ విమర్శలు విన వస్తున్నాయి. అని ఎంత వరకూ నిజం? నిజమే అయితే అలాంటి విధానాన్ని మార్చి అర్హులైన కొత్తవారిని ప్రోత్సహించడం అఖిల పక్షీయం కాదా?

అదివరకే రాష్ట్రంలో ఉన్న చిన్న పరిశ్రమలను "డూప్లికేటు" చేయడం కన్న కొత్త వాటిని అదివరకు లేనివాటిని, ప్రోత్సహించడం నయం. మాటవరుసకు రాష్ట్రంలో యిదివరకే గుండుసూదుల ఫ్యాక్టరీలు అయిదు ఉన్నాయనుకుందాము. అవి యింకా ఒక వాణ్యం స్థాయి విందుకో లేదనుకుందాము. వాటి ఉత్పత్తికే సరియైన, మార్కెటు లేదనుకుందాము. అటువంటప్పుడు మరొక గుండుసూది ఫ్యాక్టరీకి పారిశ్రామికవాడలో అనుమతి నిచ్చి, ఆర్థిక సహాయంజేసి ఏం లాభం? మన పెట్టుబడిదారులది అసలే గొర్రెదాటు మనస్తత్వం. ఒకరు గాజులదుకాణం తెరుస్తే, ఆ పక్కనే మరొక అరడజను గాజులదుకాణాలు వెలుస్తాయి. పారిశ్రామికాభివృద్ధి జరగాలంటే ఎలా జరుగుతుంది?

పంజాబీయుల రక్తంలో జీర్ణించి పోయిన ఒక సుగుణం ఉంది: వాళ్ళలో స్త్రీలుకాని, పురుషులు గాని పిల్లలుగాని అందరూ కష్టపడి ఒళ్లువంచి పనిచేస్తారు. కాలాన్ని సోమరితనంగా వృథా చెయ్యరు. స్త్రీలు యింట్లో గృహకృత్యాలు తీర్చుకుంటూ, అల్లికలు, కుట్లు. వంటలు- వీటి ద్వారా ఏవేవో వస్తువులు తయారు చేస్తారు. వాటిని తీసుకువెళ్లి పురుషులు విక్రయిస్తారు. ఆ విధంగా గృహిణి కూడా ధనార్జనకు తోడ్పడుతుంది. మధ్యతరగతి కుటుంబాలలో సైతం లేనిపోని పరువులకు పోరు; శ్రమపడితినుబండారాలు, యితర వస్తువులు- తయారుచేసి గృహిణులు అమ్మడం బామోషీ అనుకోరు.

పంజాబ్‌లో బిచ్చగాళ్ళు బెడద అసలు లేదు ప్రతివ్యక్తి ఏదో పాటుబడి నాలుగు డబ్బులు సంపాదించుకుంటాడు గాని బిచ్చ మెత్తడు.

ఆంధ్ర దేశ పరిస్థితులు, ఆంధ్రుల మనస్తత్వం-అందుకు పూర్తిగా వ్యతిరేకం. బహుశా ఒక్క బెంగాల్‌లో మినహాయిస్తే, ఆంధ్రులలో ఉన్నంత సోమరితనం ఇండియాలో మరి ఏ ప్రాంతంలోనూ లేదు. ఆంధ్రులలో మధ్య తరగతి గృహిణులు మరీ సుకుమారులు; మిల్లు బియ్యం ధర్మమా అని పాలు, కోడి గుడ్లు వగైరా కొరత ధర్మమా అని మధ్యతరగతి స్త్రీలు నానాటికి నీరసిస్తున్నారు మగవాళ్ళూ అంతే దానికి తోడు సోమరితనం; లేని పోని ప్రతిష్ఠ పాకులాటలు.

అందువల్ల పంజాబును ఆదర్శంగా చూసి; మనమూ అలాగే వృద్ధి చెందాలంటే సంజీవరెడ్డిగారు చాలా కృషి చేయవలసిఉంది. అక్కడి సాంఘిక పరిస్థితులేమిటి? చిన్న పరిశ్రమలు ఎలా వృద్ధి చెందుతున్నాయి? ఏ విధానాలను అనుసరిస్తున్నారు? అనే వి ముందు తెలుసుకోవాలి ముఖ్యమంత్రి ఒక పని చేయవచ్చును. పరిశ్రమల శాఖ నుండి నిపుణుల బృందాన్ని పంజాబ్ పంపించి అక్కడ చిన్న పరిశ్రమల అభివృద్ధి ఎలా జరుగుతున్నదో తెలుసుకుని నివేదిక తయారు చేయమనవచ్చును అంతేకాక కొందరు సాంఘిక సంక్షేమ శాఖ ప్రతినిధులూ ఎం. ఎల్. ఏలూ కొందరు గృహిణులూ కలిసిన ఒక బృందాన్ని అక్కడికి పంపించి, సాంఘిక పరిస్థితులను పరిశీలించి రమ్మనవచ్చును. తదుపరి రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం చేసి ఆవిధానాలను కొన్నింటిని ప్రవేశపెట్టడానికి ప్రయత్నం చేయవచ్చును.

భావనాశక్తితో తోడించిన సంకల్పం సంకల్పానికి తగిన కృషి ఉంటే కొంతైనా సాధించవచ్చునుగాని, కేవలం ప్రబోధాలతో ఒరిగేదేమీ లేదు ఇక్కడ మనం కేవలం ఉపన్యాసాలతోనూ, ఊకదంపుడు బాతాఖానీతోనూ అలిసిపోతే అక్కడ పంజాబీయులు పనిచేసి అలిసిపోతారు. ఇక్కడ పరిస్థితులు వేరు; ఉత్సాహానికి కొత్త ఆలోచనలకూ ఆదరణలేదు. కులతత్వం. ఆశ్రిత పక్షపాతం అడ్డదారిలో ధనార్జన చేయాలనే ప్రయత్నంతప్ప పెద్దలన బడేవారికి కొత్త ఆలోచనలు రావు. అంచేత రాజకీయ పెనగులాటలే మన భారీ పరిశ్రమ లఘు పరిశ్రమ; అదే మన సర్వస్వం.

పంజాబ్‌లో ఆర్థిక సాంఘిక జీవనం సంజీవరెడ్డిగారిని కదిలించినంతవరకూ సంతోషమే; ఆయనకు కొత్త ఆలోచనలువచ్చి, వాటిని ప్రబోధించడమూ అభినందనీయమే. కాని ఊరికే ప్రబోధించి కలలుగని లాభంలేదు. ఉత్సాహంతో గట్టిగా పూనుకుని ఆ విధానాలను యిక్కడ ప్రవేశపెట్టే కృషిచేస్తే నిర్మాణాత్మకమైన కొత్త మార్గాన్ని తొక్కిన వారవుతారు. అందుకు మొదటి మెట్టుగా పైన చేసిన సూచనలను ముఖ్యమంత్రిగారు పరిశీలించడంలో నష్టమేమీలేదు

గ్రామాల రీగ్రూపింగ్

(1వ పేజీ తరువాయి)

వలో ఉన్నాయని అన్నారు.

జనరల్ ఎన్నికలుజరుగనున్నందున రెవెన్యూ వ్యవస్థ మూలస్థాయిలో మార్పులు చేయడానికి ప్రభుత్వం సిద్ధ పడలేదు ఎన్నికలు జరిగినవెంటనే చర్య గైకొనవలసి ఉండివచ్చి కాని ఇంతలో అత్యవసర పరిస్థితి ప్రకటించడం జరిగిందని ఈ పరిస్థితి దృష్ట్యా నిర్ణయాలు తీసుకోవడంలో ఉంచవలసి వచ్చినదని మంత్రి అన్నారు

ఏ ప్రాతిపదికపై గ్రామాలను రీగ్రూప్ చేసుకున్నారని శ్రీ వానిలాల్ గోపాలకృష్ణయ్య తెలుసుకోగోరగా ఈ విషయంలో అనంతరామన్ కమిటి సిఫార్సులను పరిశీలించడం జరుగుతున్నదని అన్నారు

రెవెన్యూ అధికార్ల అభిప్రాయాలు

ఇతర ప్రశ్నలకు సమాధానమిస్తూ మంత్రి అతి దిగువస్థాయిలోని రెవెన్యూ అధికారుల అభిప్రాయాలనుకూడా కోరడం జరిగినమాట నిజమేనని అన్నారు వారి రిపోర్టులు ప్రభుత్వానికి అందాయన్నారు

ఈ విషయాన్ని ఎంతకాలం వాయిదాలో పెడతారో మంత్రి చెప్పగలరా అని శ్రీ భాట్టం శ్రీరామమూర్తి ప్రశ్నించారు

స్పీకర్. అత్యవసర పరిస్థితి కొనసాగినంత కాలం అదే విషయం తెలుస్తూనే ఉంది

గ్రామాలను రీగ్రూపు చేయడానికి గ్రామాధికారులు వ్యతిరేకంగా ఉన్నారన్న విషయం ప్రభుత్వానికి తెలుసా అని శ్రీ పున్నయ్య ప్రశ్నించగా మంత్రి అవునని సమాధానమిచ్చారు.

డాక్టర్ ప్రసాద్ మృతికి విజయవాడ మునిసిపల్ కౌన్సిల్ సంతాపం

విజయవాడ మార్చి 5 (పి టి ఐ)

విజయవాడ మునిసిపల్ కౌన్సిల్ నిన్న సాయంత్రం ఇక్కడ ప్రత్యేక సమావేశం జరిపి స్వర్గీయ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ పట్ల సంతాపాన్ని ప్రకటిస్తూ తీర్మానం చేసింది.

చైర్మన్ శ్రీ ఖుద్దూస్ అధ్యక్షత వహించారు.

వినాయకుడి వీణ

"స్పీకా" అనేది శ్రేష్ఠమైన ఆరోగ్యకరమైన, అన్నింటిని మించి గౌరవప్రదమైన పదవి. అయినా కాంగ్రెసు పెద్దలు నిర్ణయించారు నీకా మంచిది, అందరూ వినిచవచ్చు అతే చిన్న పదవా: అది "పులియళముందే పేచీచవలెను లేదిచో కల్లుగా మారిపోవును" కల్లు అనేవరికి అది మద్యం త్రిందికి వస్తుంది కలు కాగడం పోనికరం; పైగా అనినికరం; పక్కాదు జిల్లాలలో చట్టవిరుద్ధం కూడా ఒకవేళ పదార్థం కొన్ని నిముషాల తేడాలో అలా మారిపోతుంది ఏ దివ్యక్షణంలో (పోని పొపు ఘడియలో!) నీకా అనేది కల్లుగా మారిపోయి (నలమహారాజు బాహుకుడిగా మారిపోయినట్లు!) కాను గౌరవాన్ని కోల్పోయి పేచీకోరు వాడని అప్రతిష్ఠపాలు చేస్తుంది? అంటే ఎవరూ చెప్పలేరు. "ఏది కల్లు? ఏది నీకా? ఓ మహాత్మా! ఓ మహాత్మా!"— అని జిల్లాసలో పడవలసినదే!

పదవులు 1వ తేదీ నుండి నీకా సంఘాలు చేలంచేయడానికి రాష్ట్రప్రభుత్వం నిశ్చయించింది మద్యనిషేధం అమలులో ఉన్న పక్కాదు జిల్లాలలో నీకా ప్రియుల కది సంతోషకార్య, అనగా కాటికెట్లు చేలం చేస్తారు గిక పారిశ్రామికులకు కొంత ఉపాధి మొన్న రాష్ట్రావన సభలో నీకా ప్రసక్తి వచ్చింది "నీకా సంఘాలను పూర్తిగా ఏల రద్దు చేయరాదు? నీకా అనే నెపం మీద కల్లు అమ్మించడం దేనికి?" అని శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు ప్రశ్నిస్తే, ఆర్థిక మంత్రి చెప్పిన సమాధానం యిది. "నీకా పేచీంచండి! - అనేది మా నిబాదం"

మరొక పక్కుడు శ్రీగోవిందరావు "నీకా పులినిరోతే వానికరం అంటారు" అన్నారు.

ఆర్థిక మంత్రి: "కాగేబాడి పెదవుల దగ్గరకు వచ్చేటప్పటికి పులియకుండా ఉంటే చాలు"

చాలు చాలు. అమాత్రం జాగ్రత్త తీసుకుంటే చాలు. ఇక నుండి నీకా సంఘాలు దిన దిన ప్రవర్ధమానంగా పనిచేస్తాయి

* * *

నీకా అనకాశాల వృత్తాంతం అలా ఉండగా శాసన సభలో ముఖ్యమంత్రికి కొందరు ప్రతిపక్ష సభ్యులకూ మధ్య కొన్ని చలోక్తులు నడిచాయి కాంగ్రెసులో ముఠాతగాళ్ళనాయని కొందరు ప్రతిపక్ష సభ్యులు చేస్తున్న ప్రచార ప్రసక్తి తేస్తూ ముఖ్యమంత్రిగారు కమ్యూనిస్టులలో రెండు "లాబీలు" ఉన్న సంగతి ఎత్తారు "కమ్యూనిస్టు పార్టీలో రైటా లాబీ, రష్యాలాబీ— వాటి సంగతేమిటి?ఈ "లాబీల"తోమీరు మమ్మల్ని అయోమయంలో పెడుతున్నారు!" అని చమత్కరించారు అందులో అయోమయం ఏదీ లేదు ఇంకా కాంగ్రెసు ముఠా విభజనలో కొంత అయోమయం ఉందేమోకాని, మన కమ్యూనిస్టుపార్టీలోని రెండు లాబీలూ చాలా స్పష్టంగా, కాంక్రీటుగా ఉన్నాయి. పెకింగ్ భక్తుల ముఠా ఒకటి భారత కమ్యూనిస్ట్ పార్టీలో బలీయంగా ఉంది ఆశ్చర్య మేమంటే ఆ సంగతి కేంద్ర ప్రభుత్వానికి తెలుసు; రాష్ట్రప్రభుత్వానికి తెలుసు. పంజాబ్ రెడ్డిగారి ఉపన్యాసాలలో ఆ ప్రవక్త చాలా సార్లు వచ్చింది అలాంటి ముఠా ఉందని తెలిసి కూడా ప్రభుత్వం తీసుకున్న నిరోధక చర్యలు చాలా తక్కువ. పార్టీలోని పెకింగ్ మానవ పుత్రులు ఎందరో పోయిగా, స్వేచ్ఛగా తమ ప్రచారాన్ని చేసుకుంటున్నారు. అయినప్పటికీ, యీ "లాబీలన్నీ" అయోమయంగా ఉన్నాయని కాంగ్రెసు ముఖ్యమంత్రి ఆ సంగతి అంతగా పట్టించుకోవడంలేదు స్వతంత్ర పార్టీ మీద ఒక విమరు విమరుతూ ముఖ్యమంత్రిగారు, వారిలో ఎందరు నిజంగా "స్వతంత్రు"లో తనకు తెలియదన్నారు. వాళ్ళు స్వతంత్రులో అస్వతంత్రులో గాని ఏ అంతర్జాతీయ పార్టీకి వాళ్ళ పార్టీ అనుబంధ సంస్థ కాదు వాళ్ళ అంతరాత్మలను విదేశ ప్రభుత్వాలకు తాకట్టు పెట్టివేయ లేదు అని వృద్ధి నిరోధకులో అభ్యుదయ వాదులో కాని స్వతంత్ర పార్టీవారి మూలవేళ యీ గడ్డలోనే ఉన్నాయి తక్కిన ప్రతిపక్షాలూ అంతే; కాని కమ్యూనిస్టు పార్టి గురించి అలా అనగలమా?

* * *

కేంద్ర బడ్జెటులో ఎక్కువ పన్నుల మూలంగా దేశంలో వస్తువుల ధరలు ఎలా పెరిగాయో పెరుగుతున్నాయో ఆ కథా కమామిషూ అంతా ప్లానింగ్ కమిషన్ వారు శ్రద్ధగా పరిశీలిస్తున్నారట (లేక పరిశోధిస్తున్నారా!) ఆ సంగతి శ్రీ గుల్జారీలాల్ నందాగారు మొన్న చెలిచ్చారు. అధిక ధరల బాధితులందరూ యికఊరడిల్లవచ్చును నిజానంగా నైజేసంగాక అన్నింటిని పానింగ్ కమిషన్ పరిశీలిస్తూంటుంది పరిశీలించి ఏం చేస్తుందయ్యా అంటే ఆ ప్రశ్న మనం వెయ్యకూడదు వారు చెప్పకూడదు ఈ బడ్జెటు కాకపోతే మరొక బడ్జెటు. లేకపోతే పోని క్రిందటి బడ్జెటు ఈ ధరల పెరుగుదల సమస్య అనేది యీ నాటిదా? ఎప్పుడూ అలా ఉంటూనే ఉంది; యిక ముందు ఉంటుంది. అంచేత "పరిశీలన" అనేది అలా అనంతంగా కొనసాగుతూనే ఉంటుంది

(మిగతా రేపు శాసనంలో)

దివ్యజ్ఞాన వృత్తి

క్రమాల రేటు బాగా పెరిగిపోయిన ఈ రోజుల్లో ఇంజనీరు బాగా ధర పలుకుతున్నారు, ఒక పెయ్యి అటూ ఇటూలో డాక్టర్లు డాక్టర్ల విషయంలో నైనా "ఎప్పుడు పడితే అప్పుడు సైతపోక్కు చేతబట్టాలి నిశాంతి ఉండదు క్షణం తీరికలేని భరతో పిల్లల మాత్రం ఏం సుఖపడుతుందని తలిదండ్రులు చాలామంది ఇంజనీరు అల్లుడినైనే మొజు చూపుతారు. ఇంజనీర్లకు ఇప్పట్లోను భవిష్యత్తులోనూ భుక్తికి లోటు ఉండదని అందరి నమ్మకమూను

పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న చేట పరిస్థితుల్లో అత్యాధునిక యంత్ర పరికరాలతో అన్ని రంగాలలోను ఎంతెంతో మార్పులను తీసుకువచ్చి అభివృద్ధిని సాధించవలసిన తరుణంలో ఇంజనీర్ల అవశ్యకతను, వారి ప్రాముఖ్యాన్ని గురించి ప్రత్యేకంగా చెప్పకోవలసిన అవసరం ఏమీ లేదు దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందాలంటే మాటికి తొంగైపాళ్ళు అది యింజనీర్ బాధ్యతే అని కాను బహ్మానందరెడ్డి గారన్నారు మరి అలాంటి ఇంజనీర్లను యెంగైనా అల్లుళ్ళుగా కావాలను కోవడంలో ఆశ్చర్యమేముంది?

రైనందిన జీవితంలో ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులను చూస్తుంటే ఎవరికైనా వాటికి బాధ్యులైన ఇంజనీర్ల మీద నమ్మకం తగ్గిపోవడం సహజమే తణతణమూ కరెంటు పోతూవుంటుంది కొత్తగా వేసిన పంపులు నిటబొట్టుమని రాల్చవు. ఇలాంటి రోజూ ఉండే ఈతి బాధలు ఇక పెద్ద విషయాలకువస్తే వర్షాకాలం రోళ్ళలో ప్రయాణం చేయాలంటే ప్రయాణికులు గుండెలరిచేతుల్లో పెట్టుకోవలసిందే. వంతెనలు పరిగా పున్నాయో లేదో అనుమానమే ఉండదు. నీరా అడికాలి వందలు వేల ప్రయాణీకులు ప్రాణాలు పోగొట్టుకున్నారు, ఏ బ్రిండి యావత్తూ కూలిపోవ వంతెనదగర మళాంపేపారు కూలిధానికిగల కారణాలను వెతికి పెద్దలిస్టు తయారుచేస్తారు. అదీ వారికర్తవ్యం.

ప్రభుత్వ డిపార్టుమెంటు లన్నింటిలోనూవని అలోకపాయతంగానూ సత్వరంగానూ జరుగ వలసిందే. అన్నింటి కంటే మరింత ఎక్కువ నిపుణతతో, నిజాయితీతో జరుగ వలసింది ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంటులో ఏ ప్రాజెక్టుని తలపెట్టినా ఏ పనిని తలపెట్టినా దానివల్ల ఎంతమందికి మంచి జరుగుతుందో మనసులో ఉంచుకొని, అంతటి ఉత్సాహంతోనూ పని జరిపించాల్సి ఉంటుంది దానిలో ఏ కొంచెం జాప్యం కాని అశ్రద్ధ కాని పర్యవసానం ఆశించిన సత్ఫలితాలు కంటె దుష్ఫలితాలే ఎక్కువగా ఉంటాయి

"అయితే ఉద్యోగుల శ్రద్ధ అనేది తీసుకువే జీతాన్ని బట్టి దొరికే ఇంక్రిమెంటులను బట్టి, ప్రమోషనుల నమ పరించి ఉంటుందని" మా సుందరం అంటున్నాడు అదీచాలా వరకు నిజమే. ఇంక్రిమెంటులు,ప్రమోషను అనేవి ఉద్యోగులనుమరింత ఉత్సాహ పరచడానికి ఉపయోగ పడతాయి. వాటి విషయంగా పడిపార్టుమెంట్ లోనైనా వాటిని కప్పుడు ఏవేవో గొడవలు గానే ఉంటున్నాయి "ప్రమోషనుకు, ఇంక్రిమెంటుకు సత్య కాలంలో కావలసింది నిజాయితీ పనిలో నేర్పు నిర్మాణ, అయితే నేటి కాలంలో పెద్దలకు తలలో నాలుకలా మసులుకోగలిగిన వేర్పు, తోటి ఉద్యోగులపై కొండేలు చెప్పడంలాంటి లక్షణాలు ఎక్కువగా పాపిత్యం సంపాదిస్తే కాకలేదు ఎవరిధోరైనా, దేనిపైనా కాకతృష్ణ ఎక్కువ పోయి మొరటు పనికంటె ఇలాంటి పాటనే ఎక్కువగా ఆదరిస్తున్నారు అధికారులు, అందుకే కింది ఉద్యోగులు యథాశక్తి వాటినే ఉపాసిస్తున్నారు" అని పెద్ద ఉపన్యాస ధోరణిలో మొదలుపెట్టాడు సుందరం

నిజమేమరి సుబ్బారెడ్డిగారు కూడా అందుకే పర్వేసుల రిస్యూరైజేషన్ విషయాలను గురించి ప్రస్తావిస్తూ,లో ఎలా జరుగుతున్న అత్యాచారాలను వెలికి తీసారు. క్రింది ఉద్యోగులపై కేవలం అయిష్టంతో పై అధికారులు జరిపే అక్రమ చర్యలను ఖండిస్తూ అలాంటి వారిపై తగువిధమైన శిక్షలను అమలు జరపాలని కూడా వారు గట్టిగా అన్నారు అని అలాఉంటే సక్రమంగా రావలసిన ఇంక్రిమెంటులు రెండు మూడేళ్ళయినాఅలస్యం జరిగి రావు పై అధికారులు వాటి మీద శ్రద్ధ చూపి పంపించరు ఎప్పుడో వారికి దయకలిగినప్పుడు వాగిశాలు కదులుతాయి అందరికి పూర్తి నిరుత్సాహం అవరించిన తరుణంలో అవి సాధారణంగా రిపాయి వీటివల్ల వ్యక్తులకు కలిగే నష్టంకంటె నిరుత్సాహం వల్ల అసలు జరగవలసిన పనే కుంటువడుతుంది

ఇలాంటి లొసుగులు లేకుండా ప్రతి డిపార్టుమెంటులోను గట్టి చర్యలు ఎప్పటికప్పుడు తీసుకొంటూఉంటేచాలా వరకు పని చురుకుగాను సవ్యంగానూ జరుగుతుంది —(రమాదేవి)

(రేపు కాలం తరువాయి)

గాని యిప్పటికీ తేలేదా?

ఇంతకూ యిది ఎన్నో పరిశీలన? అది కూడా ఎవరూ చెప్పలేరు కొద్ది మాసాల క్రితం యీ ప్లానింగ్ కమిషన్ పెద్దలే రెండు కమిటీలు వేశారు అప్పటి ధరలను పరిశీలించి, శాస్త్రీయ నివారణ చర్యలను సూచించడానికి ఒక కమిటీ దీర్ఘకాలిక పథకాలను తయారు చేయడానికి ఒక కమిటీ అప్పట్లో ఏర్పడ్డాయి. వాటి పని గురించి ప్రతికల నిండా వార్తలు వెలువడాయి అంతే, అటు తరువాత ఏం జరిగిందో దేవుడికి. ప్లానింగ్ కమిషన్ వారికి ఎదుక అకమిటీలు యింకా ఉన్నాయో లేదో, ఉంటే ఏ బృహత్తర పరిశీలనలు చేస్తున్నాయో, అంతా రహస్యం

ఈ లోపుగా కొత్త బడ్జెట్ వచ్చి పడింది, ధరలు యింకా పెరిగి పోతున్నాయి మార్కెటులోంచి అసలు సరుకే అదృశ్యమవుతోంది ఇలా ఎందుకు జరుగుతున్నదా అని ప్లానింగ్ కమిషన్ ఆశ్చర్యపడి నిదానంగా పరిశీలనకు పూనుకొన్నది వాళ్ళ పరిశీలన ముగిసే లోపుగా మరొక బడ్జెటు సవత్సరం వచ్చి యింకాధరలు పెరిగిపోతే, అది వారి తప్పిదం కాదు నిదానం ప్రధానం అన్నారు గదా పెద్దలు!

—(గోరా)

కాశ్మీర్ చర్చలపట్ల టాల్బోట్ ఆశాభావం

వాషింగ్టన్ మార్చి 5 (రాయిటర్)

సుదీర్ఘమైన కష్టతరమైన కాశ్మీర్ సమస్యపై భారత పాకిస్తాన్ దేశాల మధ్య ఇటీవల జరిగిన చర్చలు గడచిన కొన్నేళ్లలోకి అత్యంత ముఖ్యమైన పని అమెరికా విదేశాంగశాఖలో ఆగ్నేయాసియా వ్యవహారాల ఉపమంత్రి శ్రీ ఫిలిప్స్ టాల్బోట్ గత రాత్రి ఇక్కడ వర్ణించారు.

పరిష్కారం కనిపెట్టాలన్న సదుద్దేశ్యంతోనే ఉభయదేశాలు చిత్త శుద్ధితో ఈ చర్చలకు దిగినవని తాను భావిస్తున్నట్టు శ్రీ టాల్బోట్ రేడియో ఇంటర్వ్యూలో చెప్పారు

"చర్చలు ఫలించగలవని నేను ఆశిస్తున్నాను ఈ వివాదంపరిష్కారానికి కష్ట సాధ్యమే" అని ఆయన అన్నారు

ప్రధానమైన అత్యవసరమైనవిషయాలపై తమయావచ్ఛక్తిని కేంద్రీకరించడానికి ఉభయ దేశాలను ప్రోత్సహించడమే అమెరికా విధానమని ఆయన పేర్కొన్నారు

తమ మధ్యగల వివాదాన్ని పరిష్కరించుకోడానికి ఇరుపక్షాలు తమ శక్తి నంతటిని వినియోగిస్తే మరికొన్ని ఇతర ముఖ్య సమస్యలకు తక్కువ శక్తులు లభ్యం కాగలవనటం విప్పష్టమని శ్రీ టాల్బోట్ అన్నారు

భారతదేశం అనుసరిస్తున్న ఏ కూటమికి చెందని విధానం, వల్ల ఇండియా పట్ల అమెరికాకు గల అభిమానం తగ్గిందా అన్న ప్రశ్నకు,శ్రీటాల్బోట్ ఇలా అన్నారు: "భారతదేశానికి సమున్నత భవిష్యత్తు కలగడమే మా ప్రధాన లక్ష్యం"

భారత దేశంలోని ప్రజాస్వామిక సంస్థలు కమ్యూనిస్టు చైనా వల్లనూ దాన్ని ఎదుర్కొన్నాయని ఆయన అన్నారు తాను ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించు కోవడానికి ఇండియా గైకొనే చర్యలను బలపరచడానికి గాను ప్రజాస్వామిక మార్గాలు తగినంతగా ఉండాలి అని శ్రీ టాల్బోట్ అన్నారు.

అసెంబ్లీ ప్రశ్నోత్తరాలు:

విద్యుచ్ఛక్తి చార్జీల హెచ్చింపు, చెరకుగడ ధర నిర్ణయం, పంచాయత్ జర్నల్ ప్రచురణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైద్రాబాద్. మార్చి 5

ఈ నెల ఒకటవ తేదీ నుండి విద్యుచ్ఛక్తి చార్జీలు పెంచుతూ రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డుగైకొన్న చర్యపై అసెంబ్లీలో సభ్యులు వేడు ప్రశ్నల వర్షం కురిపించారు.

విద్యుచ్ఛక్తి బోర్డుకు ఏటా రు 1 80 కోట్ల నష్టం వస్తున్నదని పేర్కొంటూ విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ ఎ వి సుబ్బారెడ్డి ఈ చర్యను సమర్థించారు.

సభ్యులడిగిన అనుబంధ ప్రశ్నల పరంపరకు సమాధానమిస్తూ అయన పై విధంగా సమర్థించారు

కొంత కాలం క్రిందే విద్యుచ్ఛక్తి వాడుకొంటున్నందువల్ల విద్యుచ్ఛక్తి బోర్డు నష్టాలను పూడ్చుకొనుటకు ప్రభుత్వం పన్నులు విధించాలని ఆయన అన్నారు

అయితే చార్జి హెచ్చింపు వల్ల నిజంగా ఇబ్బంది కలిగే వర్గం లో మాత్రమే విద్యుచ్ఛక్తి బోర్డుకు ప్రభుత్వం రాయితీలు యిస్తుందని ఆయన అన్నారు ఈ బోర్డు పరస్వతంత్రమైన సంస్థఅని బోర్డు తన విషయాలలో తనే నిర్ణయంగైకొనాలని ఆయనఅన్నారు.

ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలో ఒకే విధమైన చార్జి ఉండే విధంగా వ్యవసాయ పనులపై విద్యుచ్ఛక్తి వాడకంచార్జి యూనిట్‌కు 8 నయాపైసలు తగించడం జరిగినట్టు ఇంతకు పూర్వం ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ఆయన అన్నారు.

వ్యవసాయపంపులకు కనెక్షన్ తీసుకొనే కనీస చార్జిని రు.25లు నుండి రు 45లకు పెంచడంవల్ల రైతులకు కష్టమయినదని శ్రీమతి ఆరుట్ల కమలాదేవి (కమ్యూ) అన్నారు ఈ విషయం పరిశీలనలో ఉన్నదని మంత్రి సమాధానమిచ్చారు.

రాష్ట్రంలో చెరకుధర

చెరకుధర నిర్ణయించేటప్పుడు ఆయా గడలనుండి వర్షరపాన్నిబట్టికనీసధరలు నిర్ణయించాలని టారిఫ్ కమిషన్ సిఫార్సు చేసింది అభిప్రాయం ప్రకారం 1962-63 వంటలాలో కేంద్రప్రభుత్వం చెరకు కనీసధరలు నిర్ణయించినదని శ్రీ పి. రాజగోపాల నాయుడు అడిగిన ప్రశ్నకు అపార వ్యవసాయ మంత్రి శ్రీ బలరామరెడ్డి సమాధానమిచ్చారు ఈ సవరణ ధరలమీద కెక్కార ఫ్యాక్టరీ అన్నిటికీ తెలపడం జరిగినదని అయన అన్నారు.

గత డిసెంబరు నెల ఒకటవ తేదీకి మొత్తం రు. 17.16 లక్షల ఫ్యాక్టరీలు రైతులకు చెల్లించవలసి ఉన్నదని అదేసభ్యుడు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు.

బొబ్బిలి ఫ్యాక్టరీ రు. 1.72లక్షలు, పిఠాపురమ్‌ఫ్యాక్టరీ రు. 8.23లక్షలు, పిఠాపురంఫ్యాక్టరీ రు. 11 64 లక్షలు రైతులకు చెల్లించాలని, మిగతా ఫ్యాక్టరీలు చెల్లించ వలసింది అంత ఎక్కువ మొత్తాలు కావని అయన అన్నారు యజమాన్య ఎగ్గాలపై చర్యలు గైకొనాలని ప్రభుత్వం ఆలోచించడం లేదని అయన అన్నారు.

చెరుకుబాటు అయినప్పుడు ఈ బకాయిలు చెల్లించడానికి వీలుగా బొబ్బిలి పిఠాపురము ఫ్యాక్టరీల చెరకు ఉత్పత్తి దాయలతో ఎప్పటికి కుదుర్చుకొంటున్నట్టు తెలిసినదని మంత్రి అన్నారు. చెరకు కంట్రోల్ ఉత్తర్వు పరిహారం ఈ విధంగా ఒప్పందం కుదుర్చుకోవడానికి వీలుఉన్నవి కనుక ఈ ఫ్యాక్టరీలపై చర్య గైకొనాలని ప్రభుత్వం అనుకొనడం లేదని కూడా అయన అన్నారు

పిఠాపురం ఫ్యాక్టరీ విషయంలో మాత్రంభూమిస్తులకాయిలు చేసినట్టుగా రైతులకు ఈ ఫ్యాక్టరీలు ఉన్న బకాయిల

పరిపాలనలో సామర్థ్యం పెంచడం అవసరం

అసెంబ్లీలో పలువురు సభ్యుల సూచనలు

(1వ పేజీ తరువాయి)

తుంవల్ల జిల్లాస్థాయిలో పరిపాలన స్తంభించిపోయినదని చర్చను ప్రారంభించిన వ్రతిపక్ష ఉపనాయకుడు శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు అన్నారు

ఈ ఏడాది జాతీయ రక్షణనిధికి మూళ్ళలో ముగిసిపోయాయనీ రోజు వారీ పనులకు కూడా వారు పోయారు కావడం లేదనీ ఆయన అన్నారు

వ్యవసాయ కార్యక్రమానికి ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వం అన్నప్పటికీ పాసుబుక్కుల్లో తీసుకురావలసిన భూ మి విషయంలోనే లక్ష్యాన్ని సాధించలేదని ఆయన అన్నారు. దా దా పు రెండు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ బంజరు భూముల పంపిణీ విషయంలో కూడా అభివృద్ధి ఏమీ సాధించలేదని ఆయన అన్నారు.

బంజరు భూ ము లను సైనికులకు పితరువు చేస్తూ ప్ర భు త్వ ం ఇటీవల ఉత్తర్వు జారీచేసింది. ఇప్పటికే బంజరు భూములను సాగు చేసుకొంటున్న వారిని వారే బంజరు భూములు ఉన్నప్పటికీ ఈ ఉత్తర్వు క్రింద వారిని ఆ భూముల నుం డి తొలగించేయున్నారని శ్రీ విశ్వేశ్వరరావు అన్నారు.

భూకమతాల గరిష్ఠ పరిమితుల చట్టం వల్ల కూడా భూమిలేని పేద వారికి భూమి పంపిణీ చేయలేదని ఆయన పేర్కొన్నారు.

తెలంగాణా ప్రాంతంలో భూ మి పర్చేస్, రిసెటిల్ మెంటుభూమిపై హక్కు దారుల రికార్డులను తయారు చేయడం మొదలైన సమస్యలు తక్షణమే పరిష్కరించి భూ జా ఆయన అభ్యర్థించారు పేలాది రైతుల హక్కులను రక్షించాలంటే తెలంగాణాలో నిషిద్ధపు కౌలుదారు భూములను బదిలీ చేసుకోవాన్ని కారణాల వల్ల చెల్లుబాటు చేయాలని ఆయన అన్నారు.

జమీందారులకూ, జాగీర్ దారులకూ పరిహారాన్ని చెల్లించడం కనీసం కాయిదా అన్నా చేయాలనికూడా ఆయన సూచించారు. గ్రామాధికారుల జాత్యతలు పెరుగుతున్న దృష్ట్యా జీతాలు పెంచాలనే వారి కోర్కెను తక్షణమే ఆమోదించాలని ఆయన అన్నారు

శ్రీ వెన్నెటి ప్రసంగం

జిల్లా స్థాయిలో పరిపాలనావ్యవస్థను పటిష్టం చేయవలసిన అవసరం ఎంతయినా ఉన్నదని శ్రీ వెన్నెటి విశ్వనాథం అన్నారు లంచగొండి తనాన్ని అరికట్టడమే సూ మా లం అని ఆయన అన్నారు.

దరఖాస్తుదారుల కోర్కెలను సావధానంగా విని వారు ఎదుర్కొంటున్న కష్టాలను తెలుసుకోవడంవల్ల అవకతవకలు చూపించేందుకు రెవెన్యూమంత్రి శ్రీ వెన్నెటి అభినందించారు. అన్ని విషయాలలోనూ అధికారుల అభిప్రాయాలపైనే మంత్రి ఆధారపడరాదనీ, ప్రజాప్రతినిధుల అభిప్రాయాలకుకూడా తగు విలువనివ్వాలని ఆయన అన్నారు.

తమ కష్టాలను ప్రభుత్వం పరిశీలించేందనైనా పత్రికలలో విస్తారం కలిగించడం ప్రజాస్వామిక వ్యవస్థలో గొప్పవిషయమని ఆయన అన్నారు.

ప్రభుత్వవ్యయం

పంటకే మానవపశువులకు గాను భూమిశిస్తుకు ఇటీవల పెంచినట్టు రెవెన్యూ మంత్రి అన్న విషయాన్ని ప్రస్తావిస్తూ గత మూడేళ్ళలోనూ రు 10.21 కోట్లనుండి రు 17.66 కోట్లవరకూ శిస్తుపెంచగా రు 22కోట్ల నుండి రు 33 కోట్లకు వ్యయం అధికమైనదని శ్రీ వెన్నెటి అన్నారు వ్యయం అధికంకాకుండానికి పంటకేమ కార్యక్రమాలపై అధికంగా ఖర్చు పెట్టడం కాదని ప్రభుత్వ యంత్రాంగ వ్యయం పెరగడమే కారణమనీ ఆయన అన్నారు. ఈ వ్యయాన్ని తగ్గించి జాతీయవిద్యుత్ కార్యక్రమాలకు ఎక్కువ మొత్తాలను కేటాయించాలని ఆయన అన్నారు

రెవెన్యూ శాఖాధికారులు సూచనలు చేయడంలో ప్రభుత్వం నిర్బంధ విధానాలను అనుసరిస్తుందోనని కూడా శ్రీ వెన్నెటి ఆరోపించారు నిర్బంధ విధానాలను అనుసరిస్తుందని పక్షంలో రెండు నెలలలో రు 5 కోట్ల వసూలు అయేది కాదని ఆయన అన్నారు.

శ్రీకాకుళం జిల్లాలో శ్రీ జి వి జామూమూ రిజిస్ట్రార్ మంగళసూత్రాన్ని తాకాన్ని రెవెన్యూ అధికారులు జప్తు చేసిన విషయాన్ని తిరిగి ప్రస్తావిస్తూ, ఈ విషయంలో ముఖ్యమంత్రి సరైన వైఖరి వ్యక్తపరచింద లేదని తెలిసినదని పేర్కొంటూ అది విచారకరమనీ శ్రీ వెన్నెటి అన్నారు

ముఖ్యమంత్రి శ్రీకాకుళం వెళ్ళినప్పుడు శ్రీ జి వి రామమూ రిఆయనను కలుసుకోగా ముఖ్యమంత్రి కోపగించుకొని "వెళ్ళి శ్రీ విశ్వనాథానికి, శ్రీలచ్చన్నకు ఉత్తరాలు రాసుకో. వారు ఆ పెండ్లిలో పాళ్ళులు వేస్తారు" అని అన్నట్టు తెలిసినదని శ్రీ వెన్నెటి అన్నారు

మంత్రులు ఆ విధమైన వైఖరి ప్రదర్శించడం అనుచితమని ఆయన అన్నారు. సభా హక్కులకే భంగం కలిగించినట్టే నని ఆయన అన్నారు "మంత్రులెవరూ ఈ వైఖరి ప్రదర్శించ వద్దని అభ్యర్థిస్తున్నాను" అని ఆయన అన్నారు

ప్రభుత్వం అందజేస్తామన్న సౌకర్యాలను పొందడానికి కాయితీ జాతీయ బాధితులు జిలా కాంగ్రెస్ కమిటీలమంది సర్టిఫికేట్ దాఖలు చేయడానికిగల నిబంధనలను సడలించాలని కూడా శ్రీ విశ్వనాథం కోరారు.

రక్షణనిధి వసూళ్ళు

జాతీయ రక్షణనిధి వసూళ్ళకు అవలంబించిన పద్ధతులను ప్రజల దేశభక్తిని శంకించడమేనని అర్థిమంత్రి చేసిన ప్రకటనకు అత్యంతరం తెలుపుతూ శ్రీ వెన్నెటి విశ్వనాథం కొన్ని రాష్ట్రాలలో ప్రభుత్వాలు అధికారులు తాము సమర్థులం అనిపించుకోవడానికి బాధా మార్గాలు అవలంబించారనిప్రధానమంత్రి అంగీకరించిన విషయాన్ని పేర్కొన్నారు. మంత్రులుకూడా ఆదే దృక్పథాన్ని అవలంబిస్తే అధికారుల అమానుషాన్ని అదుపులో పెట్టవచ్చని ఆయన అన్నారు.

అత్యవసర పరిస్థితి ఆపే పాకుతో గ్రామాధికారుల చేతబాలను పెంచేవిషయంపై నిర్ణయాన్ని వాయిదా వేయడం సమర్థవంతమైన పరిపాలనా నిర్వహణకు దోహదకారి కాజాలదని శ్రీ వెన్నెటి అన్నారు

రక్షణ నిధి వసూళ్ళ విషయంలో వాడి బరుగుతున్న దని కొందరు సభ్యులు అన్నారు

దేశం ఎదుర్కొంటున్న అత్యవసర పరిస్థితిదృష్ట్యా చేసిన విజ్ఞప్తిపై ఎట్టి త్యాగానైనా చేయడానికి ప్రజలంతా ఉత్సాహంగా ముందుకు వచ్చారని, వొత్తిడి విధానాలను అమలుపర్చినట్లైతే రక్షణనిధి వసూళ్ళకు అవరోధం కాగల దని భావిస్తున్నామని సభ్యులు అన్నారు

పట్టణప్రాంతాలలో వ్యవసాయేతర భూములపై పన్నువిధింపు ప్రతిపాదనకు శ్రీ బాగభూషణరావు యు డి యఫ్ తమ హర్షాన్ని తెలుపుతూ పట్టణ ప్రాంతాలలో భవనాలపై ఏకూడా ఒక విధమైన పన్నును విధించాలని సూచించారు.

రోజు వారి పరిపాలనా యంత్రాంగాన్ని మరింత సమర్థవంతంగా పని పెందుకై, మార్గాలను ఉపాయాలను సూచించే నిమిత్తం రాష్ట్ర జిల్లా స్థాయి లో సలహా కమిటీలను నియమించాలని శ్రీ జె మలారెడ్డి (యు డి యఫ్) సూచించారు

శ్రీ టి వీరభద్రయ్య (కాం) పరిపాలనా వ్యవస్థలో గ్రామోద్యోగుల ప్రాముఖ్యాన్ని గురించి ప్రసంగిస్తూ గ్రామాధికారుల భవిష్యత్తును గురించి నిర్మాణిత అనిశ్చిత పరిస్థితి కారణంగా యింతకుముందు వారికి గల గౌరవం వలుకుబడులు తగ్గినవని వారి సమస్యలను ప్రభుత్వం మానవతా దృష్టితో పరిశీలించాలని అన్నారు

రైతులకు రంట శీమా యితర పొక్కాలను కలిగించాలని ఆయన సూచించారు

శ్రీ ఇ సుబ్బారావు(కమ్యూ)మాట్లాడుతూ వసూళ్ల విషయంలో తగినంత శ్రద్ధను చూపని కారణంగా భూమి శిస్తు బకాయిలు ఎక్కువగా పేర్కొనిపోయాయని, కనుక జమాబందీ విధి నిర్వహణను, ఆలూరా కేంద్రాలలో గాల్ ఫిర్కా కేంద్రాలలో కొనసాగించాలని సూచించారు

శ్రీ కె రంగరావు (కాం) ప్రసంగిస్తూ కొల్లాపూర్, అచ్చంపేట వాగర్ కర్నూల్ తాలూకాలలో పంటలసిది హీనంగా ఉన్నదని ప్రస్తుతం పశు గానం కూడా కష్టమైనదనీ, రెవెన్యూ సిబ్బంది సహకారం చేపట్టాలని ప్రభుత్వం జారీచేసిన ఉత్తరువులను సరిగా అమలుపరచలేదని అన్నారు

పట్టాదార్లందరికీ "పాస్ బుక్కులు"ను యివ్వాలని శ్రీ డి సీతారామయ్య [కమ్యూ] ప్రభుత్వానికి విజ్ఞప్తిచేసారు

పాస్ బుక్కులు లేనట్లైతే తాము ఎంతపన్ను చెల్లించాలో పట్టాదార్లకు తెలియదని అంతేగాక గ్రామాధికారులు వారివద్దనుండి ఎక్కువసొమ్ము వసూలు చేసే అవకాశం కూడా ఉన్నదని అన్నారు.

సరిపాలనా యంత్రాంగంలో కొనసాగుతున్న లంచగొండి తనాన్ని అరికట్టాలని, శ్రీ డి వి. రమణారెడ్డి[కాం] విజ్ఞప్తి చేసారు

తూర్పుగోదావరిజిల్లా అంకభూముల కేటాయింపు విషయంలో హరిజన వ్యవసాయ కూలీల సహకార సంఘాలకు ప్రాధాన్యత ఇవ్వాలని శ్రీ వి గంగిపెట్ట[కాం] ప్రభుత్వాన్ని కోరారు.

భూమిలేని పేదలకు అంజరుభూముల పంపిణీ విషయంలో, పూ రిని చేధాన్ని విధించటంవల్ల తమ వ్యతిరేకతనుకూడా ఆయన తెలిపారు.

చర్చ పూర్తి కాకుండనే సభ వాయిదా పడింది.

యస్. యల్. సి మార్కుల ఫోర్జరి

ముద్దాయికి రెండేళ్ళ కఠినశిక్ష

(ఆంధ్రభూమి ప్రతినిధి)

పికిందరాబాదు మార్చి 5

హైదరాబాదు సెకండరీవిద్యాబోర్డు గుమాస్తాగా పని చేసిన అహమ్మద్ యూసఫ్ షరీఫ్ అనే వ్యక్తికి మోసపు తలంపుతో ప్రభుత్వ రికార్డులను ఫోర్జరీ చేసాడన్న నేరంపై పికిందరాబాదు శివ అసిస్టెంట్ సెషన్సు జడ్జి శ్రీ కె వెంకటరత్నం 2 సంవత్సరాల కఠిన కైదును విధిమా తీర్పుచెప్పారు

1960 సంవత్సరంలో బహుళార్థ సాధక సెకండరీ స్కూల్ పరీక్షలకు హాజరైన ముగ్గురు అభ్యర్థులమార్కులు పట్టీలో వారికి విధిత అంశాలలోనున్నవి మార్కులను మార్చాడని నిందితుని పైన ప్రాసిక్యూషన్ వారు నేరమారోపించారు

అధికారులు ప్రశ్నించగా ముద్దాయి తన నేరాన్ని మౌఖికంగా అంగీకరించి తన ఉద్యోగానికి రాజీనామా యిచ్చాడని ప్రాసిక్యూషన్ వారన్నారు.

హైదరాబాదు కైమ్ బ్రాంచి సి ఐ డి పోలీసు ఇన్స్పెక్టరు శ్రీ గోపాల్ రెడి ఈ కేసును దర్యాప్తు చేసారు.

నిందితుడు తన కేసును స్వయంగా వాదించాడు ప్రభుత్వ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ వి యస్ అశోక వాదించారు

సరిహద్దు వివాదంలో ఇండియాకు ఇరాక్ నూతన ప్రభుత్వం మద్దతు

ఐక్యరాజ్యసమితి, మార్చి 5

సరిహద్దు వివాద పరిష్కారానికి కొలంబోసమావేశం రాజ్యాలు సూచించిన ప్రతిపాదనలను ఇరాక్ నూతన ప్రభుత్వం సమర్థిస్తున్నదని, సమితిలో ఇరాక్ ప్రతినిధి డాక్టర్ అబ్దాన్ షాషాషీ నిన్న ఇక్కడ అన్నారు ఇరాక్ లో పూర్వపు ప్రభుత్వం పెకింగ్ పట్ల కొంచెం మొగ్గుచూపుతూ ఉండేదని కూడా ఆయన అన్నారు.

ఆక్రమిత కాశ్మీర్‌లో పౌర రక్షణ బలాలు పటిష్ఠం చేసే యత్నం

రావల్పిండి మార్చి 5 (పి.టి.ఐ.)

పాక్ ఆక్రమిత కాశ్మీర్ ప్రభుత్వం పౌర రక్షణవ్యవస్థను పటిష్టపరం చేసింది

పాకిస్తాన్ ప్రభుత్వంలో పౌర రక్షణ శాఖకు చెందిన ఒక ఉన్నతాధికారిని "ఆజాద్" కాశ్మీర్ ప్రభుత్వానికి అరువు పద్ధతిపై ఇటీవల బదలీ చేయడం జరిగింది పౌర రక్షణ శాఖపై ఆ అధికారికి ఆధ్వర్యం కల్పించారు.

పాక్ ఆక్రమిత కాశ్మీర్ ప్రభుత్వంలో వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు పౌర రక్షణలో శిక్షణ పొందుతున్నారు

నూతనంగా నియమితులైన పౌర రక్షణ శాఖ ప్రధానాధికారి అధికారులకు ఉద్యోగులకు శిక్షణ గరువుతున్నారని ఇక్కడ ప్రజా సంబంధాల శాఖ పత్రికా ప్రకటన పేర్కొనింది

పాక్ ఆక్రమిత కాశ్మీర్ ప్రభుత్వం ఇప్పుడు ఈ చర్యలు గైకొనవలసిన అగత్యం యేమిటో ఆ ప్రకటన వివరించలేదు

తృతీయ ప్రణాళికలో సాంకేతిక శిక్షణ సౌకర్యాల విస్తరణ

న్యూఢిల్లీ, మార్చి 5

తృతీయ పంచవర్ష ప్రణాళికాలంలో సాంకేతికశిక్షణ సంస్థలలో పరేటా తొలి డిగ్రీ తరగతులలో మరో 8 వేల మందికీ, డిప్లొమా తరగతులలో 9 వేల మందికీ అదనంగా శిక్షణ సౌకర్యాలు కల్పించాలని శాస్త్రీయంగా ప్రతిపాదించబడిందని న్యూఢిల్లీలో గురువారంనాడు జరిగిన పార్లమెంటు సభ్యుల ఇష్టాగోష్ఠి సంప్రదింపులసంఘం సమావేశంలో కేంద్ర శాస్త్ర పరిశోధనల, సాంస్కృతిక వ్యవహారాలమంత్రి ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్ తెలియజేశారు

జరుగుతున్న పంచవర్షంలో, సాంకేతిక శిక్షణ సంస్థలలో స్థానాల సంఖ్య తొలి డిగ్రీ తరగతులలో 17,074 కి డిప్లొమా తరగతులలో 80,828 కి పెరిగింది. ఇప్పుడు ప్రతిపాదించినప్రకారం అదనపు సౌకర్యాలు కల్పించిన తరువాత యీ సంస్థలలో డిగ్రీ తరగతులలో స్థానాల సంఖ్య 20 వేలకూ డిప్లొమా తరగతులలో 40 వేలకూ పెరుగుతుంది.

ప్రాచ్య భాషావేత్తల అంతర్జాతీయ మహాసభ 26 వ సమావేశం న్యూఢిల్లీలో 1964 జనవరి 4 నుంచి 10 వ తేదీవరకూ జరుగుతుందని కూడా మంత్రి చెప్పారు. ఇందుకుగాను తన అధ్యక్షతక్రింద ఒక సంఘం ఏర్పాటయిందనీ, ఆ సంఘం అప్పుడే పాల్గుసార్లు సమావేశమయిందనీ ఆయన అన్నారు

జాతీయ అట్లాస్ సంస్థకు అంతర్జాతీయ పరిగణన లభించిందని కూడా ప్రొఫెసర్ కబీర్ యీ సమావేశంలో తెలియ జేశారు.

కంపెనీలకు కొత్త పెట్టుబడులు

వాటాలు జారీ చేయడానికి అనుమతి

న్యూఢిల్లీ, మార్చి 5

మొత్తం రూ 170 కోట్ల పెట్టుబడి సమకూర్చుకు నేందుకుగాను వాటాలు జారీచేయడానికి ఆయిదు కంపెనీలకు అనుమతి యివ్వబడింది

ఆ కంపెనీల పేర్లివి: తెలంగాణా స్పిన్నింగ్ అండ్ వీవింగ్ మిల్స్ లిమిటెడ్ (ఆంధ్రప్రదేశ్), జాకా ఫిన్సే ప్రైవేట్ లిమిటెడ్ (బొంబాయి), దిసేమనల్ సుగర్ మిల్స్ లిమిటెడ్ (కలకత్తా) గణరాజ్‌పన్నాలాల్ లిమిటెడ్ (కలకత్తా) సుందరం ప్రైవాన్స్ లిమిటెడ్ (మద్రాసు).

తెలంగాణా స్పిన్నింగ్ అండ్ వీవింగ్ మిల్స్ లిమిటెడ్‌కు రూ 60 లక్షల పెట్టుబడికి వాటాలు జారీచేయడానికి అనుమతి యివ్వబడింది

బక్షీరాబాద్‌లో మౌన ప్రార్థనలు

బక్షీరాబాద్ మార్చి 5

డాక్టర్ రాజేంద్రప్రసాద్ మృతి వార్త తెలియగానే ఆ రోజు ఉదయం పంచాయతీ కార్యాలయం వద్ద స్థానిక ప్రజలు సమావేశమై రెండు నిమిషములు మౌన ప్రార్థనలు గావించిన గ్రామంలోని కార్యాలయాలు, దుకాణాలు ప్రభుత్వ కార్యాలయాలు స్కూళ్ళు కర్మాగారాలు మూసివేశారు

బడ్జెట్‌పై చర్చ జరిపే అధికారం

పార్లమెంటు ఉభయసభలకు ఉండేటట్లు చేయాలని స్పీకర్ హుకుమ్‌సింగ్ సలహా

న్యూఢిల్లీ, మార్చి 5

రైల్వేబడ్జెట్ సాధారణ బడ్జెట్ పార్లమెంటు ఉభయసభలలో చర్చించే సత్సంప్రదాయాన్ని నెలకొల్పాలని లోక్ సభ స్పీకర్ సర్దార్ హుకుంసింగ్ నేడు ప్రభుత్వాన్ని కోరారు.

ఈ విషయంలో ఉభయసభల మధ్య గల సంఘర్షణను తొలగించడం అవసరమని కూడా ఆయన అన్నారు

బడ్జెట్‌పై చర్చ జరిపే విషయంలో ఉభయసభల అధికారాలను గురించిన ప్రస్తావనను పి. యస్. పి సభ్యుడు శ్రీ హెచ్. వి. కామత్ నేడు లోక్ సభలో తిరిగి తీసుకుని వచ్చారు

స్వర్ణకారుల నిరుద్యోగ సమస్య పరిష్కారం

రాష్ట్రప్రభుత్వం చర్యలు గైకొంటున్నట్లు కౌన్సిల్‌లో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి వెల్లడి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 5

స్వర్ణకారుల నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలను గైకొంటున్నదని ముఖ్యమంత్రి యస్. సంజీవరెడ్డి నేడు రాష్ట్ర కౌన్సిల్ లో అన్నారు

బంగారం కంట్రోల్ నిబంధనల ఫలితంగా ఉత్పన్నమైన స్వర్ణకారుల నిరుద్యోగ సమస్యకు సంబంధించి సభ్యుడు శ్రీ యస్. రామచంద్రయ్య తెచ్చిన కాల్ అటెన్షన్ తీర్మానానికి ముఖ్యమంత్రి సమాధాన మిస్తూ, వారికి సహాయం చేసే నిమిత్తం మార్గాలను, ఉపాయాలను కనిపెట్టేందుకు ఒక కమిటీని నియమించామని అన్నారు

స్వర్ణకారులకు తోడ్పడే నిమిత్తం సహకార సంఘ ప్రాతిపదికపై లఘు పరిశ్రమలను స్థాపించడానికి సంకల్పించామని, దీనికి రెండు మండి మూడు లక్షల రూపాయలదాకా ఖర్చు చేయడానికి నిర్ణయించామని అన్నారు.

14 క్యారటకు బదులు, 18మండి 20 క్యారట్ల బంగారంతో ఆభరణాలను తయారు చేయడానికి స్వర్ణకారులకు అనుమతినివ్వాలన్న శ్రీ రామచంద్రయ్య కోరికనుగురించి ముఖ్యమంత్రి పరిశీలిస్తూ ఈ విషయంపై నిర్ణయాన్ని చేయాల్సింది కేంద్ర ప్రభుత్వమేనని అన్నారు.

ఐక్య అరబ్ రిపబ్లిక్ విద్యావేత్తల ప్రతినిధి వర్గం న్యూఢిల్లీ రాక

న్యూఢిల్లీ, మార్చి 5

ఐక్య అరబ్ రిపబ్లిక్‌లో ప్రఖ్యాత విద్యావేత్తలు ముగురితో కూడిన ప్రతినిధివర్గం ఒకటి నిన్న సాయంకాలం న్యూఢిల్లీ చేరుకుంది కెయిరోలోని ఉపాధ్యాయుల కళాశాల డీన్ శ్రీ ఎఐడ్ ఎల్ అజీజ్ అహమద్ సలామ్ ఈ ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహించారు ఈ ప్రతినిధివర్గం ఈ దేశంలో రెండు వారాలు వుంటుంది విద్యా మంత్రిత్వశాఖ, వైజ్ఞానిక పరిశోధన సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వ శాఖ, విశ్వవిద్యాలయాల గ్రాంట్ల సంఘ అధికారులతో ఈ ప్రతినిధివర్గం ఈ సాయంకాలం చర్చలు జరిపింది

ఈ ప్రతినిధివర్గ సభ్యులు భారతీయ అధికారులు రెండు గంటల సేపు విద్యా సంబంధమైన సమస్యలను చర్చించి, తమ తమ అనుభవాలను ఒకరి కొకరు తెలుపుకున్నారు. ప్రాథమిక విద్య సెకండరీ విద్య విశ్వవిద్యాలయాల విద్య పాంకేతిక, వైజ్ఞానిక విద్య, మొదలైన అంశాలను గురించి వీరు చర్చించారు.

ఈ రోజున ఈ ప్రతినిధి వర్గం జామియా మిల్లియా ఇస్లామియాను ప్రాతిపదిక విద్యాజాతీయ సంస్థ, శ్రవ్య దృశ్య విద్యా సంస్థలను, లేడీ ఇర్విన్ హైయ్యర్ సెకండరీ స్కూల్‌ను దర్శించింది నిన్న సాయంకాలం వీరు రాజ్ ఘాట్‌ను సందర్శించారు

కిందటి సంవత్సరం అక్టోబరు, నవంబరు నెలలో ముగురు సభ్యులుగల భారత విద్యావేత్తల ప్రతినిధి వర్గం, ఉభయదేశాల మధ్య జరిగిన సాంస్కృతిక ఒప్పందం క్రింద, ఐక్య అరబ్ రిపబ్లిక్‌ను సందర్శించింది.

అనంతరామన్ బినోలా రాక

బినోలా, మార్చి 5

బినోలాగ్రామం ఈ గ్రామంచుట్టు ప్రక్కలనున్న గ్రామములకు కాలువ నీటివసతిలేనందువలదవసరపుశిస్తుమనివసూలు యించవలసిందిగాకలెక్టరు డిప్యూటీ కలెక్టరుకు మహజర్లు ఎం పి సైనందు విషయమై రెవెన్యూ బోర్డు ప్రథమ సభ్యులగు శ్రీ అనంతరామన్ గారు కలెక్టరు కె వి పటాభిజ్ డిప్యూటీ కలెక్టరు ఆకారావు నరేపేట సమితి అధ్యక్షులు శ్రీ మాని కేశ్వరరావు ఈ వేళ శేవిన ఈ ప్రదేశమును సందర్శించి పరిస్థితులు స్వయంగా పరిశీలించి ప్రజల దరఖాస్తుల స్వీకరించి తగిన సహాయమక్షి చేపేందుకుగాను హామీ నము చేసినారు.

దేశంలో కమ్యూనిటీ రేడియో సెట్లు

న్యూఢిల్లీ, మార్చి 5

పరిహద్దు ప్రాంతాలకు పాముదాయిక రేడియో ప్రసార పథకంక్రింద రాష్ట్రాలకు 7300 రేడియో సెట్లను పంపిణీ చేశారు. మరో 4060 సెట్లు బీహారు, ఉత్తరప్రదేశ్, హిమాచల ప్రదేశ్, పంజాబు, జమ్మూ, కాశ్మీరు రాష్ట్రాలకు త్వరలోసరఫరా చేయబడుతాయి.

ఈ వాళ లోక్ సభలో శ్రీ భక్త దర్శన్, శ్రీ భగవత్ ఝా ఆజాద్‌లు అడిగిన ప్రశ్నకు లిఖితపూర్వకంగా సమాధానం చెబుతూ కేంద్ర సమాచార రేడియో శాఖ ఉపమంత్రి శ్రీ శ్యామ్‌నాథ్ పై విషయం తెలియ చేశారు.

ఈ పథకం క్రింద 1961-62 పథకాలు అన్ని రాష్ట్రాలకూ, కేంద్ర పాలిత ప్రాంతాలకూ మొత్తం 76,000 రేడియో సెట్లు సప్లై చేశారనీ, వాటిలో ఆంధ్ర రాష్ట్రానికి పంపిన రేడియో సెట్ల సంఖ్య 8810 అనీ కూడా శ్రీ శ్యామ్‌నాథ్ చెల్లడించారు.

గ్రామసీమలకు రేడియో సెట్లు

దేశంలో ఎన్ని పాముదాయిక రేడియో సెట్లు పని చేస్తున్నాయో నిర్దిష్టంగా చెప్పేందుకు సమాచారం అందుబాటులో లేదని అయితే, కేంద్ర సమాచార రేడియో మంత్రిత్వ శాఖ కేంద్ర సమాజాభివృద్ధి, పంచాయతీ రాజ్య, సహకార మంత్రిత్వ శాఖల వద్దనుండి యింత వరకూ దాదాపు 1.45 లక్షల పాముదాయిక రేడియో సెట్లు గ్రామసీమలకు సప్లయిచేయబడాయనీ కేంద్ర సమాచార రేడియో శాఖ మంత్రి డాక్టర్ కె కేశవ్ దేవ్ గోపాలరెడ్డి యీ వేళ లోక్ సభలో శ్రీ కృష్ణదేవ్ తిపాటి అడిగిన ఒక ప్రశ్నకు లిఖిత పూర్వకంగా సమాధానం చెప్పారు.

పంచాయతీగల ప్రతిగ్రామానికీ ఒక పాముదాయిక రేడియో సెట్టును సప్లై చేసే ప్రతిపాదన పరిశీలనలో వుందనీ, పాముదాయిక రేడియో సెట్ల సరఫరా పనులు తొలిదశ చేసేందు 1963-64లో చర్య తీసుకోబడుతుందనికూడా మంత్రి తెలియచేశారు.

సహకారోద్యమాన్ని వ్యతిరేకిస్తున్న మంత్రుల సంఖ్య

లోకసభలో యస్. కె. డే వివరణ

న్యూఢిల్లీ, మార్చి 5 (పి టి ఐ.)

సహకారోద్యమాన్ని వ్యతిరేకిస్తున్న మంత్రుల సంఖ్య వివిధ రాష్ట్రాలలో ముగ్గురికి పైగా ఉన్నట్టు ఇటీవల అందిన సమాచారం బట్టి తెలుస్తున్నదని కేంద్ర సహకార శాఖ మంత్రి శ్రీ యస్. కె డే నేడు లోకసభలో చెప్పారు.

సహకారోద్యమాన్ని వ్యతిరేకిస్తున్న ఆ ముగ్గురు మంత్రుల పేర్లు చెల్లడించవలసినదిగా శ్రీ మహావీర్ త్యాగి అడిగిన ప్రశ్నకు సమాధాన మిస్తూ అయన పై విధంగా అన్నారు. శ్రీ డే ఇంకా ఇలా అన్నారు.

మంత్రుల పేరు చేసు పేర్కొనవలసిన అవసరంలేదు. కాని మంత్రిత్వ శాఖకు (సహకారం)దు అందిన శాఖా సమాచారం బట్టి, మంత్రుల సంఖ్య మూడింటికి పైగా ఉంది అని ఆయన అన్నారు.

సహకారోద్యమంలో ఉన్నత పదవు అధిష్ఠించి ఉన్న మంత్రులనే కాకుండా అధికారులకు సైతం అవసరమండి పైచేలగించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయనిచెప్పారు. ప్రయత్నాలు చేస్తూనే ఉన్నామని. ఈ సందర్భంలో రాష్ట్ర ముఖ్యమంత్రులు సహకారాన్ని అభ్యర్థించడం జరిగిందని అన్నారు. ముఖ్యమంత్రుల నుండి తనకు హామీ అందినదని, వారే స్వయంగా ప్రయత్నాలు చేస్తున్నారనీ, శ్రీ డే తెలిపారు.

కమ్యూనిస్టు పార్టీ రాష్ట్రమండలి సమావేశాలు

హైదరాబాద్, మార్చి 5

కమ్యూనిస్టుపార్టీ మండలి సమావేశాలు నిన్న ఇక్కడ ప్రారంభమైనాయి. శ్రీయుతులు గోవిందరావు(ఎం ఎల్.ఏ.) అదివారాయణరెడ్డి (ఎం ఎల్.ఏ.) బి. వెంకటేశ్వరరావు ప్రిసీడియం సభ్యులుగ ఎన్నుకోబడారు.

దూరప్రాచ్య దేశాలలో పారిశ్రామికాభివృద్ధికి ఇతోధిక కృషి అవసరం

సమితి సంఘం సమావేశంలో ఫిలిప్పైన్స్ ప్రెసిడెంట్ ఉద్బోధ

మనిలా మార్చి 5

దూరప్రాచ్య దేశాలలో వ్యవసాయాభివృద్ధితోపాటు పారిశ్రామిక రంగంలోకూడా ఇతోధిక కృషి చేయడం అవసరమని ఫిలిప్పైన్స్ ప్రెసిడెంట్ డియోస్ దాదోమాకా పాగర్ సమితి ఆసియా దూరప్రాచ్య దేశాల ఆర్థిక వ్యవహారాల సంఘం ప్రారంభ సమావేశంలో మాట్లాడుతూ ఉద్ఘాటించారు పారిశ్రామికరంగం అభివృద్ధిచెందినప్పుడే జీవన స్థాయిని పెంచడం సాధ్యం కాగలదని కూడా ఆయన అన్నారు.

...వేలకొలదీ బ్యాటరీలను సమకూర్చుచూ మాతృభూమికోసం ధైర్య సాహసాలతో పోరాడుచున్న మన వీర సైనికులకు ఉత్తర ప్రత్యుత్తర వార్తలు నడుపుచున్నాము. అశాంతి కాలమందు ఎస్ట్రెలా బ్యాటరీలను పొందుటలో మీకు కొంచెం ఇబ్బంది కలిగినయెడల ..చయించి కొద్ది కాలం సహించండి...మరల త్వరలోనే ఇంతకు ముందువలె మిమ్ములను సంతుష్టి పరుస్తాము.

ఎస్ట్రెలా బ్యాటరీస్ లిమిటెడ్,

జాతీయ రక్షణ బాండ్లు కొనండి

BR. G. 19 FBL

"చక్కెరపై తిరిగి కంట్రోల్ విధించే ప్రసక్తి లేదు"

లోక్‌సభలో కేంద్ర ఆహార డిప్యూటీ మంత్రి శ్రీ థామస్ వెల్లడి

న్యూఢిల్లీ మార్చి 5 (పి టి ఐ)

చక్కెరపై తిరిగి కంట్రోళ్లను విధించాలన్న ప్రతిపాదనను కేంద్ర ఆహార వ్యవసాయ డిప్యూటిమంత్రి శ్రీ ఎ యం థామస్ నేడు లోక్‌సభలో స్పష్టం చేశారు.

అయితే నిర్మయచార్ల ప్రయోజనాల దృష్ట్యా అవసరమయ్యే పక్షంలో ప్రభుత్వం కంట్రోళ్లను విధించ వచ్చునని అన్నారు.

దేశంలో చక్కెర ధరలు హెచ్చుస్థాయిలో ఉన్నందున, తిరిగి కంట్రోళ్లను విధించేందుకు ప్రభుత్వం ఏమైనా ప్రయత్నాలను చేస్తున్నదా అని సభ్యుడు శ్రీ ఆర్. రామనాథన్ చెట్టియార్ అడిగిన ప్రశ్నకు డిప్యూటీ మంత్రి సమాధానమిస్తూ పై విధమైన పద్ధతి మీద చక్కెర సరఫరాను ప్రభుత్వం క్రమబద్ధంగా నిర్వహిస్తున్నదని తెలిపిందనీ క్రింద వర్తకులు తమ వద్దనున్న నిల్వల వివరాలను ప్రకటించాలనీ, ఆహార మంత్రిత్వశాఖ నిర్ణయించిన మేరకు మాత్రమే లాభాలు రేటును వారు వసూలు చేయాలనీ అన్నారు.

[కంట్రోళ్ళను అమలు చర్యలకానికి ఇది సమయం కాదనీ, బడ్జెట్ ప్రతిపాదనలను ప్రకటించిన తరువాత పంచదార ధరలుకొంతవరకూ తగ్గినవనీ అన్నారు

ఎకౌంట్ సంకటంలో కొంత తగ్గింపు ఉంటుందన్న భావంతో చక్కెర ఉత్పత్తి చార్లు కొంత నిల్వలను జారాయని, కాని ఆ నిల్వలు ఇప్పుడు క్రమంగా పైటకు వస్తున్నాయని అన్నారు

ముందుగా పార్లమెంటరీ పెళ్ళిటరీ శ్రీ అన్నాసాహెబ్ షిండే సభ్యుడు శ్రీ వెళ్ళచాంద్ రాయ్‌కు జవాబిస్తూ ఈ సంవత్సరం ఫిబ్రవరి 22 నాటికి ఫ్యాక్టరీలలో 16.5 లక్షల టన్నుల పంచదార నిల్వలు ఉన్నాయని అన్నారు

దేశపు వంటకాలు యింకా పూర్తి కానందున ఈ సంవత్సరం ఎంత చక్కెర ఉత్పత్తి అయిందీ అంచనా కట్టడం కష్టం అని అన్నారు

1961-61 లో 25.8 లక్షల టన్నుల చక్కెర వినియోగం అయిందని 1962-63 లో కూడా ఈ మాదిరిగా పెరుగుదల కాగలదని అన్నారు.

1963 లో పంచదార ఎగుమతుల అవకాశాన్ని గురించి చెపుతూ 4.5 లక్షల టన్నుల చక్కెర ఎగుమతి కావచ్చునని అన్నారు.

సభ్యుల ప్రశ్నలకు డిప్యూటిమంత్రి శ్రీ థామస్ సమాధానమిస్తూ, మూడవ ప్రణాళిక కాలంలో 25.5 లక్షల టన్నుల చక్కెర ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించామని అన్నారు. ఇదివరకే పైన చెప్పినట్లు మంజూరుచేయడం జరిగిందని అన్నారు.

ఉత్పత్తి కర్మాగారాల్ని మొత్తంమీద పెంచేవిషయాన్ని గురించి పరిశీలిస్తున్నామని అన్నారు

శ్రీ సింధే మాట్లాడుతూ చక్కెర ఉత్పత్తిని పెంచేందుకై చర్యలను గైకొంటున్నామని యత్నాలు సగటు పంటను అధికంచేసేందుకై ప్యాకేజీ ప్రోగ్రాం పరిధిలో కొన్ని పథకాలను యు పి బీహార్, ఇతర ఉత్తర ఇండియా రాష్ట్రాలలోనం దూపాదించడం జరిగిందని అన్నారు

ఈనాడు చెరకుపంట పుష్కలత తగ్గడానికి కారణం వాతావరణ పరిస్థితులేనని శ్రీ సింధే అన్నారు.

శ్రీ చవాన్ వైమానిక దళ కేంద్రం సందర్శన

ఆగ్రా మార్చి 5

భారత రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్ ఈ వేళ ఆగ్రాలోని వైమానిక దళ కేంద్రాన్ని సందర్శించారు ఆయన వెంట వైమానికదళ సిబ్బంది అధిపతి ఎయిర్ మార్షల్ పి ఎస్ ఇంజనీర్ ఉన్నారు వారికి ఆపరేషనల్ కమాండర్ ఎయిర్ వైస్ మార్షల్ ఇ డబ్ల్యు పింటో వైమానిక కమాండింగ్ ఆఫీసరు గ్రూప్ కెప్టెన్ వి వి మారాథే స్వాగతం చెప్పారు

రక్షణమంత్రి ఈ కేంద్రంలోని వివిధ విభాగాలను సందర్శించారు గాలి గుమ్మటాలలో ఎగరడంలో శిక్షణ ఇచ్చే పాఠశాలలో శిక్షణ పొందిన వారు బోధకులు కలిసి ప్రదర్శించిన ఒక ప్రదర్శనను శ్రీ చవాన్ తిలకించారు ఈ పాఠశాలలో శిక్షణ పూర్తిచేసుకొన్న వారికి రక్షణ మంత్రి శిక్షణ పూర్తి అయినట్లు తెలిపే పత్రాలు ఇచ్చారు ఈ కేంద్రంలోని మొత్తం నిర్వహణలో జరిగిన ఒక సమావేశంలో ప్రసంగిస్తూ రక్షణమంత్రి ఈ అత్యవసర పరిస్థితి మరికొంత కాలం ఉండగలదనీ మనవారిపాలకులకు యేర్పడిన ప్రమాదాన్ని ఎదుర్కోవాలనీ సన్నిరం కావడం మున్నందు ప్రతి పౌరుడు అందుకు ముఖ్యంగా రక్షణ శాఖలకు చెందిన ప్రతివ్యక్తి తన విధ్యుక్త ధర్మంగా భావించాలనీ అన్నారు

ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ నుండి కమూనిస్ట్ సభ్యుని సస్పెన్షన్

లక్నో మార్చి 5 (పి టి ఐ)

ఉత్తర ప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటి స్పీకర్ శ్రీ హోతీలాల్ అగర్వాల్ ఉత్తర్వులను ధిక్కరించిన కారణంగా కమ్యూనిస్ట్ సభ్యుడు శ్రీ చంద్రజిత్ యాదవ్‌ను సమావేశం నుండి సస్పెండ్ చేసి బయటకు పంపివేశారు ఈ సస్పెన్షన్ నిన్న ఒక్కరోజుకు మాత్రమే వర్తిస్తుంది

ప్రసుతం లక్నోలో జరుగుతున్న పారిశ్రామిక ప్రదర్శనానికి, వైస్రాయ్ వ్యతిరేక ప్రదర్శనలూ సంబంధించిన తీర్మానాన్ని డిప్యూటిస్పీకర్ అనుమతించని అనంతరం కూడా శ్రీయాదవ్ అవిషయాన్నే ప్రస్తావించారు స్పీకరు కూర్చోపుమన్నా ఆయన కూర్చోలేదు శ్రీయాదవ్ సస్పెన్షన్ తీర్మానాన్ని జరిగేషన్ మంత్రి ప్రతిపాదించారు కాని శ్రీయాదవ్ సభనుండి వెళ్ళలేదు

మధ్యాహ్నం తిరిగి సమావేశమైనప్పుడు ఆయనను బయటకు పంపివేశారు

దీనికి నిరసనగా కమ్యూనిస్టులూ కొంత మంది ఇండిపెండెంట్ సభ్యులూ సభనుండి వాకౌట్ చేశారు

ఇటువంటి పరిస్థితులలోనే గత శనివారం వాడు ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ వేక్ రామ్ శర్మను వారం రోజుల పాటు సస్పెండ్ చేశారు ముఖ్యమంత్రి శ్రీ చంద్రభాను గుప్తా తీర్మానంపై ఈ సస్పెన్షన్‌ను నిన్నే రద్దు కిశారు.

స్వర్గీయ ప్రసాద్ అస్థికా పేటికలు పాట్నాకు తరలింపు

పాట్నా మార్చి 4 (పి టి ఐ)

స్వర్గీయ డాక్టర్ రాజేంద్రప్రసాద్ అస్థికలుంచిన పాలుగు పాత్రలను నేడు సదాకత్ ఆశ్రమంనుండి పాట్నా రైల్వేస్టేషన్‌కు ఊరేగింపుతో తీసుకొని వెళ్ళారు.

వారిద్వారా వారణాసి అయోధ్యా అలహాబాదులవద్ద గంగా సరయూ నదుల లోను త్రివేణి సంగమంలోను ఈ అస్థికలను నిమజ్జనం చేసే నిమిత్తం రైలులో తీసుకొన్నారు వెళుతూ.

నేటి సాయంత్రం 6 గంటలకు ఊరేగింపు బయలు దేరకముందు, ఆశ్రమ వాసులు, రాజేన్ బాబు కుటుంబ సభ్యులు వి పి. సి సి అధ్యక్షుడు పండిట్ రాజేంద్ర మిశ్ర పార్థనలు సలిపారు

పార్థనా సంతర, అస్థికలుంచిన పాత్రలపై బీహార్ ముఖ్యమంత్రి శ్రీ విదోదానందఝా ఆర్థిక మంత్రి శ్రీ వి పి పటేల్ డిప్యూటిమంత్రి శ్రీ ముంగేరిలాల్ వి. పి సి సి అధ్యక్షుడు పండిట్ రాజేంద్రమిశ్ర భారత యువజన సమాజ్ ఉపాధ్యక్షుడు శ్రీ జె యన్ గౌ రాష్ట్రమంత్రులు రాజేన్ బాబు కుటుంబ సభ్యులు పుష్పాలను జల్లిపూలదండలను ఉంచారు

వర్ధమాన దేశాలలో తక్షువ వ్యవసాయోత్పత్తి

ఆసియా, దూరప్రాచ్య ఆర్థిక వ్యవహారాల సంఘం నివేదిక వెల్లడి

ఐక్యరాజ్యసమితి, మార్చి 4 (రాయిటర్)

ఆసియా, దూర ప్రాచ్యంలోని వర్ధమాన దేశాలలో పారిశ్రామిక ఉత్పత్తి సాలీనా 9 శాతం అభివృద్ధి చెందుతుండగా, వ్యవసాయోత్పత్తి 2.8 శాతం మాత్రమే అభివృద్ధి చెందుతున్నదని 1972వ సంవత్సరానికి సంబంధించిన ఆర్థిక వ్యవహారాల సర్వేని వేదికలో ఐక్యరాజ్యసమితి ఆసియా, దూర ప్రాచ్య ఆర్థిక వ్యవహారాల సంఘం కార్యాలయం ప్రకటించింది.

భక్తిమార్గం ద్వారా ఈశ్వర సాన్నిధ్య ప్రాప్తి

యాదగిరి సాహిత్యసభలో శ్రీ దివాకర్ల వెంకటావధాని ఉద్బోధ

యాదగిరి మార్చి 5 (మా విలేఖరి)

జ్ఞాన, కర్మ భక్తి మార్గాలద్వారా మోక్షాన్ని సాధించవచ్చునని అయితే పై మూడింటిలో ఒక్క భక్తి మార్గమే మనకు ఆచరణయోగ్యముగా నున్నదని శ్రీ దివాకర్ల వెంకటావధాని పేర్కొనగా 28 వ తేదీ సాయంత్రం శ్రీ యాదగిరి లక్ష్మీ నృసింహస్వామి వారి బ్రహ్మోత్సవముల సందర్భంగా జరిగిన సాహిత్యసభలో అన్నారు.

ఈ సమావేశానికి శ్రీ బుధ్యాల మ బ్రహ్మణ్యశాస్త్రి అధ్యక్షత వహించారు

పుష్కరిణీ వీధిలో నిర్మించబడ్డ సభా మండపంలో ఈ సమావేశాలను శ్రీపురుషోత్తమ రెడ్డి ప్రారంభించారు

వారు తమ ప్రారంభోపన్యాసంలో దేవస్థాన నిర్వాహక కమిటీ వారు దేశ అత్యయిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని ఈసంవత్సరంఉత్సవాలు లేవని పండితులకే ఈకార్యక్రమాలు ఏర్పాటు చేయటం జరిగిందనీ ఇదువల్ల సముఖుల ఉపన్యాసాలకు తగినంత సమయం లభ్యం కావటమే కాక శ్రోతలకు కూడా విపులంగా విని ఆనందించే అవకాశం కల్గుతున్నదనీ కాము శాస్త్రి అన్నారు

శ్రీ మరింగంటి శ్రీ రంగాచార్యులు సికాకాంకాగ సంస్కృత కళాశాల అధ్యాపకులు) "దర్శనములు" గురించి ప్రసంగిస్తూ వేటి వైజ్ఞానికులు ప్రకృతిలోనే పర్యవసించలదని దానిని నిరూపించి చివరకు సాధించతగిన శక్తిని సాధించలేక పోయారని ఇటికశక్తిని పూర్వకాలపు మహర్షులు సాధించియున్నారనీ వారి వారి భావములనుసరించి ప్రకారములోకి వచ్చిన సిద్ధాంతములే "దర్శనము"లని కామకరణము చేసినారు ఇవి పట్ట దర్శనములు (న్యాయ వైశేషిక యోగ పాశుపత మీమాంసలని) ఈ ఆరింటిలో వైశేషిక దర్శనము సర్వశాస్త్రోపకారకమనీయు ఇది యథార్థ విషయాలను తర్కము ద్వారా నిర్ణయించునదనీయు ప్రత్యక్ష అనుమాన శబ్దములచే ప్రమాణాతీత వస్తువును గ్రహింపతగలుగు పనిని ఆదేశము కావున వేదాంత విద్యోపకారకము తర్కమన్నారు

పరమాణువుల సంయోగముద్వారా కనుగొన్నవారు వైశేషికులు పరమాణువుల శక్తిని కనుగొన్నందునవే వైశేషికులని వ్యవహరించబడుచున్నారు. దర్శనము అన్నియు ఈ శాస్త్రమునే ఊతగా గొనినవనియు ఈశ్వర ఆస్తిక్యమును నిర్ణయించి వారనియు ఇదియే సిద్ధాంతమని శ్రీ రంగాచార్యులన్నారు

ఆ తర్వాత శ్రీ లంకా సీతారామ శాస్త్రి శ్రీమద్రామాయణము సందర్భ ముఖ్యవిషయాలను గూర్చి ప్రసంగిస్తూ, కృష్ణావతారము కంటె రామావతారం విశిష్టత కలదని శ్రీరామచంద్రునిలో చాలా విశేషము లున్నవనియు శ్రీ కృష్ణుడు భగవంతునిగా అవతరించి దుష్ట సంహారము కావించినప్పటికీ రామాయణ కావ్యమే ఆదర్శవంతమైనదనీ రామాయణ కావ్యమే మానవ ధర్మములు నిర్వర్తిస్తూ ధర్మ పరిపాలన కావించినవాడు రాజ్య భాగ్యమును కంటె అరణ్యములో సంచరించి ఆటవికుల మధ్య స్నేహపూర్వకంగా సంచరిస్తూ దుష్టులను ధర్మ ప్రవర్తకులుగాచేసి వారిలో ధర్మ ప్రవృత్తిని కావించిన మహనీయుడు ధర్మమును వ్యతిరేకించిన ఖర, దూషణ రావణాదుల సంహరించినవాడు ధర్మ సంస్థాపన కొరకు మానవుడుగా అవతరించి మానవుల ధర్మాలను చూపి, ఆచరించిన మహనీయుడే రాముడని మనకు కావలసిన విధులన్నీ రామాయణంలో కనిపిస్తాయనీ అందరికి రామావతారం ఆదర్శప్రాయ మన్నారు.

శ్రీ వంగీపురం రామ మనుజాచార్యులు (వేదాంతవర్తిని సంస్కృత కళాశాల అధ్యాపకులు) "ఉత్తర మీమాంసను సమర్థిస్తూ పూర్వమీమాంస కంటె ఉత్తర మీమాంస శ్రేష్ఠమనియు దీనియందు యజ్ఞయాగాదులు ఆచార, ప్రాయశ్చిత్త కర్మకాండలతో నిండి యున్నదని కనుకనే పూర్వమీమాంస కంటె బ్రహ్మ జిజ్ఞాస రూపముగా బోధయనాది సూత్రకారులు బ్రహ్మ సూత్రములలో ఆధ్యాత్మిక తత్త్వమును చక్కగా విమర్శించి యున్నారన్నారు

శ్రీ కోకం-రంగాచార్యులు "విధి పణశరణాగతి" అను అంశముపై ప్రసంగిస్తూ భగవల్లక్షణములచే భగవత్స్వరూప రూపమును పొందవచ్చును మానవుడు సంసారకూపంలో పడి పతితుడగుచున్నాడు భగవదుపాసన విధులు ధర్మములు అవలంబించి ఈ పుణ్యాన్ని సరికంమంది విముక్తిని పొందవచ్చు శ్రీరాముడు శరణాగతిని శాస్త్రీయముగా ఆచరించి లక్ష్మణ, సీత హనుమంతులచే ఆచరింపజేసినాడు ఈశరణాగతి తక్కిన మార్గములకన్నా భగవత్ప్రాప్తికి చేరుటలో సులభమైన మార్గమనియు భగవంతుని హృదయం ప్రదేశమునందు కండూత, కపోతక సంవాదములను దృష్టాంతముగా గొని విభీషణుడు దుష్టుడగు రావణుని బంధు మిత్ర కళత్రాదుల సహితం విడవాడి శ్రీ రాముని ఆశ్రయించియే స్వస్థ చిత్తుడైనాడు అందరూ సర్వదా భగవత్ శరణాగతిని అవలంబించి తరించవలసినదిగా కోరారు.

శ్రీ కృష్ణాచార్యవర్ తేట్కర్ హిందీలో ప్రసంగిస్తూ "వేదాంతమనిగా నేమి? అంతమంటేమి? అని ప్రశ్నించుకొని తర్కించుకొని వేద ప్రశస్త్యమును వివరించి తర్వాత "అంత" శబ్దమును వివరించిరి. వేద అధ్యయనము-అందలి ధర్మాచరణ అని విధ్యుక్త మెయున్నను "అంతము" అనగా నిశ్చయమని అదియే సిద్ధాంత మన్నారు. వేదైశ్చ సర్వైరహమేవ వేద్యః" అన్నట్లు వేదవతిపాద్యుడు భగవానుడేయని వేదములచేత ప్రత్యక్షమాత్రములచేత యుక్తులచేత శాస్త్రములచేతను నిర్ణయించబడిన విషయ సమేతుడున ఋషులు, యోగులు ఆచార్యులు మతప్రవక్త లందరూ నిర్ణయించి అనుష్ఠించుచున్నారు కావున వేదాంతమును సర్వదా మతభేదములు లేక ఆచరించుటయే ముఖ్యమన్నారు

శ్రీ దివాకర్ల వెంకటావధాని తమ ప్రసంగంలో ఇలా అన్నారు: మానవులకూ జంతువులకూ వున్న వ్యత్యాసం మానవునిలో జ్ఞానం వుండుటకు. ఇట్టి జ్ఞానాన్ని మోక్షసాధన కొరకు వినియోగించుకోవాలి మన పూర్వులు మూడు రకాలుగా మోక్ష మార్గాలను అనువరించారు జ్ఞాన, కర్మ, భక్తి మార్గాలలో. భక్తిమార్గ మొక్కటే నేటి మానవులకి ఆచరణీయంగావుంది మోక్షం సంపాదించటానికి భక్తిమార్గం పూల పజ్జ వంటిది మకరందం గోర్చి పట్టుగా భక్తిమార్గంద్వారా మోక్షాన్ని సాధించవచ్చు "యా ప్రీతి రవివేకానాం విషయేషు అనపాయినీ" అన్నట్లు అవివేకులకు భగవానునియందు ప్రేమను చూపటం తెలియదు భక్తి మూడు రకాలుగా వుంది సాత్త్విక, రాజస తామసం. సాత్త్వికం భక్తి సాత్త్వికమైనది భగవంతుడు ప్రత్యక్షమై "ఏవంవిధా శక్యోహం మాం యథా దృశ్యసే" అన్నట్లు ఆమాధవుడు భక్తితో పూజించే ప్రతి వారికి ప్రియుడే సంతులిత మానవాళికి భక్తి యొక్కటే శాంతిదాయకమూ, మోక్షదాయకము అని వారన్నారు

దేశం నలుమూలలనుండి వేలాది జనం ఈ బ్రహ్మోత్సవాలను చూడటానికి వచ్చారు. 4 5 తేదీలలో భక్తులు అత్యధికంగా వస్తారని అందుకు తగిన ఏర్పాట్లు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ స్వయంగా పరిశీలిస్తున్నారు. 5వ, తేదీన రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖల మంత్రిణి శ్రీమతి సదాలక్ష్మి స్వామి వారి రథోత్సవాన్ని తిలకించటానికి వస్తున్నారు ప్రజాశాంతి మంత్రి శ్రీ యం చెన్నారెడ్డి ప్రాంతీయ సంఘాధ్యక్షులు శ్రీ టి హయగ్రీవాచార్య, రెవిన్యూ మంత్రి శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి మాజీ ఉప ముఖ్యమంత్రి శ్రీ కె వి రంగారెడ్డి మాజీ గవర్నరు శ్రీ బూరుగుల రామకృష్ణారావు ప్రభృతులు విచ్చేయ మన్నారని తెలుస్తున్నది

మాస్కోకు లావోస్ రాజు రాక

మాస్కో మార్చి 4

లావోస్ పలాస్ వర్గపు వేడు వార్షికోత్సవం ఇక్కడికి వచ్చారు ఆయన ఇక్కడినుండి పెకింగ్ వెళతారు

రాజేంద్రప్రసాద్ మృతిపట్ల సంతాపాలు

బీబీనగర్

బీబీనగర్, మార్చి 5

మాజీరాష్ట్రపతియగు శ్రీ రాజేంద్రప్రసాదు మృతి వెంటనే తెలియగానే బీబీనగర్ గ్రామ పంచాయతీ సభ్యులు సంతాప సభ జరిపారు

సిరిసిల్ల

సిరిసిల్ల, మార్చి 5

భారత రిపబ్లిక్ తొలి అధ్యక్షుడగు శ్రీ రాజేంద్రప్రసాద్ వ్యక్తియులైనందున ఆదివు లింగయ్య బీడీ ఫ్యాక్టరీ యజమానులు, కార్మికులు సంతాపం వెలిబుచ్చు ఒక రోజు బీడీ ఫ్యాక్టరీ మూసివేశారు [పి]

నల్లగొండలో సంతాప సభ

డాక్టర్ రాజేంద్రప్రసాద్ మృతిపట్ల సంతాప సూచకంగా నగర మంతటా హరాళ్ళు జరుపబడింది అన్ని పాఠశాలలు విద్యాసంస్థలు, కార్యాలయాలు మూసివేయబడినవి పాయంత్రం 4-గం గాంధిపార్కు నుండి ప్రజలంతా నల్లని బ్యాడ్జీ ధరించి ప్రసాద్ గారి చిత్రపటంతో మౌనంగా ఊరేగింపులో వెళ్లారు మళ్లీ గాంధీ పార్కులో చేరిన తర్వాత జిల్లా బాడ్మింటన్ మండలి అధ్యక్షులు శ్రీ కాడి పెట్టి వరసింహగుప్త అధ్యక్షతన జరిగిన సంతాప సభలో అధ్యక్షులు జి వెంకట నారాయణ సంతాప తీర్మానం ప్రతిపాదించారు శ్రీ పులిజాల రంగారావు ప్రసాద్ జీవిత విశేషములను తెలిపారు డాక్టర్ ప్రసాద్ ఆదర్శములు గురించి జిల్లా పరిషత్ అధ్యక్షులు జి యస్. రెడ్డి కె. రామకృష్ణారెడ్డి ఎ గులవ భ సభ్యులు శంకరరావు కే రామమూర్తి మహమ్మదు జానీ ఎ జ్ఞానరెడ్డి, కమలకుమారి కె. రాంరెడ్డి దోమవరం తయ్యబ్ బృందావన్ రామలింగారెడ్డి మొట్లా రావు. అధ్యక్షోపన్యాసం తర్వాత శాంతి మంత్రంతో సభ సమాప్తమైనది.

ఇండియాకు పశ్చిమ రాజ్యాల సహాయం

అనుకున్న ప్రకారం అందుతూనే ఉన్నదని శ్రీ చవాన్ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 5 (పి టి. ఐ.)

మన రక్షణ అవసరాలకై పశ్చిమ దేశాలు బాగ్దానం చేసినట్టుగా వారినుండి సహాయం మనకు వస్తూనే ఉన్నదని రక్షణ మంత్రి శ్రీ వై. బి చవాన్ నేడు రాజ్యసభలో తెలిపారు.

సహాయం విషయమై పశ్చిమదేశాలు అధిక ప్రసంగం చేస్తున్నాయేగాని, మనం కోరిన వస్తువులను మాత్రం సరఫరా చేయటం లేదని కేంద్రపాలిత మండలి అధ్యక్షుడు చేసిన ప్రకటన పట్ల ప్రభుత్వం దృష్టికి వచ్చినదా అని శ్రీ భూపేష్ గుప్తా అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ రక్షణమంత్రి పై విధంగా అన్నారు

ఇండియాలో విమానాశ్రయాల నిర్మాణం పూర్తి అయిన తర్వాత పశ్చిమ రాజ్యాలు తమ విమానాలు పై అట్టుముస్తున్నగు వాటితో ఇండియాకు వచ్చి మనకు రక్షణగా ఉండగలవని అమెరికన్ పత్రికలలో చేసిన ఉపన్యాసం విషయమై కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ నికేష్ ఘోష్ అడిగిన ప్రశ్నకు ప్రధాని నెహ్రూ సమాధానమిస్తూ "అది వాస్తవ విషయానికి సంబంధించి లేదని చెప్పారు"

సైనిక సహాయం విషయంలో జరుగుతున్న అభివృద్ధిపట్ల ప్రధాన మంత్రి అసంతృప్తి వ్యక్తపరిచినట్లు కామిగన్ వార్తాపత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నట్టు శ్రీ భూపేష్ గుప్త ప్రధాని దృష్టికి తీసికెళ్లగా, పత్రికలలో వెలువడుతున్న వార్తలను పూర్తిగా అసత్యమని" శ్రీ నెహ్రూ వర్ణించారు.

శతఘ్ని దళ అధికారి మేజర్ బ్రహ్మానంద సాహసగాథ

షేక్‌పూర్, మార్చి 5.

భారతదేశ సరిహద్దులపై పైజాబాదు చాడి చేసినప్పుడు వేపా అంతటా తీవ్రప్రతిఘటన జరిగింది భారత సైనికులు ఆధిపత్యం వీరోచిత పోరాటం జరిపి రక్తం చిందించారు. మనదేశ ఉత్తమ పంపత్రాయాలకు అనుగుణంగా అపూర్వ సాహసం ప్రదర్శించారు

పైజాబ్ ముష్కరులు మనభూభాగంపై దాడిజరిపిన సమయంలో తకాంగ్ ప్రాంతంలో బ్రిగెడిర్ హోషియార్ సింగ్ బ్రిగెడులో ఒక విభాగానికి కమాండర్ ఆఫీసరుగా ఉన్న మేజర్ బ్రహ్మ సింగ్ సమీపంలోతకాంగ్ చూచివచ్చిన సంగతిస్తూ ఉన్నాడు ఆయన పంజాబులోని రోహతక్ జిల్లాలోని ఖాప్రోడా గ్రామానికి చెందినవాడు

అత్యధిక సంఖ్య వచ్చిపడినప్పటికీ వారు మూడుజాలాలదాకా ముందుకు రాకుండా ప్రతిఘటించడం జరిగింది అందుకు కారణం ఇక్కడ సాయుధత్వం వహించిన మేజర్ సింగ్ అపూర్వ సాంకేతిక ప్రావీణ్యం ప్రదర్శించి ప్రస్తుతం ఇక్కడ ఉన్న శతఘ్నులను పైజాబ్ వారు ఆక్రమించుకోకానికి వీలుగాకుండా చేయగలగడమే.

అంతకాలం పైజాబ్ వారు ఆ చుట్టు ప్రక్కల దాక్కోవలసి వచ్చింది. వారు నక్కలొరియలలో దూరి కాలం గడిపారు అటు తర్వాత తన స్థావరాలపై పైజాబ్ ముష్కరులు పెద్ద పెట్టున దాడులు ప్రారంభించినప్పుడు మేజర్ సింగ్ సరిగ్గా గురిపెట్టి శతఘ్నులు భారీ ఎత్తున కాల్పడంలో శత్రుసైనికులలో చీకాకు అలజడి కలిగింది మేజర్ సింగ్ సహాయంతో మన సైనికులు నాలుగు పొర్లు పైజాబ్ వారి దాడులను విజయవంతంగా త్రిప్పికొట్టారు పైజాబ్ వారికి మన శతఘ్నులంటే గుండె జారుకు కలిగింది

ఆ మరుసాడు ఇతర సైనికులతో పాటు మేజర్ సింగ్ బృందానికికూడా అక్కడనుంచి ఉపసంహరించుకోవలసిందిగా ఆదేశాలు వెళ్ళాయి అలా వెనక్కువస్తూ ఉండగా మేజర్ సింగ్ బృందంపై శత్రువులు చాలదగ్గరనుంచి పెద్ద పెట్టున హఠాత్తుగా కాల్పులు సాగించారు అతని హఠాత్తు నిష్క్రమణం అంటుకొన్నది. అతనికి గాయాలు తగిలాయి అయినా లెక్కచేయక మేజర్ సింగ్ దగ్గర ఉన్న వజ్రగుర్రి ప్రోగుచేసి ఒకఇటు కట్ట శత్రుస్థావరం హార్బ్యభాగంపై దాడిజరపడానికిసన్నాహాలుచేశాడు. శత్రువులతో వీరోచితంగా పోరాడారు. అంతలో అమరోటుంకా మరోవైపు నుంచి అతనిపై తీవ్రమైన కాల్పులు జరిగాయి. అయినా ఇసేవి లెక్కచేయకుండా మేజర్ సింగ్ శత్రువులతో అసమాన ధైర్య సాహసాలు ప్రదర్శించి వీరోచితంగా పోరాడారు అలా పోరాడుతుండగా ఒక మరుతుపాకి నుంచి వచ్చిన ఒక గుండు తగిలి అతనికి చాలా బలమైన గాయం తగిలింది. ప్రాణం పోయేదాకా మేజర్ సింగ్ శత్రువులను ప్రతిఘటిస్తూ తన బట్టలోని పైనికులను ప్రోత్సహించి ముందుకు నడిపించాడు మేజర్ సింగ్ వీరగాథ పైనిక చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖింపదగినది.

ఎకరానికి 4500పౌనుల వేరుశనగ ఉత్పత్తి

కర్నూలు మార్చి 5

దోసకాయలపాడు గ్రామానికి చెందిన యెర్రగుంటపల్లి గ్రామ మిత్రుడు యం పాలుట్ల రెడ్డి ఒక యేకరం భూమిలో 4500 పౌండ్ల వేరుశనగ ఉత్పత్తి చేసినట్టు వెల్లడి అయినదని యీ జిల్లాలో యింత యెక్కువ వేరుశనగ ఉత్పత్తి కాలేదు బహుశా ఆంధ్రప్రదేశ్‌లో కూడ లేదని యిచ్చటి వ్యవసాయ అధికారులు తెలుపుచున్నారు.

"స్వతంత్ర ప్రతిపత్తిగల సంస్థల గురించికూడా పూర్తి సమాచారం"

మంత్రులువళకు అందచేయాలని స్పీకరు ఆదేశం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 5

స్వతంత్ర ప్రతిపత్తి గల సంస్థలకు సంబంధించిన ప్రశ్నలకు సైతం మంత్రులు పూర్తి జవాబులు యిచ్చగలగే స్థితిలో ఉండి, వాటి విషయాలను తెలియజేయగలరని భావిస్తున్నామని రాష్ట్ర అసెంబ్లీలో స్పీకరు శ్రీ బి. వి. మల్లారెడ్డి పేర్కొనారు

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ వి. విశ్వేశ్వరరావు లేవదీసిన "పాయింట్ ఆఫ్ ఆర్డర్" పై స్పీకరు పై విధంగా అన్నారు.

విద్యుత్శక్తి బోర్డు, రోడ్డురవాణా కార్పొరేషన్ వంటి కొన్ని సంస్థలకు సంబంధించి మంత్రులకు చిక్కు ప్రశ్నలు అడిగినప్పుడల్లా, అవిస్వతంత్ర అధికారాలుగల సంస్థలని, పరిపత్రాలు వాటి అవసరవసరాలు బాధ్యత వహించాలదన్న సమాధానాలను యిస్తూ తప్పించుకుంటున్నారని శ్రీ రావు అన్నారు.

[ఈ సంస్థలన్ని ప్రభుత్వ అధ్యక్షతన నడుస్తున్నవని వాటి వార్షిక నివేదికలు, అకౌంట్లు సభ ముందుంచాలని అన్నారు] వాటి సందర్భాలలో ప్రభుత్వం విధేయించిన విధానాలనే అవి అవలంబిస్తున్నాయని, అందువల్ల వాటికి సంబంధించి, ప్రశ్నలు అడిగిన అన్ని ప్రశ్నలకు పూర్తి సమాధానాలను యిచ్చాలిన బాధ్యత పరిపత్రాలపైనే ఉందని శ్రీ రావు అన్నారు.

స్పీకరు: వీటికి సంబంధించి అడిగిన ప్రశ్నలకు పూర్తి సమాధానాలను మంత్రులు యిచ్చడానికి సిద్ధంగా ఉండగలరని భావిస్తున్నాము.

గోలీగూడాలో క్రొత్త టెలిఫోన్ ఎక్స్‌చేంజి

మార్చి 8 న ప్రారంభోత్సవం

హైదరాబాదు, మార్చి 5

హైదరాబాదులో గోలీగూడాలో క్రొత్తగా ఏర్పాటు చేయబడిన టెలిఫోన్ ఎక్స్‌చేంజికి కేంద్ర రవాణా, కమ్యూనికేషన్ శాఖ మంత్రి శ్రీ జగ్‌జీవన్ రామ్ 1968 మార్చి 8 వ తేదీ సాయంత్రం 5 గంటలకు ప్రారంభోత్సవం జరుపుతారు.

పాకిస్తానీయులదాడిలోముగ్గురు భారతీయులకు గాయాలు

కలకత్తా మార్చి 5 (పి టి ఐ)

పశ్చిమ దినాజ్‌పూర్ జిల్లా బాలురీఘాట్ పోలీస్ స్టేషన్ అజమాయషీలోగల మాచిగ్రామ్ గ్రామంలోని ఒక భారతీయుని ఇంటిపై మారణాయధాలతో పాకిస్తానీయులు 50మంది గత ఆదివారం నాడు దాడి చేసినట్టు ఇక్కడకు చేరిన అధికార వార్తలవల్ల తెలుస్తున్నది.

అయింటి తలుపులు పగులగొట్టి పాకిస్తాను అంతా దోచుకున్నారు గ్రామగస్తీ దళం ప్రతిఘటించింది ఈ సంఘర్షణలో ముగ్గురు భారతీయులు గాయ పడారు

పాకిస్తాన్ సరిహద్దులలోకి వారు పలాయనం చిత్తగించారు.

ఇంజనీర్ల అసోసియేషన్ కార్యవర్గ ఎన్నికలు

అధ్యక్షునిగా శ్రీయన్ సుబ్బారావు ఎన్నిక

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు మార్చి 4

ఆంధ్రప్రదేశ్ ఇంజనీర్ల అసోసియేషన్ [పి డబ్ల్యూ-డి] అధ్యక్షులుగా (1968-64)సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ యన్ సుబ్బారావు ఎన్నికైనారు

నిన్న ఇక్కడ సమావేశమైన అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో ఈ క్రిందివారు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు

శ్రీయుతులు కె. ఆర్. మూర్తి డిప్యూటీ అధ్యక్షులు పి రామయ్య కార్యదర్శి శ్రీయుతులు కె సీతారావు వి జి కె గోఖలే-కార్యదర్శులు. శ్రీ ఆర్. యస్. యన్. మూర్తి-కోశాధికారి.

లైఫ్ ఇన్‌స్యూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

రష్యా, చైనాల మధ్య సాయుధ సంఘర్షణ జరగక పోవచ్చు

అమెరికన్ పత్రికతో ఇంటర్‌వ్యూలో ప్రధాని నెహ్రూ ప్రకటన

వాషింగ్‌టన్, మార్చి 5 (రాయిటర్)

సోవియట్ యూనియన్, చైనాల మధ్య ఏర్పడిన విభేదాలు సైనిక సంఘర్షణ జరిగేవరకు వెడతాయని తాము భావించడం లేదని ప్రధాని నెహ్రూ నిన్న ఇక్కడ ప్రచురించబడిన ఒక ఇంటర్‌వ్యూలో అన్నారు.

కాని కమ్యూనిస్టు దేశాలను ఒక చోటికి చేర్చే శక్తులకన్న వారిని విడదీయడానికి తోడ్పడే శక్తులే ఎక్కువ బలంగా ఉన్నాయని ఆయన విశ్వాసాన్ని ప్రకటించారు.

"వాషింగ్‌టన్ పోస్ట్" ప్రధాన కార్యనిర్వాహక చామర్స్ బాల్డ్‌విన్‌కు ఇచ్చిన ఇంటర్‌వ్యూలో ప్రధాని పై అభిప్రాయాలు వెలిబుచ్చారు

భారత సరిహద్దు ప్రాంతాలపై చైనా దాడిని పురస్కరించుకొని ఇతర భారతీయ అధికారులతోకూడా తమకు వాషింగ్‌టన్ వర్గాలలో ఉన్నటువంటి తీవ్ర సైనిక వ్యతిరేక భావం కనవచ్చునదని ఆయన వ్రాశాడు.

ప్రధాని నెహ్రూ మరీఅంత తీవ్రంగా మాట్లాడలేదు కానీఅయితే రష్యా కంటె చైనా అత్యధికవ్యతిరేకతయందే వెనుకంది ఉన్నదన్న కారణంపై చైనా ప్రవర్తనకు వంకాయిపీ చెప్పే దశనుండి ఆయన తప్పనిసరిగా ముందుకు జరిగారు అని ఆయన వ్రాశారు

ప్రధాని ఇలా అన్నారట: కామే కర్వత్వమన్న పూర్వపు చైనీస్ ధోరణికి వారు తిరిగి వెడుతుండటం మేము చూస్తున్నాము అది కాస్త్యని సరిగా కాంక్షే కాలాని ఏమిలేదు, అయితే ఇతర దేశాలపై పెత్తనం చూపించడానికే వారు యత్నిస్తూండవచ్చు ఎందుకంటే వారు ఎల్లప్పుడూ ఇతర దేశాలను నీచంగా చూస్తూవచ్చారు.

చైనా అణ్వస్త్రం

చైనా ప్రథమ అణ్వస్త్రాన్ని పరీక్షించి దేశాలను భయపెట్టవచ్చు నని చాలకొంత ప్రాముఖ్యం ఉండవచ్చునని, అయితే సైనికంగా పరిస్థితిలో పెద్దమార్పేమీ రాదని ప్రధాని అన్నారు.

అణ్వస్త్రాలు తయారు చేయడానికి చైనాకన్న ఇండియాకే ఎక్కువ ప్రాతి పదిక ఉన్నదని నిపుణులు తమకు తెలిపారని, అయినప్పటికీ అణ్వస్త్రాలు "తయారు చేయలేమని మేము ఇదివరకే స్పష్టంచేశామని" ప్రధాని అన్నారు.

అమెరికా సహాయం

సరిహద్దు పోరాటంలో సహాయం కోసం ఇండియా చేసిన విజ్ఞప్తి పై అమెరికా క్రమగతిని సహాయం అందజేసినదని ప్రారంభదశలో అధికారులే ఉన్నదని అయితే భారతీయులు సహాయం చేయడానికి కాలయాపనతో కూడుకొన్న పద్ధతులు అవలంబించారని ఆయన అసంతృప్తిని ప్రకటించారు.

చైనా భారీయెత్తున మళ్ళీ దాడి జరిపినట్లయితే దానిని వెంటనే ఎదుర్కొనవలసివుంటుందని అలా చేయగలగడానికి కేటకమార్గం భారత వైమానిక దళాన్ని అందుకు సిద్ధపరచడమేనని శ్రీ నెహ్రూ అన్నట్లు అవిలేఖరి వ్రాశాడు

విదేశ సహాయం అంటే అమెరికా బ్రిటన్ లనుండి సహాయం తీసుకోవడమంటే వారికి దేశంలో సానుభూతులు ఇవ్వవలసిఉంటుందని అంతేకాక ఎవరో వచ్చి మనను కాపాడుతారు మనం నన్నాహాలు తీసుకోవలసిన అవసరం లేదన్న మూఢనమ్మకం ప్రజలలో కలగడంకూడా మంచిదికాదని ఆయన అన్నారు.

కాంగోలో సమితి దళాల తగ్గింపు

ఈనెలాఖరులోగా 7 వేలమంది సైనికుల ఉపసంహరణ

ఐక్యరాజ్య సమితి మార్చి 5 (రాయిటర్)

ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి సూచించిన విధంగా కాంగోలో సమితి దళాల తగ్గింపు టునీషియా సైనిక దళాల ఉపసంహరణతో ప్రారంభమైనదని సమితి ప్రతినిధిన్న చెప్పారు

కాంగో లెక్కల ప్రకారం 9వ వేలకు కొంచెం ఎక్కువగా ఉన్న సమితిదళాలు ఈ నెలాఖరు 7వ వేలకు తగ్గవోగలదని ఆ ప్రతినిధి పేర్కొన్నారు.

పరిశీలనానిమిత్తం దిక్కి చెందినమనుగారు 000 మంది మినహా తక్కిన భారత దళాలు రెండు నెలలలో త్వరలో స్వదేశానికి తిరిగి పోవున్నవని ఆ ప్రతినిధి తెలిపారు

మలయా ఇండోనేషియా దళాలను కూడా త్వరలో తగ్గిస్తారని ఆయన పేర్కొన్నారు.

మహబూబ్‌నగర్‌లో కళాశాల స్థాపన ప్రతిపాదనకు స్వస్తి

కౌన్సిల్‌లో విద్యామంత్రి ప్రకటన

(ఆంధ్ర భూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 5

విద్యారంగం సమస్యలు ఉపాధ్యాయుల సమస్యలు కొత్త పాఠశాలలు, కాలేజీల స్థాపనగురించి నేడు శాసన మండలి ప్రశ్నోత్తరాల సమయంలో ప్రముఖంగా ప్రస్తావించడం జరిగింది.

నేటికార్యక్రమంలో చేర్చిన మొత్తం 14 ప్రశ్నలలో 12 ప్రశ్నలు విద్యారంగం సమస్యలకు సంబంధించి ఉన్నాయి.

ఒక్కొక్క కళాశాలలో వెయ్యి మంది విద్యార్థులను గరిష్ఠ సంఖ్యగా యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నిర్ణయించిందని విద్యా శాఖ మంత్రి శ్రీ పి. వి. జి. రాజు శ్రీ ఎస్. రామకృష్ణయ్యకు తెలిపారు.

అయితే కనీస సంఖ్యను నిర్ణయించలేదని ఆయన పేర్కొన్నారు. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ పై విధంగా విద్యా సంస్థలకు అదేశాలు యిచ్చిందని శ్రీ రాజు తెలియచేశారు

అన్నికళాశాలలు ఈ ఆదేశాలను తుచ తప్పకుండా అనుసరిస్తున్నవా అని ప్రశ్నించగా, అనుసరిస్తున్నవని విద్యా శాఖ మంత్రి జవాబు చెప్పారు.

మహబూబ్‌నగర్ కళాశాల

మహబూబ్‌నగర్‌లో కళాశాల స్థాపించాలన్న విజ్ఞప్తిని ప్రభుత్వం పరిశీలించింది. అయితే ఆ విషయాన్ని పరిశీలించాలని నిశ్చయించిందని శ్రీ పి. వి. రామారావుగారికి విద్యా శాఖ మంత్రి చెప్పారు

ప్రాథమిక, సెకండరీ స్కూళ్ళ టీచర్లకు బదిలీలు, యిచ్చామన్న ప్రశ్నకు సమాధానంగా శ్రీ రాజు చెప్పారు.

ప్రీ-యూనివర్సిటీ, హయ్యర్ సెకండరీ కోర్సులను రద్దుచేసి, మెకటవలె ఇంటర్మీడియెట్ కోర్సును తిరిగి ప్రవేశపెట్టే ప్రతిపాదన ఏదైనా కలదా అని శ్రీగురవారెడ్డి ప్రశ్నించగా, అట్టి ప్రతిపాదన లేదని విద్యాశాఖ మంత్రి జవాబు చెప్పారు.

వాణిజ్యంలో ఆసియా దేశాలకు ప్రత్యేక సౌకర్యాలు అవసరం

శ్రీమతి లక్ష్మీమీనన్ విజ్ఞప్తి

మనీలా మార్చి 5 (రాయిటర్)

ఆసియా దేశాలతో సరాటంకంగా వాణిజ్యం సాగిస్తూ, ఇతరప్రాంతాల వరుకులపై ఆసియాదేశాల వరుకులకు ప్రాధాన్యం చూపవలసిందిగా పారిశ్రామికంగా అభివృద్ధిచెందిన దేశాలకు భారత విదేశ వ్యవహారాల మంత్రిత్వ శాఖ స్టేట్ మంత్రి శ్రీమతి లక్ష్మీ మీనన్ నేడు విజ్ఞప్తి చేసారు

ఆసియా దూరప్రాచ్యదేశాల ఆర్థిక వ్యవహారాలసంఘం 19వ సమావేశాన్ని ఇక్కడ ప్రారంభించిన సందర్భంలో శ్రీమతి మీనన్ పై విధంగా చెప్పారు

అభివృద్ధి చెందిన దేశాలు బడుగు దేశాల వరుకుల పట్ల చిన్న చూపు చూస్తున్నవని శ్రీమతి మీనన్ పేర్కొన్నారు.

బడుగుదేశాల ఎగుమతి వాణిజ్య అభివృద్ధిచెందవలసిన అగత్యం కలదని ఈదేశాలవరుకుల విషయంలో ప్రత్యేక ప్రాధాన్యం చూపవలసి ఉన్నదని చెప్పారు

అభివృద్ధి చెందిన దేశాలు పర్మిమాన దేశాల ఎగుమతులపట్ల పాక్షికాన్యాయం యిచ్చే విషయం పరిశీలించవలసిన సమయం ఆసన్న మైనట్లు శ్రీమతి మీనన్ అభిప్రాయం ప్రకటించారు.

అభివృద్ధిచెందిన దేశాలు యిప్పటికీ ఆంక్షలు విధించి ఎక్కువ మంత్రాలు విధించివేస్తున్నవని కొనసాగించడం సమంజసంగా లేదని భారత ప్రతినిధివర్గం అభిప్రాయపడుతున్నదని శ్రీమతి మీనన్ చెప్పారు.

ప్రియునికోసం హత్యచేసిన యువతికి యావజ్జీవ ఖైదు

న్యూఢిల్లీ మార్చి 5 (పి.టి.ఐ.)

ఇలాహాబాద్ అనే రేడియో ఆర్టిస్టును హత్యచేసిన నేరంపై కృష్ణ బచ్ దేవ అనే 22 సంవత్సరాల యువతికి ఢిల్లీ సెషన్స్‌జడ్జి యావజ్జీవ ఖైదుశిక్ష విధించారు

కరోల్ బాగ్‌లోని తన ఇంటినమీపంలోనే ఉన్న ప్రైమరీ స్కూల్ వెలుపల గత సెప్టెంబర్ నెల 1వ తేదీవాడు హాయంత్రం ఇలాహాబాద్ హత్యజరిగింది

ఇలాహాబాద్ భరతకుల దీప్ సూదను కృష్ణ బచ్ దేవ ప్రేమించిందని, తనకు, ప్రియునికి మధ్య అడ్డుగా ఉన్నందున ఆమె ఈ హత్యకు నేరానికి ఒడిగట్టిందని ప్రాసిక్యూషన్ వాదం.

నిందితురాలికి శిక్ష విధిస్తూ తెచ్చిన తీర్పులో సెషన్స్‌జడ్జి యీలాఅన్నారు: "ప్రాసిక్యూషన్ నిరూపించిన సాక్ష్యం దృష్ట్యా నిందితురాలు ఈ నేరం చేసినట్లు నిస్సంశయంగా రుజువైనది.

"ఈ వ్యవహారంలో కులదీప్ (ఇలాహాబాద్ భర్త) విలన్ వలె వ్యవహరించాడని పేర్కొనక తప్పదు నిందితురాలితో తన అనినీతి కరమైన సంబంధాన్ని కొనసాగించే స్వేచ్ఛ కోసం హత్యకు అతడే దుర్బుద్ధితో ఆమెను (నిందితురాలిని) ప్రోత్సహించి లేక పురికొల్పి ఉండవచ్చు"

"ఇలాహాబాద్‌ను ఉద్యోగ్య పూర్వకంగా హత్యచేసినమాట నిజమే కాని నిందితురాలు శ్రీకాశవడం నిజానికిపిచ్చి ప్రేమలోపడి కులదీప్ చేతుల్లో కీలుబొమ్మగానారి తప్పు దారి తొక్కిన 22 సంవత్సరాల యువతి కావడంవల్ల గరిష్ఠ పరిమితిలోశిక్షను విధించడంలేదు

వందలాది ప్రజలతో కోర్టు ఆవరణ కిటకిటలాడిపోయింది

పొట్టిగా వచ్చని చాయలో ఉన్న నిందితురాలిని మహిళా పోలీసులు కోర్టుకు తీసుకువచ్చారు గేటుదగ్గర ఫోటోగ్రాఫర్లు ఎదురుపోయేవారికి పైన కప్పుకొన్న నల్ల నిలాలువను ఆమెమొహం

బడ్జెట్ ప్రతిపాదనలకు రాజ్యసభలో మరి పలువురి సమర్థన

న్యూఢిల్లీ, మార్చి 5

కొత్తబడ్జెట్ ప్రతిపాదనలను రాజ్యసభలో నేడు మరి అనేక మంది సభ్యులు సమర్థించారు.

అయితే కిరోసిన్, మరికొన్ని అవసర వస్తువులపై పన్నులు మినహాయించాలని సభ్యులు సూచించారు

ప్రస్తుత పరిస్థితిలో ఈ కొత్త పన్నులను విధించడం అనివార్యమని ప్లానింగ్ కమిషన్ మాజీ డిప్యూటీ చైర్మన్ శ్రీ వి. టి. కృష్ణమాచారి అన్నారు.

విదేశ మారక ద్రవ్య సహాయం

ప్రపంచ బ్యాంకు ప్రతినిధులతో ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ చర్చలు

వచ్చే ఆర్థిక సంవత్సరంలో భారత దేశానికి అవసరం కాగల విదేశ మారక ద్రవ్యాన్ని గురించి కేంద్ర ఆర్థికమంత్రి మొరార్జీ దేశాయ్ సర్వసంత బ్యాంకు మధ్యప్రాచ్య డివిజన్ అధ్యక్షుడు సియా ప్రాంత డైరక్టరు శ్రీ ఎస్కాట్ రీడ్‌ల మధ్య జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో చర్చించారు

ఆర్థిక మంత్రి తమ బడ్జెట్ విదేశ ద్రవ్య సహాయం రు 482 కోట్లకు ఉండగలదని అంచనా వేసారు.

కమ్యూనిస్టు దేశాలనుండి లభించే ఆర్థిక సహాయం కూడా ఈ మొత్తంలో కలిపివుంది

నేడు జరిగిన ఈ సమావేశంలో ప్రపంచ బ్యాంకు ఆర్థిక నిపుణుడు శ్రీ పీటర్ రెట్ ప్రపంచ బ్యాంకు ప్రతినిధి శ్రీ బెంజమిన్ కింగ్ లుకూడా పాల్గొన్నారు.

చైనా దురాక్రమణ దృష్ట్యా దేశంలోని పరిశ్రమను అన్నిటిలో గరిష్ఠఉత్పత్తి సాధనకు వీలుగా, మిత్ర రాజ్యాలన్నీ రుణ సహాయాన్ని ఏక మొత్తంగా చేయడం చాలా అవశ్యక మన్న విషయాన్ని గురించి, ఆర్థిక మంత్రి శ్రీ దేశాయ్ శ్రీ రీడ్‌కు సూచ చెప్పినట్లు తెలుస్తున్నది.

మొజాంబిక్ భారతీయులపై పోర్చుగల్ బహిష్కరణ

వెనుకటి హామీకి భంగకరమన ప్రధాని నెహ్రూ విమర్శ

న్యూఢిల్లీ మార్చి 5 (పి.టి.ఐ)

మొజాంబిక్ భారతీయులపై జారీచేసిన బహిష్కరణ ఉత్తరవులు అంతరాతీయ న్యాయ సూత్రాలకు మాతమే కాక, పోర్చుగల్ లోగడ మనకు యిచ్చిన హామీకి సయితం విరుద్ధమైనవని ప్రధాని నెహ్రూ నేడు రాజ్యసభలో శ్రీ నిరేన్ ఘోష్‌కు కలియచేశారు

స్వల్ప వ్యవధిలో మొజాంబిక్ నుండి వెళ్ళవలసిందని కోరుతూ సుమారు 2900 మంది భారతీయులపై పోర్చుగీస్ అధికారులు బహిష్కరణ ఉత్తరవులు జారీచేసినట్లు విదేశ వ్యవహారాల డెప్యూటిమంత్రి శ్రీ దినేష్ సింగ్ శ్రీ అరున్ అరోరాకు చెప్పారు. సుమారు 2,600 మంది యిదివరకే మొజాంబిక్ నుండి బయలుదేరారు దాదాపు 150 మంది ఇండియాకు వచ్చారు.

మిగిలిన భారతీయులలో చాలామంది ఈమాసంలో ఇండియా చేరుకోగలరని భావిస్తున్నారు వచ్చేనెలలోమరి కొందరు రాగలరని శ్రీ దినేష్‌సింగ్ వివరించారు.

ఆస్తిపాసుల స్వాధీనం

ఈ భారతీయుల ఆస్తిపాస్తులను పోర్చుగల్ అధికారులు స్వాధీన పరచుకొన్నారు డెప్యూటిమంత్రి తెలిపారు ప్రయాణ ఖర్చులకుగాను వారికి కొంత సొమ్ము యిచ్చారని కూడా ఆయన చెప్పారు

భారతీయుల పరిస్థితులను పరిశీలించే నిమిత్తం ఇండియా కోరికపై ఐక్య అరబ్ రిపబ్లిక్ ఒక అధికారిని కొంతకాలం క్రితం మొజాంబిక్‌కు పంపిచారని, ఈ సమస్యను పరిశీలించడానికి గాను మరొక అధికారి రాకకు ఆమోదించ నిలసిందిగా ఇండియా ఐక్య అరబ్ రిపబ్లిక్ ద్వారా పోర్చుగల్ అధికారులతో యత్నిస్తున్నదని ఆయన పేర్కొన్నారు

మొజాంబిక్ నుండి వచ్చిన భారతీయులను బొంబాయి లేదా కిష్టన్స్ అధికారులు దారుణమైన పరిస్థితుల లోనుచేసారన్న విషయాన్ని శ్రీ గజేష్‌సింగ్ అడిగారు

చైనా దండయాత్రకు అసూయే కారణం

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య వివరణ

కూచ్‌బిహార్, (పశ్చిమ బెంగాల్) మార్చి 5

ఇండియాపై చైనా దండయాత్రకు అసూయకారణం కేవలం అగాయే నని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ డి సంజీవయ్య నిన్న రాత్రి ఇక్కడ అన్నారు.

ఇండియా ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయడానికి చైనా యత్నించిందని కూడా ఆయన వివరించారు భారత దేశంలో పారిశ్రామిక అభివృద్ధినిచూచి చైనాకు కన్నుకుట్టిందని ఆయన అన్నారు.

కౌలు పద్ధతిపై ఆయుధాల సరఫరాకు బ్రిటన్ అంగీకారం

రాజ్యసభలో రక్షణమంత్రి శ్రీ చవాన్ ప్రకటన

న్యూఢిల్లీ మార్చి 5 (పి టి ఐ)

ఆయుధాలను, సైనిక సామగ్రిని ఉచితంగా కౌలుపద్ధతిపై సరఫరా చేయడానికి బ్రిటిష్ ప్రభుత్వం అంగీకరించిందని రక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు రాజ్యసభలో శ్రీ వి. యం. భోర్డియాకు యిచ్చిన లిఖితపూర్వక సమాధానంలో పేర్కొన్నారు

అమెరికా నుండి సరఫరాల విస్తృతికు సంబంధించి చర్చలు సాగుతున్నవని ఆయన పేర్కొన్నారు.

పైటర్ విమానాల సరఫరా కొరకు ప్రభుత్వం అమెరికాను కోరిందా అని శ్రీ యస్. వజేల్ ప్రశ్నించారు.

సైనిక సరఫరాల సహాయం కొరకు భారత ప్రభుత్వం అమెరికా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిందనీ, అయితే ప్రజాసంక్షేమదృష్ట్యా వివరాలను వెల్లడించజాలమని శ్రీ చవాన్ బదులు చెప్పారు.

ఇండియా కోరిన సైనిక సామగ్రి సరఫరాలను అంచనా వేసే నిమిత్తం ఢిల్లీలోని అమెరికాయాయబారి కార్యాలయం జరుపుతున్న కృషిలో భాగంగా అమెరికా సైనిక ప్రతినిధి వరం కృషి చేస్తున్నదని శ్రీ యస్. యస్. అయ్యాల్ ప్రశ్నకు రక్షణ మంత్రి జవాబు చెప్పారు ఈ ప్రతినిధి వర్గంలో 48 మంది అధికారులు ఉన్నారు.

ఇంతవరకు వచ్చిన సరఫరాలు లేదా ఇక ముందు రానున్న సరఫరాలకు సంబంధించిన వివరాలను వెల్లడించడానికి శ్రీ చవాన్ నిరాకరించారు

ప్రతినిధివర్గ సభ్యులను రహస్య విషయాలు తెలియకుండా చూడడానికి అవసరమైన చర్యలు గైకొనడం జరిగిందా అని శ్రీ భూపేష్‌గుప్త ప్రశ్నించగా, తగిన చర్యలు తీసుకున్నట్టు రక్షణ మంత్రి సమాధానం యిచ్చారు

ఇండియా నేపాల్ శాశ్వత సంబంధాలు

సంయుక్త ప్రకటనలో ఉద్ఘాటన

కాట్మాండూ, మార్చి 5 (పి. టి. ఐ)

ప్రపంచ పరిస్థితి ప్రత్యేకించి ప్రాంతీయ పరిస్థితిదృష్ట్యా ఉభయదేశాలకు ఆసక్తికల విషయాలపై భారత హోంమంత్రి శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రి నేపాల్ రాజు మహేంద్రతో మంత్రులతోను చర్చలు జరిపినట్టు నేడు వెలువడిన సంయుక్త అధికారప్రకటన పేర్కొంటున్నది.

శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రి, నేపాల్ మంత్రిమండలి ఉపాధ్యక్షుడు జాక్కర్ తులసిగిరి ఈ సంయుక్త ప్రకటన చేశారు.

ఉభయదేశాల మధ్య గల భౌగోళిక సాంస్కృతిక సంబంధాలు "శాశ్వతాని" నని భారతకు తిరుగులేదు గుర్తించినట్టు శ్రీ శాస్త్రి పర్యటన ముగిసిన సందర్భంలో వెలువడిన ప్రకటన తెలుపుతున్నది.

ఉభయదేశాలు పరస్పర శ్రేయోభిలాషితో ఉన్నాయనీ సమస్యా పరిష్కారానికి నిర్మాణాత్మకంగా సమాలోచనలు జరిపే పద్ధతిని కొనసాగించాలని అంగీకరించినట్టు సంయుక్త ప్రకటన పేర్కొంటున్నది.

ఇండియా సహాయంతో జరుగుతున్న నేపాల్ అభివృద్ధి కార్యక్రమాలు త్వరితగతిలో పూర్తి కావాలని భారత ప్రభుత్వం ఆతృతతోఉన్నట్టు శ్రీ శాస్త్రి అన్నారు.

ఈ పథకాల సత్వర నిర్వహణకు తగు సౌకర్యాలు గావించాలని ఉభయులు అంగీకరించారు

ఉభయ దేశాల మధ్య మైత్రిని పెంపొందించి, సురక్షిత దృఢపరచడంలో చిరత్వాన్నైనా సాధించే దోడ్పడడం తనకు సంతసాన్ని కలిగించగలదని శ్రీ శాస్త్రి నేపాల్ ప్రభుత్వానికి తెలిపారు.

రెండుదేశాల మధ్యగల ప్రాతిపదిక మైత్రి సమైక్యతా సంబంధాల దృష్ట్యా ముఖా ముఖ చర్చలద్వారా స్వల్ప విశేషాలేమైనా ఉంటే పరిష్కరించుకోవచ్చునని ఈప్రకటన తెలుపుతున్నది

ఇండియా నేపాల్ పార్శ్వభౌమ్య ప్రతిపత్తికల దేశాలని "పొరుగు దేశంగా స్నేహసంబంధాలు మనవో ఇండియాకు మరో కాంత లేదు" అని శ్రీ శాస్త్రి ఈ ప్రకటనలో ఉద్ఘాటించారు.

'నేపాల్ పర్యటన విజయవంతమైంది'

శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రి ప్రకటన

కాట్మాండు మార్చి 5 (పి టి ఐ)

నేపాల్ తన పర్యటన మూలంగా సత్ఫలితాలు కలుగగలవని హోంమంత్రి శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రి నేడు ఇక్కడ చెప్పారు

రాజమహేంద్రతోను ఇతర నేపాల్ నాయకులతో తాను జరిపిన చర్చలలో ఇండియాతో సన్నిహిత సంబంధాలను పటిష్టపరంతంగా చేయాలన్న ఆసక్తి ఉభయ పక్షాలలో వెల్లడైందని శ్రీ శాస్త్రి పత్రికా ప్రతినిధుల సమావేశంలో చెప్పారు.

ఇండియా నేపాల్ మధ్య అపోహలు తీవ్రంగా లేవని ముఖ్యంగా వాటిని తొలగించడానికి ప్రయత్నిస్తున్న తరుణంలోఅపోహల గురించి ప్రస్తావించకపోవడమే వాంఛనీయమనిఅన్నారు శ్రీ బహాదుర్ శాస్త్రి

ఇండియా నేపాల్ మధ్య వివిధ విషయాలపై పరస్పర సంభాషణలు కొనసాగగలవని కూడా ఆయన పేర్కొన్నారు.

కొత్తపన్నులవల్ల సామాన్య ప్రజలపై మితిమీరిన భారం

కౌన్సిల్‌లో ముగ్దుమ్ మొహియుద్దీన్ నిశిత విమర్శ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 5

ఈ సంవత్సరం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విధించిన పన్నులవల్ల సామాన్య ప్రజల "కుటుంబ బడ్జెట్లు" తలక్రిందులైందని. రాష్ట్ర కౌన్సిల్‌లో ప్రతిపక్షనాయకుడు శ్రీమక్దూం మొహిద్దీన్ నేడు తెజిస్లేటివ్ కౌన్సిల్‌లో అన్నారు.

1963-64 బడ్జెట్ పై చర్చను ప్రారంభిస్తూ, అదనంగా విధించిన పన్నులవల్ల ఎక్కడ చూచినా, కేంద్ర రాష్ట్ర బడ్జెట్లను గురించిన విషయం ప్రధాన చర్చనీయాంశం అయిందని అన్నారు.

తిండికి, బట్టకు ఏ విధంగా ఖర్చు పరిపెట్టుకోవాలో తెలియక సామాన్య ప్రజతికమకపడుతున్నారని కుటుంబ ఖర్చులపై బడ్జెట్ ప్రభావం పరికూలంగా పడిందని అన్నారు.

నిత్యం వాడుకునే జీవితావసర వస్తువులపై పన్నుల హెచ్చింపును ఆయన తీవ్రంగా విమర్శిస్తూ, సామాన్య ప్రజలపై పన్నుల భారం అధికంగా పడిందని అన్నారు.

కిరసనాయిలు ధర పెరిగిందని, బాక్ మార్కెట్లో అమ్మేందుకై కొన్ని పాంతాలలో దానిని దాచిపెట్టడం కూడా జరుగుతున్నదని అన్నారు.

ప్రభుత్వ పన్నుల విధానం సామాన్య మానవునిపై దెబ్బతీసిందని కాగా కొంతమంది ధనికవర్గంవారు దానిమంచి తప్పించుకున్నారని, అంతేగాక సంపద పన్ను ఖర్చుల పన్ను కార్పొరేషన్ పన్ను, రాబడి పన్నుల విషయంలో వారికి కొన్ని రాయితీలు కూడా మంజూరైనవని అన్నారు

ప్రస్తుత అత్యవసర పరిస్థితిలో ఉత్పాదకులు రైతులు, కార్మికులు, యితరులు, రక్షణనిధికి ఉదారంగా విరాళాలిస్తూ ముందుకు రాగా నిత్యం పెరుగుతూ జీవితావసరవస్తువులపై పన్నులు విధించి వారిపై ప్రభుత్వం దెబ్బతీసిందని అన్నారు

రాష్ట్రంలో మొత్తం మీద పారిశ్రామిక ఉత్పత్తులు అధికంగా, కొన్ని వస్తువుల ఉత్పత్తి విషయం తీసికట్టు పడుతున్నవని అన్నారు.

యజమాన్యం, కార్మికుల మధ్య సామరస్య పూర్వక మైన సంబంధాలు లేని కారణంగా. ముఖ్యంగా పరిశ్రమల్లో కాగితం పరిశ్రమలలో ఇది బాగా స్పష్టంగా కనిపిస్తున్నదిని అన్నారు.

రైతాంగంపై అధికంగా పన్నుల భారం పడ్డప్పటికీ వ్యవసాయోత్పత్తులు కూడా పెరిగాయని ధరలు పడిపోయాయని అన్నారు

వ్యవసాయోత్పత్తుల కొనుగోలు విషయంలో దళాలు వ్యాపారులను ప్రభుత్వం తొలగించాలని ధరల పెరుగుదలకు వీరే కారకులని దీనివల్ల పట్టణ ప్రాంతప్రజలుఅనేకఇబ్బందులను గురవుతున్నారని అన్నాడు.

రక్షణనిధి సేకరణ

రక్షణనిధి వసూళ్ళకు సంబంధించి ఆయన ప్రస్తావిస్తూ స్వచ్ఛందంగా విరాళాలను యివ్వడానికి ముందుకు రావడమేగాక, అత్యవసర పరిస్థితిలో ఆదనంగా ఎక్కువ గంటలు పని చేసారని ఇది వారికి ఎంతో గర్వించదగిన విషయమని అన్నారు

నగరంలో రక్షణనిధి సేకరణ జరిగే తీరు చాలా విచిత్రంగా ఉందని మండల్ కాంగ్రెస్ అధ్యక్షుడు, పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, లేబరు ఆఫీసరు, సెల్సుటాక్సు ఆఫీసరు, రాబడి పన్ను అధికారి ఇంతమంది రక్షణనిధి విరాళాల సేకరణకు పూనుకుంటున్నారని ఒక్క జైలు అధికారులుమాత్రం లేరని అన్నారు.

ముఖ్యమంత్రి:- కమ్యూనిస్టులు కూడా లేరు

శ్రీ మగ్దుం:- అవును, కమ్యూనిస్టులు అక్కడ లేరు రక్షణనిధికి విరాళాలను సేకరించేందుకై మమ్ముల మ కమిటీలో సభ్యులుగా చేర్చుకోలేదు. అయినప్పటికీ మేము విరాళాలను పోగు చేశాము.

కమ్యూనిస్టుపార్టీ సేకరించిన విరాళాల వివరాలను తెలుపాల్సిందని ముఖ్యమంత్రి, శ్రీ మగ్దుం మొహిద్దీన్‌ను అడిగారు.

హైదరాబాదునగరంలో చాలామంది భాగ్యవంతులు నివసిస్తున్నప్పటికీ, సమూలైన మొత్తం ఏమంత చెప్పుకో దగ్గదిగా లేదని ముఖ్యమంత్రి అన్నారు

రక్షణనిధి సేకరణ పట్ల నగర వాసులు తగినంతఉత్సాహాన్ని చూపెట్టలేదని దీనికి కారణంతో విచారిస్తున్నామని ఆయన అన్నారు

శ్రీ మగ్దుం మొహిద్దీన్ తమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ, గ్రామీణప్రాంతాలలో రక్షణనిధి సమీకరణ విషయం తమ కంతగా అనుభవంలేదని. హైదరాబాదు నగరంలో పోగైన మొత్తం స్వల్పమైన దనడంలో సందేహమేమీ లేదని అన్నారు.

నగరంలో భాగ్యవంతులు స్వల్పంగా ఉన్నందున ఈ విధంగా జరిగిందని నిజాంనవాబువంటి భాగ్యవంతులనుండి అధికంగా డబ్బును వసూలుచేసి ఉండాల్సిందని అన్నారు

జాతీయ రక్షణ నిధికి ఉత్సాహంగా ముందుకువచ్చి, ఉదారంగా విరాళాలిచ్చిన సామాన్య ప్రజానీకంపై అదనపు పన్నుల భారం అధికంగా పడిందని అన్నారు

రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి

ఆంధ్రప్రదేశ్‌లో విద్యుచ్ఛక్తి పరిస్థితి గురించి ఉదహరిస్తూ రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి కొరత ఏర్పడిన సమయంలో పరిపాలన రేట్లను పెంచాలారని అన్నారు

నిరుద్యోగసమస్య

గత మూడు సంవత్సరాలుగా, రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీవ్ర రూపందాల్చిందని 16వందలమంది ఉపాధ్యాయులు రిట్రెంచ్‌మెంట్ బాధితులు కంటోలు ఉత్తరువులు అందుకున్నారని ఎనిమిది వాళ్ళల మూసివేత పరిస్థితిని మరింత విషమం చేసిందని అన్నారు

సమ్మెలను తగ్గించే పద్ధతులను పరిశ్రమలు ద్వారా విచారణ పరిష్కరించుకోవాలన్నవిధానాన్ని ఎఐటియుసి అవలంబించి నందుకు పల్లెలలో గత సంవత్సరం రాష్ట్రంలో కార్మికులస్థితి మెరుగైందని అన్నారు

యజమానులు అత్యవసర పరిస్థితిని అవకాశంగాతీసుకొని కార్మికులను దోపిడీ చేస్తున్నారని ఆయన ఆరోపించారు

ప్రభుత్వ రుణం

ప్రభుత్వరుణం ఆయేటికాయేటి పెరుగుతున్నదని, రుణ వర్తమలు, వడ్డీ రేటు పెరుగుతున్నందున మన ఆర్థిక పరిస్థితి అందోళనకర మైన విషయంగా పరిణమించిందని అన్నారు

ఈ ఖర్చును తగ్గుకునేందుకై ప్రభుత్వం అదనంగా పన్నులు విధించాల్సి వస్తుంది. దానివల్ల ధరలు పెరుగుతవి. జీతాలు పెంచమని ప్రజలు కోరుతారు అని అన్నారు

భవిష్యత్తులో జరిగే దురాక్రమణలను ఎదుర్కొనేందుకై ప్రయత్నాలు చేస్తున్న సమయంలో ధరల పెరుగుదల. అధికపన్నులు ప్రజలలో భయాందోళనలను కలిస్తవని అన్నారు

మూడవ పంచవర్ష ప్రణాళిక

శ్రీ మగ్దుంమొహిద్దీన్, తృతీయ పంచవర్ష ప్రణాళిక అమలునుగురించి మాట్లాడుతూ వచ్చే రెండువంవత్సరాలలో పటిష్ట పరిస్థితి కోట గూపాయిలతో పన్నుల ప్రభుత్వం ప్రణాళికలకు ఖర్చు పట్టాల్సి ఉంటుందని అన్నారు.

ఇది చాలా బృహత్తరమైన కార్యక్రమమని, ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పద్ధతిలో ప్రణాళిక పూర్తి కాదేమోనన్న భయం కలుగుతున్నదని అన్నారు

రాష్ట్రంలో పరిశ్రమలు

పారిశ్రామికరంగా రాష్ట్రం చాలా పురోగమిస్తూ ఉన్నదని, ఈ విషయాన్ని ప్రభుత్వం ఇటీవలనే గుర్తించిందని అన్నారు

అయినప్పటికీ బడ్జెట్‌లో పరిశ్రమల కేటాయింపులు విశాఖ జనరంగా ఉన్నాయని అన్నారు

ప్రాంతీయ పారిశ్రామిక అసమానతలను తొలగించనందుకు ఆయన కేంద్ర

(మిగతా రేవ పేజీలో)

చైనా సవాలు ఎదుర్కొనడానికి తగిన రక్షణ చర్యలు

భారత

వ్యాపార సరళి

కొత్తూరు సీతయ్య గుప్త
ఫోన్ , 4265
100 కిలోగా 9ముల తూకం
మంగళవారం 4-3-1963

వన్నె బియ్యం కొ:	60-00	80-00
వన్నె బియ్యం పా:	60-00	75-00
దొడ్డు బియ్యం	47-00	49-00
వరంగల్ మార్కెట్		
పైన్	80-00	81-00
అక్కుళ్ళు కొ:	45-00	49-00
19 కెం మీ:	50-00	54-00
24 కెం మీ:	64-00	65-00
యం కె. కె.	62-00	63-00
కుసుమ మి.	49-00	58-00
ఢిల్లీ లోగాలు	62-00	63-00
కె. 12 మీ:	60-00	61-00
తెల్లా తొన్నలు	8 -00	89-00
పట్టి " 2 రు:	28-00	30-00
పచ్చ "	31-50	33-00
పసుపు	139-00	140-00
పెద్ద కందులు	48-00	53-00
ఎర్ర కందులు	39-00	43-25
పెసలు	38-00	42-00
మినుములు	59-00	64-00
పెసగలు	36-50	38-50
ఉలవలు	24-25	25-00
శెనగలు	59-00	67-00
మిర్చి	140-00	200-00
చింతపండు	45-00	72-00
తల్లిగడ	25-00	32-00
తోరుకులు బి:	58-00	65-00
తోరుగోధుమలు	40-00	42-00
మినుములు	42-00	44-25
నువ్వులు	100-00	112-00
యిలాతి పలుకు	65-00	68-00
పెద్ద యిలాతి	92-00	94-00
అముదాలు	54-00	
కతి గింజలు	85-75	
పూనె	15-75	
పెద్ద గింజివన్న	68-00	69-00
చిన్న గింజివన్న	58-00	60-00
మీసపు వన్న	87-00	90-00
పెసర వన్న	60-00	64-00
పెసగ వన్న	49-00	50-00
కరిపెసగ వన్న	75-00	76-00
అంక వన్న	42-00	44-00
ధనియాలు	45-00	60-00
ఇలాతి కాయ		

దెబ్బడ భూమయ్య
ఫోన్ 5260

(బంగారు ధర తెలియవలసలేదు	
వెండి	285-00
డాలర్	2-40

బొంబాయి మార్కెట్

బొంబాయి మార్చి 5

నూనె గింజలు రెడి

వేరుసెనగ పెద్దది	39-75
నిత్యం	40-50
కొరమాండల్ రెడి	41-75
నూనె గింజలు (వాయిదా)	
అవిసె పెద్దవి)	30-50
" చిన్నవి	29-00
ఆముదాలు (మద్రాసు)	32-00
" పెద్దవి	31-12
వేరు సెనగ నూనె	13-50
అవిసెనూనె	18-40
కొబ్బరి నూనె	30-50
ఆముదం (మొదటి రకం)	14-50
" (రెండవ రకం)	13-90
పుదీన	105-00

పాదరసం	2400
కర్పూరం	16-00
లవంగాలు	805-00
మిరియాలు	158-00
రాగిముక్క	557-00
సీసం	180-00
తగరం	2 5-00
ఆరెస్కిల్	150-20

పాకిస్తాన్‌లో వయోజన ఓటింగ్ పద్ధతి అమలుకు ఎన్నికల సంఘంసూచన

రావల్పిండి మార్చి 5 (పి.టి.ఐ)

పాకిస్తాన్ జాతీయ రాష్ట్ర అసెంబ్లీ అధ్యక్ష ఎన్నికలలో వోటింగ్ విధానాన్ని మార్చాలని ఎన్నికల సంఘం సిఫార్సు చేసింది

ఈసంఘాధ్యక్షుడు శ్రీ ఆర్ ఎ హుస్సేన్ తమ నివేదికను అయూబ్ ఖాన్‌కు నిన్న సమర్పించారు

వయోజన వోటింగ్ పద్ధతి అమలు పరచాలని ఈసంఘం సిఫార్సు చేసింది జాతీయ, రాష్ట్ర అసెంబ్లీలకు ప్రత్యక్ష ఎన్నికలు జరగాలని ఈ సంఘం సూచించింది అధ్యక్షుని ఎన్నిక మాత్రం పరోక్ష పద్ధతిలో జరగాలని ఈ సంఘం సూచించింది

బ్రిటన్ విదేశ కరెన్సీ నిల్వల తగ్గుదల

లండన్, మార్చి 4 (రాయిటర్)

ఫిబ్రవరి నెలలో బ్రిటన్ బంగారం విదేశ కరెన్సీ నిల్వలలో 240 లక్షల పౌండ్లు తగ్గిపోయినట్లు ఖజానా మంత్రిత్వ శాఖ నేడు ప్రకటించింది.

శ్రీశాస్త్రినిఅంతస్థుకు మించిఆదరించారని నేపాల్ పత్రికవిమర్శ

ఖట్మండు, మార్చి 5 (పి టి ఐ)

అధికార మర్యాదల పరిధిని దాటి చేయవలసిన దానికన్న ఘనంగా భారత హోం మంత్రి శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రికి స్వాగత మిచ్చినందుకు నేపాల్ పత్రికలు స్థానిక ఇంగ్లీషు దినపత్రిక "మదర్లాండ్" నిన్న తీవ్రంగా విమర్శించింది.

భారత-నేపాల్ సంబంధాలను ఈ పత్రిక పస్తావిస్తూ ఇంకా ఇలా వ్రాసింది:

వాస్తవిక సమస్యలను తోసిరాజనక వాటిని ఇండియా ఎదుర్కొనడానికి సంసిద్ధంగా ఉంటేనే ఇండియా, నేపాల్ దేశాల మధ్య అనవసర అభిప్రాయభేదాలు తలగకుండా సత్సంబంధాలు నెలకొనగలవు.

గత కొద్ది నెలలుగా భారత దేశానికి వ్యతిరేకంగా ఈ ప్రత్యేక ప్రచారం కొనసాగిస్తున్నది శ్రీలాల్ బహాదుర్ శాస్త్రికి కేటరించిన అధికార మర్యాదలను విమర్శిస్తూ వ్రాసిన వార్తా పత్రిక ఇదొక్కటే

కంబోడియాలో మంత్రి వర్గ ప్రతిష్టంభన

కంబోడియా మార్చి 5 (ఎ.ఎఫ్ పి)

కంబోడియాకు నూతన మంత్రి మండలి ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనలను రాజకీయ పార్టీలు తిరస్కరించడం వల్ల ప్రధాని సిహనూక్ నిన్న ఇక్కడ అన్నారు

ప్రిన్స్ నరోడమ్ దేశ వ్యాప్తంగా రేడియో ప్రసారం చేశారు. ఇంతకు పూర్వం ఉండిన ప్రభుత్వం చేసిన రాజీనామాను తాను అంగీకరించానని కంబోడియా వర్గాలన్నింటికీ చెందే ఒక రాజకీయ గ్రూపును రద్దుచేయనున్నట్లు ప్రిన్స్ సిహనూక్ ప్రకటించారు

ఆకాశవాణి

గురువారం
7-3-1963

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ: 6-30 సుప్రభాత్ 6-35 కార్యక్రమ వివరణ 6-45 భక్తిరంజని 6-55 సూక్తి ముక్తావళి 7-00 తెలుగులో వార్తలు 7-15 శాస్త్రీయసంగీతం 7-30 హిందూస్థానీ సంగీత కచేరీ 7-30 లలిత సంగీతం 7-45 మధ్య సంగీతం 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 విజయవాడ వలె 9-00 ప్రసార సమాప్తి.

మ: 11-40 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడ నుండి కలే) 12-10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ) 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 స్త్రీలకు (ఉర్దూ) 1-30 లలిత సంగీత: 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 హైదరాబాద్ వి వలె 2-10 ఉర్దూలో వార్తలు 2-20 హైదరాబాద్ వి వలె 2-30 ప్రసార సమాప్తి.

సా: 5-00 స్థానిక పరిచయములు 6-05 ప్రాంతీయ వార్తలు 6-20 చదువరుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 మరాఠీ వార్తలు 7-30 ఉర్దూలో వార్తలు 7-45 రాగం, పల్లవి (మద్రాసు నుండి కలే) 8-30 విరామ సంగీతం 8-45 హనీఫ్ మహమ్మద్ 9-00 ఆంగ్లమున వార్తలు 10-10 ఎస్. ఎ మహబూకర్: ఖయాల్ 10-30 ఆంగ్లమున వార్తలు 10-35 వాతావరణ సూచన ప్రసార సమాప్తి

హైదరాబాద్-బి

89.42 మీ (3355 కిలోసై)

ఉ: 6-30 హైదరాబాద్ ఎ వలె 7-45 ప్రసార సమాప్తి

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాద్ ఎ వలె 9-00 ప్రసార సమాప్తి

42.02 మీ (7140 కిలోసై)

మ: 11-40 హైదరాబాద్ ఎ వలె 12-10 వీణ: నిలయ విద్వాంసుడు 12-30 హైదరాబాద్ ఎ వలె 1-00 పి. చెల్లప్ప 1-30 హైదరాబాదు ఎ వలె 2-00 వాతావరణ సూచన, పి. చెల్లప్ప 2-30 ప్రసార సమాప్తి

60.12 మీ (4990 కిలోసై)

సా: 6-00 హైదరాబాద్ ఎ వలె 6-30 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 గ్రామస్థుల కార్యక్రమము 7-30 జరుగుతున్న సంఘటనల సమీక్ష 7-45 హైదరాబాదు ఎ వలె 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (8405 కిలోసై)

ఉ: 6-30 సుప్రభాతం 6-35 ప్రసార విశేషాలు 6-40 ఆంగ్లమున వార్తలు 6-45 భక్తిరంజని 6-55 సూక్తి ముక్తావళి 7-00 తెలుగులో వార్తలు 7-15 వేటివిశేషం 7-20 దేశభక్తి గీతాలు 7-30 అలత్తూరు సోదరులు 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 ఇంజక్కుడి పిళై కణ్ణుపిళ్ళై 9-00 ప్రసార సమాప్తి.

మ: 11-30 రాష్ట్రగానము 11-40 మాధ్యమిక పాఠశాలలకు 12-10 భారతదేశం పైవా భూతముఖూపకము 12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్ నుండి కలే) 1-00 ఎస్.సి. భానుమతి 1-30 సుబద్ధ సంగీత్ 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 ప్రసంగము (హైదరాబాద్ నుండి కలే) 7-45 రాగం, తానం, పల్లవి (మద్రాసు నుండి కలే) 8-40 వాద్య సంగీతం 9-00 ఆంగ్లమున వార్తలు 10-10 సంగీత రూపకముల సుండి 10-15 నవరచన: 10-30 ఆంగ్లమున వార్తలు 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

ప్రతి మూడు నెలలకు ఒకపారి జరిగే బహుమతి బాండ్లు "డ్రా" మే ఈ నెల 2వ తేదీనాడు నగరంలోని జూబిలీ హాలులో శ్రీ ఆర్. డి. కటారివతి నిర్వహించినప్పటి ఫొటో.

కౌన్సిల్‌లో బడ్జెట్ చర్చ

(తర్వ పేజీ తరువాయి)

ప్రభుత్వాన్ని విమర్శించారు.

పరిశ్రమల విషయంలో కేంద్రం ఆంధ్రప్రదేశ్‌కు అధిక ప్రాధాన్యతనివ్వాలని అంటూ రాష్ట్రంలోని వివిధ పరిశ్రమలను గురించి పట్టిక వారీగా పేర్కొంటూ. వీటిలో ఒక్కదానికి కూడా, కేంద్రం లైసెన్సు మంజూరు చేయలేదని అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌పట్ల కేంద్రం అవలంబిస్తున్న వైఖరి న్యాయమైనది కాదని రాష్ట్ర ప్రభుత్వం చాలా ఆలస్యంగా ఈ విషయాన్ని గుర్తించిందని రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి కొరతకే దీనికి విదర్శనమని అయిన అన్నారు

నీటి సేకరణ, నీరు, విద్యుచ్ఛక్తి సరఫరాల విషయంలో కలుతున్న ఇబ్బందులే రాష్ట్రంలో పరిశ్రమల స్థాపన జరుగక పోవడానికి కొన్ని కారణాలని అన్నారు.

పరిశ్రమల విషయంలో కల్గుతున్న ఈ ఇబ్బందులను రాష్ట్రప్రభుత్వం తొలగించాలని, పరిశ్రమలకు నీటిని సరఫరా చేసేందుకై మంజీరాప్రాజెక్టు పథకాన్ని త్వరితం చేయాలని అన్నారు.

ప్రస్తుత పరిస్థితులలో మంజీరాపథకం ఎప్పుడు పూర్తి కాగలదో చెప్పడం సందేహాస్పదమైన విషయంగా పరిణమించిందని అన్నారు.

రోడ్డు రవాణాసంస్థ

యంత్రశాల విడిభాగాలను సంపాదించడంలో ఆంధ్రప్రదేశ్ రోడు రవాణా సంస్థ అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నదని, దీని ఫలితంగా నష్టపు ప్రమాదాలు సంభవిస్తున్నాయని అన్నారు.

రవాణా పరిశ్రమ అవసరాలను తీర్చేందుకై విడిభాగాల ఉత్పత్తి యూనిట్ స్థాపన ఇప్పటికే ఆలస్యమయిందని ఇక దీని విషయమై ఎట్టి జాప్యం తగదని అన్నారు.

మద్యనిషేధాన్ని రద్దు చేయాలని కూడా అయన వాదించారు.

అనంతరం శ్రీమతి భారతదేవిరంగా మాట్లాడుతూ, గుంటూరు జిల్లాలో రోడు రవాణా జాతీయం వల్ల ప్రజలు చాలా ఇక్కట్లను ఎదుర్కొంటున్నారని ఆరోపణ చేశారు

వ్యవసాయోత్పత్తులను అధికం చేసేందుకు యింకా ఎక్కువగా చిన్న నీటివనరులపథకాలను అమలుపరచాలని అన్నారు. కైస్తేజి పథకాలమీదా చేపటాలని, బంగారం కంట్రోల్ నిబంధనలవల్ల స్వర్ణకారులు నిరుద్యోగులైనారని అన్నారు.

శ్రీయస్. మాలకొండారెడ్డిమాట్లాడుతూ ప్రభుత్వం మద్యనిషేధ సమస్యను వాస్తవ దృక్పథంలో పరిశీలించకుండా గౌరవానికి సంబంధించిన విషయంగా భావిస్తున్నదని అన్నారు.

నదీజలాల వివాదాన్ని గురించి ప్రస్తావిస్తూ అసలు గుల్జారీ సంఘాన్ని నియమించడమే పొరపాటని, ఇది అంతర్ రాష్ట్ర వివాదమని. దీనిని సుప్రీమ్ కోర్టుకు ఎందుకు నివేదించకూడదని అన్నారు.

ధనాభావ కారణాలవల్ల ప్రభుత్వ రంగంలో భారీ పరిశ్రమలను నెలకొల్పని పక్షంలో, ప్రైవేటురంగంలో స్థాపించడానికి అనుమతించాలని అన్నారు:

రక్షణనిధి వసూళ్ళ విషయంలో ప్రతిపాదాలు తొడ్పడటం లేదన్న విషయం సరికాదని నిధివసూళ్ళ విషయంలో వ్యక్తిగతంగా విజ్ఞప్తి చేయడం చాలా ముఖ్యమని అన్నారు

ప్రజలను ముఖ్యమంత్రి లేఖద్వారా అభినందించి ఉండాల్సిందని. నిధిని సేకరించినవారిని అభినందించకపోగా ఈ ఘనత ముఖ్యమంత్రి తమకు దక్కించుకున్నారని అన్నారు.

శ్రీ సి. లక్ష్మయ్య, గుంటూరు జిల్లాలోని ఎయిడెడ్ స్కూళ్ళలోని ఉపాధ్యాయుల కష్టాలను గురించి వివరించారు కొన్ని పాఠశాలలలో ఉపాధ్యాయులకొరతగా ఉన్న ఈ సమయంలో 16వందలమందిని "రిట్రెంచ్" చేసారని అన్నారు

సభ రేపు ఉదయం 9 గంటలకు వాయిదా పడింది.

బిక్షుకవృత్తికి పిల్లల అపహరణ

రాయపూర్‌లో ఇద్దరు వ్యక్తుల అరెస్టు

రాయపూర్, మార్చి 5 (పి.టి.ఐ.)

బిక్షుకవృత్తికి ఉపయోగించి, లాభపడాలన్న తలంపుతో. పిల్లలను అపహరిస్తున్నారన్న ఆరోపణపై గత ఆదివారంనాడు రాయపూర్ పోలీసులు ఇద్దరువ్యక్తులను అరెస్టు చేశారు.

రాయ్‌పూర్. రాయపూర్. నాగపూర్ లలో వీరు అపహరించినముగ్గురు పిల్లలను పోలీసులు రక్షించారు.

ఇండ్ల నుండి పారిపోయి వచ్చిన ఈ పిల్లలకు వారు ఆశ చూపి, తీసుకొని పోయి, తరుణాతపాదించి. బలవంతంగా బిక్షుకవృత్తికి దింపుతున్నారని తెలుస్తున్నది.

పోలీసులస్వాధీనంలో ఉన్న ముగ్గురు పిల్లలలో. రాయపూర్‌కు చెందిన పిల్లవాడిని వారి తల్లి దండ్రులకు అప్పగించారు.

డాక్టర్ ప్రసాద్ కోసం చికిత్సాపరికరం పంపడంలో ఆలస్యం

స్వయంగా విచారించగలమని బీహార్ ముఖ్యమంత్రి హామీ

పాట్నా మార్చి 5 (పి టి ఐ)

పాట్నా మెడికల్ కాలేజి అనుపతి నుండి రాజేంద్రప్రసాద్ కోసం "దగ్గు నివారణ సాధనాలు" పంపడంలో రెండుగంటలు ఆలస్యం చేశారని బీహార్ అసెంబ్లీ సభ్యుడు శ్రీ కపిల్ దేవ్ సింగ్ (పి. యస్. పి.) నిన్న ఆరోపించారు.

ఆరోజు రాత్రే రాజేంద్రప్రసాద్ దివంగతులైన విషయం పాఠకులకు విదితమే

బీహార్ అసెంబ్లీలో వైద్య శాఖ పద్దుపై చర్చజరుగుతూన్న సందర్భంలో శ్రీ కపిలదేవ్ సింగ్ పై విధంగా ఆరోపించారు.

ముఖ్యమంత్రి పండిట్ బినోదానంద్ ఝా జోక్యం చేసుకొని ఈ విషయాన్ని స్వయంగా పరిశీలించగలనని ఏమైనా ఆలస్యం జరిగివుంటే విచారణ జరపగలనని అన్నారు.

పేరుమోసిన బందిపోటు విశాల్ సింగ్ వధ

బంగారు ఆభరణాలు, మందుగుండుతో సహా రైఫిల్ పోలీసుల స్వాధీనం

గ్వాలియర్ మార్చి 5 (పి టి ఐ.)

పేరుమోసిన బందిపోటుదొంగ విశాల్ సింగ్‌ను గత సోమవారంనాడు మధ్యప్రదేశ్ పోలీసులు కాల్చివేసారు

పురుషోత్తం, గిరిజ్వాలియా అనే ఇద్దరు బందిపోట్ల నాయకత్వంక్రింద 20మందిబందిపోట్లముఠాతో పోలీసులకు మెహగాన్ సర్కిల్, సైన్వాగామువద్ద జరిగిన సంఘర్షణలో విశాల్ సింగ్ మరణించాడని. ఇక్కడి ప్రాంతీయ పోలీసు ప్రధాన కార్యాలయానికి అందిన సమాచారంవల్ల తెలిసింది

19 రౌండ్లమందుగుండుతో సహా ఒక రైఫిల్ బంగారు ఆభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

హత్య, బందిపోటు నేరాల సందర్భంగా, విశాల్ సింగ్ కోసం చాలా కాలంగా పోలీసులు వెతుకుతున్నారు.

జెనీవా చర్చల ప్రతిష్టంభన పరిష్కారానికి తటస్థ రాజ్యాల పునఃప్రయత్నం

జెనీవా మార్చి 5 (రాయిటర్)

అణ్వస్త్ర పరీక్షల నిషేధ చర్చలలో ఏర్పడ్డ ప్రతిష్టంభనను తొలగించడానికి నిరాయుధీకరణ సమావేశంలో పాల్గొంటున్న ఎనిమిది తటస్థ రాజ్యాలు కొత్త యత్నాలు సాగిస్తున్నవని నేడు తెలియవచ్చింది.

ఇండియా, బర్మా, ఐక్యఅరబ్ రిపబ్లిక్, నైజీరియా, ఇథియోపియా, బ్రెజిల్, మెక్సికో, స్వీడన్ -ఈ ఎనిమిది దేశాల ప్రతినిధులు రెండున్నర గంటల సేపు ఇష్టాగోష్ఠి చర్చలు జరిపారు.

రాజీ త్వరలో ఒక సూత్రం చేయగలమని నైజీరియా ప్రతినిధి విలేకరులతో అన్నారు

ప్రత్యక్ష తనిఖీల సంఖ్య విషయంలో తూర్పు, పశ్చిమ రాజ్యాల మధ్య అంగీకారం కుదర నందువల్ల అణ్వస్త్ర పరీక్షల నిషేధ చర్చలలో ప్రతిష్టంభన ఏర్పడింది

తన భూభాగంపై సాలీనా రెండు మూడు తనిఖీలకు సోవియెట్ యూనియన్ సమ్మతించగా, అదిమ పక్షం 7 తనిఖీలకు అమెరికా, బ్రిటన్‌లు అంగీకరించాయి.

రైలు ప్రమాదాల నివారణకు చర్యలు

ప్రభుత్వం తగిన కట్టుదిట్టాలు చేయాలని లోకసభలో పలువురు సభ్యుల అభ్యర్థన

న్యూఢిల్లీ, మార్చి 5

రైలు ప్రమాదాలను నివారించడానికి తగిన చర్యలు గైకొనాలని లోకసభలో నేడు పలువురు సభ్యులు ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. గోవా రైల్వేలను భారత రైల్వేలతో విలీనం చేయాలని గోవా సభ్యుడు ఒకరు మాట్లాడారు.

టెక్స్‌ట్ పుస్తకాలలో చైనానుప్రస్తుతిస్తూఉన్న పాఠ్యాంశాలు

తొలగించాలని ప్రచురణకర్తలకు మహారాష్ట్ర ప్రభుత్వ ఆదేశం

బొంబాయి, మార్చి 5 (పి. టి. ఐ)

టెక్స్టుబుక్ పాఠశాల విద్యార్థులకు నిర్ణయించిన టెక్స్ట్ పుస్తకాలలో "హిందు చీనీ భాయ్, భాయ్," "నయీ చీనీకి సూరజ్" అన్న శీర్షికలతోఉన్న రెండు పాఠ్యాంశాలను తొలగించాల్సిందని రెండు టెక్స్టుపుస్తకాల ప్రచురణకర్తలను మహారాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది.

ఈ పాఠ్యాంశాల ప్రభావం విద్యార్థులపై చెడుగా పడవచ్చునన్న శ్రీ పై. బి. చాల్వీ [పి. యస్. పి] అభిప్రాయాన్ని శామంగీకరిస్తున్నామని మహారాష్ట్ర విద్యామంత్రి శ్రీ శాంతిలాల్ షా అంటూ, 9, 10 తరగతులకు నిర్ణయించిన పాఠాలని ఐదు ఆరు భాగాలలోనవో ఈ పాఠ్యాంశాలను విద్యార్థులకు బోధించవద్దని అన్ని పాఠశాలలను ఈ లోగా కోరడం జరుగగలదని ఆయన చెల్లడించారు.

సిరియాలో తిరుగుబాటు వార్తల ఖండన

డమాస్కస్, మార్చి 5 (ఎ.ఎఫ్.పి.)

సిరియాలో తిరుగుబాటుసంభవించిందనే విదేశవార్తలు యథార్థంకావని అధికారవర్గాలవారు నిన్న ఖండించారు.

ఇప్పుడు దిగ్విజయంగా నడుస్తోంది

ప్యాలెస్ (హైదరాబాద్) అజంతా (సికిందరాబాద్)

రెండు థియేటర్లలో రోజు 3 ఆటలు :

3-30, 6-30, 9-30

మొదటి రెండు ఉన్నత తరగతులకు

ఎడ్వాన్స్ బుకింగ్ గలదు

గృహస్థి (హిందీ)

అత్యద్భుతసాహసోపేతమైన కుటుంబ గాథాచిత్రము

a జెమినీ పిక్చర్

సంగీతం రవి

పాటలు పటేల్

సంభాషణలు పండిత్ ముఖ్ రాంశర్మ

దర్శకత్వం కిషోర్ సాహూ

BHAGWATI RAFFLE

S.B.CHARITY FUND,

DEWAS (M.P.)

(నెం. 2572-2213/I-X/ 62-17.862

క్రింద మధ్యప్రదేశ్ ప్రభుత్వపు అనుమతిని పొందినది)

శ్రీమల్ హార్ స్మృతి మందిరం

(అసెంబ్లీహాలు) దేవాస్, మధ్యప్రదేశ్‌లో

ఇదివరలో ప్రకటించిన పథకం 1963 జనవరి 28 వ తేదీన ఇండోర్ డివిజన్ (మధ్యప్రదేశ్) కమిషనరు శ్రీ ఎమ్. పి శ్రీవత్సవ సమక్షంలో 108 వ కలుపు బహిరంగంగా జరిగినది. సంస్థ ఉపాధ్యక్షుడయిన శ్రీ జి. ఎస్. గాంధేయ బి. ఏ. ఎల్. ఎల్. బి బారిస్టరు (పూర్వపు దేవాస్ రాష్ట్ర మాజీ ఆర్థిక వ్యాయశాఖామంత్రి) జరోజు సాయంత్రం నిర్ణయించిన అతిథులకు స్వాగతంచెబుతూ, ఈ రాఫిల్ యొక్క కార్యక్రమాలకు మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చిన మద్దతుకు, సహాయానికి కృతజ్ఞతలను తెలిపారు. ప్రేక్షకుల హర్షధ్వానాలమధ్య ఇండోరు కమిషనరు "కలుపు" ప్రారంభోత్సవం చేశారు ఉత్సవానికి విచ్చేసినజారిలో మధ్యప్రదేశ్ మాజీ డిప్యూటీ స్పీకరు దేవాస్ మ్యునిసిపాలిటీ అధ్యక్షుడు అయిన శ్రీ ఏ ఎస్. పఖ్వర్దన్. శ్రీబాబూలాల్ మాలవీయ ఎమ్. ఎల్. ఎ. శ్రీదిలీప్ సింగ్ జె ఇ.ఎ ఎస్. (రిటైర్డ్ ఎస్. పి.) జిల్లా గెజిటెడ్ ఆఫీసర్లు ఉన్నారు. కలుపు మధ్యాహ్నం 2 గంటలకు ఆరంభమై సాయంత్రం 6 గంటలకు ముగిసింది. శ్రీ ఎస్. ఎమ్. కుతుంబాలె ఎమ్ ఏ.ఎల్ .ఎల్ బి (రిటైర్డ్ జిల్లా సెషన్సు జడ్జి) శ్రీఆర్. ఎమ్ శాశికర్, బి ఎ ఎల్. ఎల్.బి. మధ్యప్రదేశ్ రిటైర్డ్ గెజిటెడ్ ఆఫీసర్లు చార్టర్డ్ ఎకౌంటెంట్స్ వక్తులుగా ఏర్పాటు చేయబడిన పేనల్ ఆఫ్ జడ్జస్ సమక్షంలో చందాదార్లకు ఇచ్చిన టిక్కెట్లు, కౌంటర్ ఫోలియోలు డ్రమ్ములో వేయబడినవి. వీరు గాకుండా దేశం నలుమూలలనుంచి ముఖ్య డిస్ట్రిబ్యూటర్లు డిస్ట్రిబ్యూటర్లు కలెక్టర్లుకూడా వోఅరయ్యారు డ్రమ్ములో ఉంచిన టికెట్ ముక్కలు పూర్తిగా కలిసిపోయే విధంగా కలుపబడినవి. ఈ కలుపు ఆడిటర్లు పోలీసుల పర్యవేక్షణక్రింద ఒక ప్రత్యేక డ్రమ్ములో జరిగినది. పూర్తిగా పలుమార్లు డ్రమ్ము తిప్పబడి అందులోనుంచి టికెట్ కౌంటర్ ఫోలియోలు తీయబడినవి. ఈ ప్రత్యేక పద్ధతి ద్వారా డ్రమ్ములో ఉన్న టికెట్ ముక్కలన్నిటికి చలనం కలిగించబడినది.

108 వ కలుపులో వచ్చిన బహుమతి విజేతలు :

మొదటి బహుమతి: రు. 50,000 రూపాయలు (పన్నెండువేలు మాత్రమే) శకుంతలాబాయి కేశాఫ్ రామ్‌రతన్, 113 రాంనగర్, పాజహాన్‌పూర్ (యు. పి.) టికెట్ నెం. ఎఫ్. ఎఫ్. 4180.

రెండవ బహుమతి: రు. 12,000 (రూపాయలు పన్నెండువేలు మాత్రమే) శ్రీ జయదయాళ్, తండ్రి తీర్థాసింగ్ జాట్, రాంపూర్ గ్రామం. పి. ఓ. మాంగ్‌లూర్, సహారన్‌పూర్ జిల్లా (యు. పి.) టికెట్ నెం ఇ ఎమ్ 2944.

మూడవ బహుమతి: రు. 5000 (రూపాయలు ఐదువేలు మాత్రమే) శ్రీ కుందన్ సింగ్, కేశాఫ్ పూరణ్ సింగ్ డి. వి. ఓ. ఆఫీసు, పశ్చిమ రైల్వే. రత్లాం [ఎం. పి.] టికెట్ నెంబరు డి కె: 2922.

ఇదివరకటి 107 వ కలుపులో బీబీసాలో, కేశాఫ్ మహమ్మద్ ఇస్లాం. సాగర్, పాఖాలా. పి. ఓ. కెట్టియా, చంపారన్ జిల్లా, బీహార్ మొదటి బహుమతి రు. 50000 గెలుపొందినది. టికెట్ నెం. హెచ్. జి. 6587.

రెండవ బహుమతి : రు. 12000 మృత్యుంజయ పర్కాష్, 105 అప్పర్ చిత్‌పూర్ రోడ్, కలకత్తా-6, గెలుచుకున్నారు. టికెట్ నెం. బి. ఐ. 6901,

1963 మే 19 వ తారీఖున మళ్ళీ "డ్రా" జరుగుతుంది. ఆఖరుతేదీ 15-4-63

ఒక టిక్కెట్టుకు రు. 1/-. రు. 8/ = కి 12 టిక్కెట్లు పెయిడ్ ఫారమ్.

మీ చందాలను పోస్టల్ ఆర్డరు ద్వారాగాని, మనిఆర్డరు ద్వారాగాని పంపండి.

ఇష్టమున్నవారు చీఫ్ డిస్ట్రిబ్యూటర్ మిస్, డిస్ట్రిబ్యూటర్ మిస్ లేక ఏజన్సీ షరతులకు మాకు వ్రాయండి

కోరినట్లయితే ఉచితంగా ఫారములు పంపబడును లేదా మా స్థానిక ఏజంట్లను కలవండి.

THE HONY SECRETARY. S.B.CHARITY FUND. DEWAS (M.P.)

Printed by K. R. Pattabhiram, B.A., for the Proprietors at the Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad, Managing Editor & Publisher: K. R. Nandagopal, L.M.E. Editor: Gora Sastry.